visit us @ http://epaper.suryaa.com

సూర్య — నేటి దినపత్రిక

www.suryaa.com

మంగళవారం | 16 సెప్టెంబర్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 326

| పేజీలు10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



సూర్య 18వ వసంతంలోకి ...

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం దశమి రా.2.51 వరకు, ఆరుద్ర ఉ.10.33 వరకు, వర్జ్యం రా.10.04 నుంచి 11.36 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.17 నుంచి 9.07 వరకు తిరిగి రా.10.50 నుంచి 11.37 వరకు

## ఆర్జేడీ, కాంగ్రెస్ వల్లే

# బీహార్‌కు తీవ్ర నష్టం

● అభివృద్ధిని చూసి ఆ రెండు పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయి ● 36 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ● ఆర్జేడీ, కాంగ్రెస్ నాయకులు కేవలం తమ కుటుంబాల గురించే ఆలోచిస్తారు ● బీహార్ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ- విపక్షాలపై విమర్శలు ● పేదలకు మద్దతివ్వటమే తన మోటో అని ఉద్ఘాటన ● నాలుగు కోట్ల ఇళ్లను పేదలకు నిర్మించి ఇచ్చాం



6లో

ఆర్జేడీ, కాంగ్రెస్ అస్తవ్యస్త పాలన కారణంగా బిహార్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. ప్రస్తుతం తాము చేపడుతున్న అభివృద్ధిని చూసి ఆ రెండు పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. బిహార్‌లోని పూర్ణియా జిల్లాలో పర్యటించిన ప్రధాని, జాతీయ మఖానా బోర్డుతో పాటు 36 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పేదలకు మద్దతివ్వటమే తన మోటో అని ప్రధాని మోదీ తెలిపారు.




## యూరియా వినియోగం తగ్గించే రైతులకు

# ప్రోత్సాహకాలు

● బస్తాకు రూ. 800 ప్రోత్సాహకం రైతులకు ఇద్దాం ● రాష్ట్రానికి కేంద్రమిచ్చే ప్రోత్సహకాలను రైతులకే ఇద్దాం ● సెంటు పట్టా తీసుకోవడానికి ముందుకురాని వారికి ప్రత్యామ్నాయం చూపండి ● నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ ● కలెక్టర్ల సదస్సులో ప్రాథమిక, పరిశ్రమలు, సేవల రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

వివరాలు-2లో

# బీహార్‌లో ఎస్ఐఆర్‌ను రద్దు చేస్తాం



6లో

● ఎలక్షన్ కమిషన్‌కు సుప్రీంకోర్టు హెచ్చరిక ● బీహార్ ఓటర్ల జాబితా సవరణలో ఏదైనా అక్రమాలుంటే సహించం ● తుది వాదనలు అక్టోబర్ 7న వింటామన్న సుప్రీంకోర్టు ధర్మాసనం

## వక్ఫ్ చట్టం అమలుపై స్టేకు సుప్రీంనో

● ఆ మూడు నిబంధనలపై మాత్రం స్టే ● వక్ఫ్ చట్టం అమలుపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం



6లో

## మెగా డీఎస్సీలో

# 'బీసీ' సత్తా

● సత్ఫలితాలిచ్చిన మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ● బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ శిక్షణ ● 241 మంది బీసీ అభ్యర్థులు టీచర్లుగా నియామకం ● సివిల్ సర్వీసెస్ కోచింగ్ తోనూ ప్రభుత్వ ఉద్యోగులుగా మరికొందరు ● ప్రభుత్వ ఉద్యోగులుగా బీసీ యువతే లక్ష్యం : మంత్రి సవిత



2లో

బీసీ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న సత్ఫలితాలిస్తున్నాయి. వివిధ పోటీ పరీక్షల నిమిత్తం బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా డీఎస్సీ, సివిల్స్ కోచింగ్ ను వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం శిక్షణ అందజేసింది. ఈ శిక్షణతో తాజాగా నిర్వహించిన డీఎస్సీ సహా పలు ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలో బీసీ నిరుద్యోగ అభ్యర్థులు సత్తా చాటారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## వికసిత్ భారత్ సాధనలో "మహిళల"


# ఆర్థిక సాధికారత కీలకం

● సామాజిక-ఆర్థిక మోడల్‌గా లింగ స్పందనాత్మక బడ్జెటింగ్ ● మహిళా ఆధ్వర్యంలోని అభివృద్ధి వికసిత్ భారత్‌కి కేంద్ర బిందువుగా నిలుస్తుంది ● మహిళల విద్య, ఆరోగ్యం, వ్యాపార రంగం డిజిటల్ చేర్పు కోసం "తిరుపతి తీర్మానం" ఆమోదం : లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా




2లో

## అంతా ఇంతే!




అధికారులందరికీ మన మేనిఫెస్టో పంపిద్దాం సార్

## కొత్త ఆరోగ్య బీమా పథకం అమల్లో పెరిగిన

# ప్రభుత్వాసుపత్రుల పాత్ర

● 324 వైద్యసేవలను ప్రభుత్వాసుపత్రులకు కేటాయించిన ప్రభుత్వం ● 2,736 రకాల వైద్యసేవలను క్రమబద్ధీకరించి ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా చెల్లింపులు ● అరుదుగా వాడుకునే 197 సేవలకు ట్రస్టు ద్వారా చెల్లింపులు ● ట్రస్టు ద్వారా అందుతున్న మొత్తం 3,257 వైద్యసేవలు మిశ్రమ విధానంలో కొనసాగింపు ● మంత్రి సత్యకుమార్ యాదవ్



2లో

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన మిశ్రమ (హైబ్రిడ్) విధానంలో అందరికీ ఆరోగ్య బీమా పథకం అమల్లో ప్రభుత్వాసుపత్రుల పాత్రను పెంచారు. ఈ దిశగా 155 రకాల వైద్యసేవలను ప్రభు త్వాసుప త్రులకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీంతో... ప్రభుత్వాసు పత్రులకు ప్రస్తుతం రిజర్వ్ చేసిన 169 రకాల సేవలతో నూతన విధానంలో మొత్తం 324 రకాల వైద్యసేవలను ప్రభుత్వాసుపత్రుల ద్వారా ప్రజలకు లభిస్తాయి. ప్రస్తుతం డా.యన్.టి.ఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా అందించబడుతూ అత్యంత అరుదుగా లబ్ధిదారులు వాడుకుంటున్న 197 రకాల వైద్యసేవలకు ట్రస్టు ద్వారా ఉచితంగా సేవలందించబడతాయి.

## పాఠశాలలకు అనుసంధానంగా

# అంగన్వాడీలుండాలి

● ఆరేళ్ల పైబడిన పిల్లలు కూడా అంగన్వాడీల్లో ఉండిపోతున్నారు ●రాష్ట్రంలో కొత్తగా మరో 13 వృద్ధాశ్రమాలు అంగన్వాడీల్లో తండ్రులకు కూడా ఇకపై భాగస్వామ్యం ● బిడ్డ బాధ్యత తండ్రికి కూడా ఉండాలన్నదే ఆశయం ● 17 నుంచి రాష్ట్రీయ పోషన్ మా కార్యక్రమం ● స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి



3లో

పాఠశాలలకు అనుసంధానంగా అంగన్వాడీలుండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలిన మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యర్శి సూర్య కుమారి సూచించారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆమె తన శాఖకు సంబంధించిన కార్యకలాపాలపైన ప్రజంటేషన్ ఇచ్చారు. అంగన్వాడీల్లో ఇప్పటికి కూడా 6 సంవత్సరాలపైబడిన పిల్లలు కూడా అలాగే అంగన్వాడీల్లో ఉండిపోతున్నారని చెప్పారు. వీరంతా బడిఈడు ప్రాయం పిల్లలని వీరిని బడిలో చేర్చే విధంగా కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు.

## రాష్ట్రంలో సోలార్

# విప్లవం

● మార్చి 2026 నాటికి సోలార్ 2.93 లక్షల వ్యవసాయ పంప్ సెట్స్ ● రాష్ట్రం 12,762 మెగావాట్ల పీక్ లోడ్‌ను ఎదుర్కోనేందుకు సిద్ధం ● తిరుపతి జిల్లా అత్యధిక విద్యుత్ వినియోగ జిల్లాగా నిలిచింది, స్మార్ట్ గ్రిడ్ ఆధునీకరణ వేగవంతమవుతోంది : సీఎస్ విజయానంద్

4వ కలెక్టర్ల సమావేశంలో, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మరియు ఇంధన శాఖ కార్యదర్శి విజయానంద్ గారు రాష్ట్ర విద్యుత్ రంగం పై సమగ్రమైన వివరణ అందించారు మరియు పునరుత్పాదక ఇంధన విస్తరణ మరియు గ్రిడ్ ఆధునీకరణకు సంబంధించిన ప్రతిష్టాత్మక ప్రణాళికలను వివరించారు.



3లో


సూర్య
విజయవాడ
మంగళవారం
16 సెప్టెంబర్ 2025





"మామిడితోటలో వేసిన వాడిని నేను, మార్పు కోసం పోరాడే వాడిని నేను."
-శ్రీశ్రీ



"దేశమును ప్రేమించవలెను, మనుషులను సేవించవలెను."
-గురజాడ అప్పారావు



"పాట లేని మనసు, ఊపిరి లేని జీవితం లాంటిది."
-వేటూరి సుందరరామ్మూర్తి



# యూరియా వినియోగం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు

- బస్తాకు రూ.800 ప్రోత్సాహకం రైతులకు ఇద్దాం
- రాష్ట్రానికి కేంద్రమిచ్చే ప్రోత్సహకాలను రైతులకే ఇద్దాం
- సెంటు పట్టా తీసుకోవడానికి ముందుకురాని వారికి ప్రత్యామ్నాయం చూపండి
- నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్
- కలెక్టర్ల సదస్సులో ప్రాథమిక, పరిశ్రమలు, సేవల రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి, సెప్టెంబర్15: కలెక్టర్ల కాన్ఫరెన్స్ తొలిరోజు సమావేశంలో ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతులు, యూరియా వినియోగం, ఆక్వా రైతులు, సెంటు పట్టా లబ్దిదారులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను సీఎం చంద్రబాబు తీసుకున్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులో ప్రాథమిక, పరిశ్రమలు, సేవల రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. జీఎస్డీపీ పెంపునకు ఆయా రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన వివిధ అంశాలపై చర్చించారు. వ్యవసాయంపై చర్చ సందర్భంగా యూరియా సరఫరా గురించి ప్రస్తావనకు వచ్చింది. రాష్ట్రంలో యూరియా కొరత లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మరింత పక్కా ప్రణాళికతో వెళ్లాలని సీఎం అధికారులకు, కలెక్టర్లకు సూచించారు. ఈ క్రమంలో యూరియా వినియోగం వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందనే అంశం సదస్సులో చర్చకు వచ్చింది. యూరియా వినియోగం పెరిగితే.. క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం చాలా ఎక్కువగా ఉందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా వినియోగం ఎక్కువైతే... ప్రమాదం ఏ స్థాయిలో ఉంటుందోననడానికి పంజాబ్ రాష్ట్రం ఓ కేస్ స్టడీ అని సీఎం చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం క్యాన్సర్ కేసుల్లో టాప్-5లో ఉందని... యూరియా వినియోగం మరింతగా పెరిగితే.. టాప్-1కు వెళ్లిపోతుందని చంద్రబాబు అన్నారు. ఈ క్రమంలో యూరియా వాడకం తగ్గించే అంశంపై రైతుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు సూచించారు. ఇదే సందర్భంలో యూరియా వినియోగం తగ్గించిన రైతులకు ప్రోత్సహకాలిచ్చే విధానం తీసుకురావాలని చంద్రబాబు సూచించారు. యూరియా వినియోగం తగ్గిస్తే... పీఎం ప్రణామ్ కింద బస్తాకు రూ. 800ను ప్రోత్సాహకంగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తుందని... రైతులకు ఇవ్వడం లేదని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ఆ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం కంటే... రైతులకు ఇవ్వడం ముఖ్యమన్నారు. రాష్ట్రానికి వచ్చే ప్రోత్సాహకాన్ని రైతులకే ఇవ్వాలని చంద్రబాబు సూచించారు. దీనికి సంబంధించిన విధి విధానాలను త్వరలో రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. లిబలభద్రపురంపై అధ్యయనం చేయండిలి బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల నమోదు అవుతున్న అంశాన్ని మంత్రి నాదెండ్ల ప్రస్తావించారు. ఆ గ్రామంలో ఎరువులు, యూరియా వినియోగం కూడా ఎక్కువగా ఉందనే రీతిలో అధికారులు చెబుతున్నారని మంత్రి పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల నమోదు కావడంపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్లే ఈ పరిస్థితి వచ్చిందా..? అనే అంశాన్ని కూడా పరిశీలించాలని సీఎం సూచించారు. రసాయన ఎరువుల కారణంగా మన మిరపను వైనా తిరస్కరించిందని, ప్రజలు తినే వెరైటీలనే పండించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చెప్పారు. డిమాండ్, సప్లైకి అనుగుణంగా పంటలు పండించేలా రైతులను చైతన్య పరచటంలో కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఉద్యాన ఉత్పత్తులు, ఎగుమతుల విషయంలో క్లస్టర్ అప్రోచ్ ఉండాలని చెప్పారు. కోనసీమ కంటే అనంతపురం తలసరి ఆదాయం, జీఎస్డీపీ ఎక్కువ ఉందని గుర్తు చేశారు. వివిధ వాణిజ్య, ఉద్యాన పంటల కారణంగా ఆయా జిల్లాల్లో పరిస్థితి మారుతుందని వివరించారు. ఆయిల్ పామ్ తోటల సాగు ఉమ్మడి గోదావరి జిల్లాలకు గేమ్ ఛేంజర్ గా మారిందని చెప్పారు. ఇక ఏజెన్సీలో కాఫీ కంటే మిరియాలు ఎక్కువ ఆదాయం తెచ్చిపెడుతున్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా వస్తున్న సమస్యలతో కొన్ని పంటలపై ప్రభావం పడుతోందని అన్నారు. హెచ్డీ బర్లీ పొగాకు 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేశామని చెప్పారు. మామిడికి కిలో రూ.4 చొప్పున రూ.200 కోట్ల వరకూ రైతులకు చెల్లించామన్నారు. ఉల్లి పంట కొనుగోలు విషయంలో ప్రతిపక్షం డ్రామాలు ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం క్వింటాను రూ.1200తో కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. ఏం చేస్తే రైతులకు లాభం వస్తుందో అధ్యయనం చేసి ఆయా మార్గాలు రైతులు అనుసరించేలా చైతన్యపర్చాలని సీఎం చెప్పారు. రైతులకు నష్టం రాకుండా రవాణా ఛార్జీలు భరించి ప్రాసెసింగ్ కు పంపించేందుకు అవకాశం ఉందని.. ఈ తరహాలోనే కలెక్టర్లు ఆలోచనలు చేయాలని చంద్రబాబు సూచించారు. లిఆక్వా పరిశ్రమను ఆదుకుంటాం... పాడి పరిశ్రమను అభివృద్ధి చేస్తాంలి ఇక రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని ఆదుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఇప్పటికే కేంద్రానికి లేఖలు రాశామని చెప్పారు. ఏపీలో 5 లక్షల ఎకరాల్లో ఆక్వా కల్చర్ ఉందని... ఇప్పటికే రూ. 1.50కే యూనిట్ విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాయితీ విద్యుత్ అందించేందుకు జోన్-నాన్ జోన్ కింద విభజించారని... రిజిస్ట్రేషన్ చేయించుకోని వారికి ఇంకా రాయితీ విద్యుత్ అందడం లేదని.. రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయించాలని చంద్రబాబు ఆదేశించారు. ఇక ఆక్వా ఉత్పత్తులు ట్రేసబులిటీ, సర్టిఫికేషన్ తప్పకుండా ఉండాలని స్పష్టం చేశారు. సర్టిఫికేషన్ లేకుండా ఆక్వా సాగు చేస్తే... వాటికి డిమాండ్ ఉండదని చెప్పారు. అలాగే పౌల్ట్రీ వేస్ట్ ఇష్టానుసారంగా పడేయకుండా చూసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ నిర్మాణం చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. అర్బన్ నియోజకవర్గాలను మినహాయించి 157 నియోజకవర్గాల్లో యానిమల్ హాస్టల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. గోకులం నిర్మాణం వల్ల పశు సంపద రాష్ట్రానికి రిటన్ గిఫ్ట్ ఇస్తోందని చెప్పారు. జీఎస్డీపీ కాంట్రిబ్యూషన్ లో పశు సంవర్ధక శాఖదేనని ముఖ్యమంత్రి చెప్పారు. పాడి పరిశ్రమ అనేది చక్కటి ఆదాయ మార్గంగా ఉంటుందని... దాణా ఉత్పత్తిని పెంచాలని గ్రూపులకు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. లిపేదలకు ఇల్లు... ఇంటి స్థలం ఇదే ప్రయార్టీలి వచ్చే నాలుగేళ్లల్లో ప్రతి అర్హుడికీ ఇల్లు లేదా ఇంటి స్థలం ఇచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీన్ని హై ప్రయార్టీగా తీసుకోవాలని ఆదేశించారు. పేదలకు ఇల్లు లేదా ఇంటి స్థలం అందించే అంశంపై అందుబాటులో ఉన్న దేటాను వినియోగించుకుని... అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు లేదా ఇంటి స్థలం అందించాలన్నారు. అర్బన్ ఏరియాలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇచ్చేలా ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ మేరకు భూమిని గుర్తించాలని సూచించారు. ఇక అర్బన్ ప్రాంతాల్లో భూ లభ్యత లేకుంటే గ్రూప్ హౌసింగ్ విధానాన్ని అవలంభించాలని చెప్పారు. ఇక కొన్ని చోట్ల సెంటు పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని అధికారులు, మంత్రులు చెప్పారు. దీనిపై స్పందించిన సీఎం... సెంటు పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపని లబ్దిదారులకు ప్రత్యామ్నాయం చూపాలని స్పష్టం చేశారు. సెంట్ పట్టా భూమి నిరుపయోగంగా ఉంటే... ఆ భూమిని ఎంఎస్ఎంఈలు వంటి వాటికి కేటాయించాలని సూచించారు. పోర్టులు, ఎయిర్ పోర్టుల వద్ద పర్యాటకం పెరిగేలా ఎకోసిస్టం రూపొందించాలని చంద్రబాబు ఆదేశించారు. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా టౌన్ షిప్‌లను అభివృద్ధి చేయాలని సూచించారు. పర్యాటక ప్రాజెక్టుల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని ముఖ్యమంత్రి చెప్పారు. లి2029 నాటికి ?50,000 కోట్ల టూరిజం పెట్టుబడి మరియు 3 లక్షల ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్నాము: అజయ్ జైన్, టూరిజం మరియు గృహ నిర్మాణ శాఖ ప్రధాన కార్యదర్శిలి 4వ కలెక్టర్ల సమావేశంలో శ్రీ అజయ్ జైన్ సేవా రంగ అద్భుతమైన పనితీరును గురించి ప్రెజెంట్ చేశారు. ఈ రంగం 2025-26 మొదటి త్రైమాసిక లక్ష్యాలలో 22.14% సాధించింది మరియు 10.70% వృద్ధిని కొనసాగించింది. సేవల రంగం ఆంధ్రప్రదేశ్ జీఎస్డీపీలో అత్యధిక వాటా కలిగి ఉందని ఆయన గుర్తు చేశారు. 2025-26కి ?7,10,714 కోట్ల విలువైన సేవా రంగం పలు విభాగాలలో స్థిరమైన పనితీరు చూపింది. కమ్యూనికేషన్స్ 25.90% లక్ష్యాన్ని సాధించి అత్యధిక పనితీరుతో నిలిచింది, అయితే ట్రేడ్, హోటల్ మరియు రెస్టారెంట్ల రంగం ?25,702 కోట్ల జీవీఏతో 17.92% అసాధారణ వృద్ధిని నమోదు చేసింది. ?22,150 కోట్లుగా అంచనా వేయబడిన రవాణా రంగం 8.67% స్థిరమైన వృద్ధిని చూపింది. టూరిస్టుల తాకిడి 6.89 కోట్ల నుండి 8.07 కోట్లకు (17.08% వృద్ధి), వాహనాల రిజిస్ట్రేషన్లు 25,487 నుండి 27,337కు (7.26% వృద్ధి), మరియు విమాన ప్రయాణికుల సంఖ్య 13.09 లక్షల నుండి 15.85 లక్షలకు (21.1% వృద్ధి) పెరుగడం దీనికి కారణలు. %శ్రీ%2029 నాటికి ?50,000 కోట్ల టూరిజం పెట్టుబడి మరియు 3 లక్షల ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. విశాఖపట్నం నుండి పుదుచ్చేరి వరకు కార్డేలియా క్రూజ్, ట్యాడా మరియు అరకులో టెంట్ సిటీలు, విజాగ్‌లో 14 ఆకర్షణలను కవర్ చేసే హాప్-ఆన్ హాప్-ఆఫ్ బస్సులు, మరియు 150 క్యారవాన్లతో 25 క్యారవాన్ పార్కులువంటి కొత్త కార్యక్రమాలను విజయవంతంగా ప్రారంభించింది .. రాష్ట్రం టూరిజం శాఖకు 3,212 ఎకరాలను బదిలీ చేసింది, 750 ఎకరాలు ప్రాసెస్‌లో ఉన్నాయి. జిల్లా కలెక్టర్లు తిరుపతిలో (120 ఎకరాలు) మరియు విశాఖపట్నంలో (50 ఎకరాలు) వ్యూహాత్మక భూమిని గుర్తించారు. అడ్వెంచర్ టూరిజం గైడ్‌లైన్లు జారీ చేయబడ్డాయి, 70 లోకేషన్లకు 123 ఎక్స్‌ప్రెషన్స్ ఆఫ్ ఇంట్రెస్ట్ వచ్చాయి. అడ్వెంచర్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్, క్రూజెస్, హౌస్ బోట్లు, టెంట్ సిటీలు మరియు ఎక్స్‌పీరియన్స్ సెంటర్లపై దృష్టి సారించామని చెప్పారు. రాష్ట్రంలో హౌసింగ్ అభివృద్ధికి ?19,751.61 కోట్ల చెల్లింపులను జనరేట్ చేసింది. పీఎంఏవై 2.0 కింద, అర్బన్ బీఎల్సీ కింద 40,410 ఇళ్లు మంజూరయ్యాయి, ?1010.25 కోట్ల ఆర్థిక కేటాయింపుతో. అయితే గ్రామీణ పథకం కింద ?1215.31 కోట్ల కేటాయింపుతో 81,021 ఇళ్లు అక్టోబర్ 2025లో మంజూరవుతాయి. సెప్టెంబర్ 2025 మూడవ వారం నాటికి 3.00 లక్షల ఇళ్ల 100% లక్ష్యాన్ని పూర్తి చేయాలని ప్రెజెంటేషన్‌లో చెప్పారు. జనవరి 2026 నాటికి 2.00 లక్షల ఇళ్లు మరియు జూన్ 2026 నాటికి మరో 5.00 లక్షల ఇళు దశలవారీగా పూర్తి చేయాలి. సేవా రంగం అసాధారణ విభాగాల పనితీరును చూపించింది. ఆరు విభాగాలు అనగా స్టేట్ పోర్ట్స్ డైరెక్టరేట్, ఫైనాన్స్ సెక్రటేరియట్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ సెక్రటేరియట్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ పర్ఫెక్ట్ ఎం గ్రేడ్లను సాధించాయి.. జిల్లాలలో, కాకినాడ 90 (ఎం)తో టాప్ పర్ఫార్మర్‌గా నిలిచింది, తర్వాత నందయాల (89, ఎ) మరియు ఎన్‌టీఆర్ (87, ఎ) స్థానాలలో నిలిచాయని చెప్పారు. ఈ సమగ్రమైన ప్రెజెంటేషన్ ఆంధ్రప్రదేశ్ యొక్క సమతుల్య ఆర్థిక వృద్ధి వ్యూహాన్ని చూపించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో బలమైన పారిశ్రామిక అభివృద్ధితో పాటు వ్యూహాత్మక సేవల రంగ విస్తరణ, రాష్ట్రాన్ని తయారీ మరియు సేవల ఆధారిత ఆర్థిక కార్యకలాపాలకు ప్రముఖ గమ్యస్థానంగా నిలిపిందని తెలిపారు. బ్యాంకుల్లో డ్వాక్రా సంఘాల పొదుపు రూ.20,739 కోట్లు లిదేశంలోనే నెంబర్ వన్ మన డ్వాక్రా సంఘాలు లిరుణాల ఎగవేత కేవలం 0.02 శాతం మాత్రమే లివాళ్లకు రుణాలివ్వడానికి ముందుకొస్తున్న బ్యాంకులు లిడ్వాక్రాల కోసమే ప్రత్యేక ఎస్ ఎల్ బీసీ సమావేశాలు లిరాష్ట్రంలో 875 మిల్లెట్ కేఫ్‌ల ఏర్పాటు లిసెర్ప్ కార్యదర్శి వి. కరుణ వెల్లడి లిసెర్ప్ కార్యదర్శికి ముఖ్యమంత్రి ప్రశంసలు అమరావతి: రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాలు, పొదుపు సంఘాలు బ్యాంకుల్లో రూ.20,739 కోట్లు పొదుపు చేశారని, ఇందులో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉందని సెర్ప్ కార్యదర్శి వి. కరుణ తెలిపారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆమె సెర్ప్ కార్యకలాపాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు రుణాలు పొందేలా జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని కోరారు. డ్వాక్రా సంఘాల్లో రుణాల ఎగవేత శాతం కేవలం 0.02 శాతం మాత్రమే ఉందని, కాబట్టి ఈ సంఘాలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు సైతం వెనుకాడటం లేదని, బ్యాంకర్లు ఎంతో సంతోషంగా రుణాలు ముందుకు వస్తున్నారన్నారు. ఇటీవలే డ్వాక్రా సంఘాల కోసమే ప్రత్యేకంగా స్టేట్ లెవల్ బ్యాంకర్ల సమావేశం నిర్వహించామన్నారు. ప్రస్తుతం రూ.40,424 కోట్లతో స్త్రీనిధి, ఉన్నతి బ్యాంకు లింకేజీ కల్పించామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 89 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని, మొత్తం 8.32 లక్షల డ్వాక్రా సంఘాలున్నాయని వెల్లడించారు. పొదుపు సంఘాలు తీసుకుంటున్న రుణాల్లో 74 శాతం సంపద సృష్టి, 13 శాతం ఉత్పాదక రుణాలు, 13 శాతం వినియోగం కొరకు వినియోగించుకుంటున్నారని తెలిపారు.

## వికసిత్ భారత్ సాధనలో "మహిళల"
# ఆర్థిక సాధికారత కీలకం



తిరుమల, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 15: తిరుపతి జిల్లా, స్థానిక రాహుల్ కన్వెన్షన్ సెంటర్, తిరుపతిలో నిర్వహిస్తున్న "మహిళా సాధికారతపై పార్లమెంటు శాసన సభ కమిటీల జాతీయ సదస్సు"రెండవ చివరి రోజులో భాగంగా సదస్సుకు చేరుకున్న వివిధ రాష్ట్రాలకు చెందిన డెలిగేట్లు.సోమవారం ఉదయం తిరుపతిలోని స్థానిక రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు జరిగిన'మహిళా సాధికారత సదస్సుకు హాజరైన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా , రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ కి స్వాగతం పలికిన పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు డి. పురందేశ్వరి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ సి. అయ్యన్నపాత్రుడు, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ ఎమ్. జకియా కానం, ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు, రాష్ట్ర మహిళా సంక్షేమకమిటీ చైర్పర్సన్ గౌరు చరితారెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర,తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.రెండవ రోజు నిర్వహించిన జాతీయ మహిళా సాదికారత సదస్సును జాతీయ గీతం రాష్ట్ర గీతాలాపనలతో సభ ప్రారంభమైంది. అనంతరం వేదికపై ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కు శాలువా కప్పి శ్రీరామ పట్టాభిషేకం చిత్ర పటాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ కు శాలువా కప్పి శ్రీ వారి చిత్ర పటాన్ని శాసన సభ సభాపతి, ఉప సభాపతు లు బహుకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా సంక్షేమకమిటీ చైర్పర్సన్ గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ఆల్ ఇండియా ఫస్ట్ నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్లమెంటరీ అండ్ లెజిస్లేటివ్ కమిటీ సదస్సు పవిత్రమైన తిరుపతి నగరంలో ముగుస్తున్న సమయంలో మనమందరం ముఖ్యమైన మార్గదర్శకత్వం సాధించామని గర్వంగా చెప్పగలమన్నారు. ఈ సదస్సు ద్వారా మనం ముఖ్యంగా తెలుసుకున్నది ఏమనగా మహిళా సాధికారత లేకుండా వికసిత భారత్ సాధ్యం కాదు అలాగే మహిళా ప్రగతి చేయకుండా వికసిత ఆంధ్రప్రదేశ్ కూడా అసాధ్యమని తెలుసుకున్నామన్నారు.ఈ రెండు రోజుల్లో మహిళా సాధికారతకు గొప్ప ఆలోచనలు అభిప్రాయాలు వినే అదృష్టం మనకందరికీ లభించిందని, భారతదేశంలో మహిళా సాధికారతను మరింత ముందుకు తీసుకువెళ్లడానికి ఈ సమీక్షా సమావేశం ద్వారా స్పష్టమైన మార్గాలను కూడా గుర్తించడం జరిగిందన్నారు. ఈ సదస్సులో జెండర్ బడ్జెటింగ్ విషయంలో స్థానిక అవసరాలకు అనుగుణంగా మహిళా సాధికారతకు ప్రతిభావంతంగా తీసుకెళ్లడానికి మన అభిప్రాయాలను పంచుకోవడం జరిగిందన్నారు. విజనరీ లీడర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 30 సంవత్సరాల క్రిందనే ముందు చూపుతో మహిళా సాధికారత కోసం ద్రాక్షారామ ఉద్యమం ద్వారా కోటిమంది గ్రామీణ పట్టణ నిరుపేద మహిళలను సంఘటితం చేయడం జరిగిందన్నారు.దీనికి ఉదాహరణలే నా నియోజకవర్గంలోని ఓర్వకల్లు మండల మహిళా సమాఖ్య సాధించిన ప్రగతి విజయాలే నిదర్శనం అన్నారు. ఓర్వకల్లు ప్రాంతం ఎంతో వెనుకబడిన ప్రాంతం అని, అంతేకాకుండా అత్యధికంగా మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్న ప్రాంతం కరువు కాటకాలతో ప్రజలు ఇబ్బందులు పడేవారని, అదే సమయంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులుగా ఏర్పడి వారి ఎంతో ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. వారు సాధించిన విజయాలకు యుఎన్డీపీ ద్వారా అవార్డు కూడా లభించిందన్నారు. ఆ అవార్డు లభించిన స్ఫూర్తితో మరింతగా వారు భాధ్యతాయుతంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రభుత్వ సహాయం లేకుండా మంచి స్కూల్ ను ఏర్పాటు చేసుకొని మహిళా సంఘం ఆధ్వర్యంలోనే బాలబాలికల స్కూల్ నిర్వహించుచున్నారన్నారు.ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ లో ఒక ఎంఎస్ఎంఈ పరిశ్రమను ఏర్పాటు చేసుకోవడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారన్నారు. అంతేకాకుండా అక్కడ ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణ ఇచ్చి చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని కూడా తెలియజేయడానికి నేను ఎంతో గర్వపడుతున్నానన్నారు.

## కొత్త ఆరోగ్య బీమా పథకం అమల్లో పెరిగిన
# ప్రభుత్వాసుపత్రుల పాత్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన మిశ్రమ (హైబ్రిడ్) విధానంలో అందరికీ ఆరోగ్య బీమా పథకం అమల్లో ప్రభుత్వాసుపత్రుల పాత్రను పెంచారు. ఈ దిశగా 155 రకాల వైద్యసేవలను ప్రభుత్వాసుపత్రులకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీంతో... ప్రభుత్వాసుపత్రులకు ప్రస్తుతం రిజర్వ్ చేసిన 169 రకాల సేవలతో నూతన విధానంలో మొత్తం 324 రకాల వైద్యసేవలను ప్రభుత్వాసుపత్రుల ద్వారా ప్రజలకు లభిస్తాయి. ప్రస్తుతం డా.యన్.టి.ఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా అందించబడుతూ అత్యంత అరుదుగా లబ్ధిదారులు వాడుకుంటున్న 197 రకాల వైద్యసేవలకు ట్రస్టు ద్వారా ఉచితంగా సేవలందించబడతాయి. ప్రస్తుతం డా.యన్.టి.ఆర్ వైద్యసేవ కింద లబ్ధిదారులకు ఉచితంగా అందించబడుతున్న వైద్యసేవలు, కొత్త మిశ్రమ (హైబ్రిడ్) విధానం కింద వాటిని క్రమబద్ధీకరించిన వైనాన్ని వైద్యారోగ్య శాఖామంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ సమీక్షించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రజలకు అందించబడే వైద్యసేవలను పెంచిచూపటానికి, చికిత్సలో సారూప్యతతో పాటు ఒకేరకం ప్యాకేజీ విలువ కలిగిన పలురకాల వైద్యసేవలను విడివిడిగా చూపటంతో మొత్తం సేవల సంఖ్య 3,257 కు పెరిగినట్లు అధికారులు వివరించారు. అటువంటి సారూప్యత కలిగిన సేవలను వివిధ విస్తృత కేటగిరీలుగా వర్గీకరించటంతో సేవల సంఖ్య 186 మేరకు తగ్గినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వాసుపత్రులకు కేటాయించిన 324 సేవలు, అరుదుగా వాడుకోబడుతున్న 197 సేవలు మినహాయించగా మిగిలిన 2,736 సేవలను 2,550 సేవలుగా క్రమబద్ధీకరించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ 2,550 సేవలకు నూతన పథకం అమలుకు ఎంపిక కానున్న ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా చెల్లింపులు జరుగుతాయి. ఈ రీతిన ప్రస్తుతం ప్రజలకు అందించబడుతున్న 3,257 వైద్య సేవలను నూతన బీమా పథకంలో లబ్ధిదారులకు అందిస్తామని మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఆరోగ్య శ్రీ పథకంలో అందించబడిన వైద్యసేవల సంఖ్యను ఎక్కువగా చేసి చూపటానికి గత ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని వైద్యులు మంత్రికి వివరించారు. ఇందుకోసం అనుసరించిన విధానాలు 1.డెంగీ,టైఫాయిడ్ మరియు పారా టైఫాయిడ్ జ్వరాల చికిత్స విధానం మరియు ప్యాకేజీ విలువలు ఒకటే అయినా గత ప్రభుత్వం వాటిని విడివిడిగా చూపించింది. దీనికి బదులుగా వాటిని ' 'జ్వరాలు ' అన్న కేటగిరీలో చేర్చడం జరిగింది. 2.అదే రీతిన గుండెకు సంబంధించిన రైట్ హార్ట్ కేథటరైజేషన్, లెఫ్ట్ హార్ట్ కేథటరైజేషను (స్టెంట్ వేయడం) ఒకే కేటగిరీ కింద నూతన బీమా పథకంలో చేపడతారు. 3.వివిధ రకాలుగా చూపబడుతున్న అల్సర్ చికిత్సలను ఏకీకృతం చేసి అల్సర్ చికిత్సలు అన్న కేటగిరీలో చేర్చారు . ఈ విధంగా సారూప్యత కలిగిన 319 రకాల వైద్యసేవలను 133 రకాలుగా వర్గీకరించారు. ఉన్నత వైద్యుల బృందం క్షుణ్ణంగా అధ్యయనం చేసి నూతన వర్గీకరణను సూచించింది. ప్రభుత్వాసుపత్రులకు కేటాయించబడిన సేవలు వివిధ ప్రభుత్వాసుపత్రులల్లో ఏర్పాటు చేయబడిన మౌలిక సదుపాయాలు, అందుబాటులో ఉన్న వైద్యసిబ్బందిని దృష్టిలో పెట్టుకుని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకునే దిశగా 155 రకాల వైద్యసేవలను అదనంగా నూతన పథకం క్రింద ప్రభుత్వాసుపత్రులకు కేటాయించడం జరిగింది. ఎక్కువ సంఖ్యలో జరిగే గర్భాశయ తొలగింపు, ఎపెండిక్స్ తొలగింపు, ఇ.యన్.టి సేవలను ఈ కేటగిరీలో చేర్చారు. అత్యంత అరుదుగా అవలంబించే థైమస్ గ్లాండ్ తొలగింపు, చిన్నప్రేగు మొదటి భాగం (డియోడినమ్) తొలగింపు వంటి 197 రకాల వైద్యసేవలకు డా.యన్.టి.ఆర్ ట్రస్టు ద్వారా చెల్లింపులు జరుగుతాయి. నూతన పథకం అమలుకు ఎంపిక కాబడే ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రీమియం ఖర్చు బీమా పథకం కింద అందించబడే వైద్యసేవల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది.

# మెగా డీఎస్సీలో 'బీసీ' సత్తా

- సత్ఫలితాలిచ్చిన మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్
- బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ శిక్షణ
- 241 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా నియామకం
- సివిల్ సర్వీసెస్ కోచింగ్ తోనూ ప్రభుత్వ ఉద్యోగులుగా మరికొందరు
- ప్రభుత్వ ఉద్యోగులుగా బీసీ యువతే లక్ష్యం : మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బీసీ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న సత్ఫలితాలిస్తున్నాయి. వివిధ పోటీ పరీక్షల నిమిత్తం బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా డీఎస్సీ, సివిల్స్ కోచింగ్ ను వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం శిక్షణ అందజేసింది. ఈ శిక్షణతో తాజాగా నిర్వహించిన డీఎస్సీ సహా పలు ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల్లో బీసీ నిరుద్యోగ అభ్యర్థులు సత్తా చాటారు. కూటమి ప్రభుత్వం అందజేసిన శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ, 241 మంది టీచర్ పోస్టులు సాధించగా, బ్యాంకు, పోలీసు సహా ఇతర ప్రభుత్వ పోస్టులను కూడా బీసీ అభ్యర్థులు సాధించారు. 2024 జూన్ లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బీసీలకు వెన్నుదన్నుగా నిలిచింది. ముఖ్యంగా బీసీ యువతను ఉన్నత స్థానాల్లో నిలపాలన్న లక్ష్యంతో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యలో బీసీ స్టడీ సర్కిల్ ద్వారా మెగా డీఎస్సీ, సివిల్స్ సర్వీసెస్ కు ఉచిత కోచింగ్ అందజేసింది. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహణ చేపట్టింది. అత్యధిక ఉపాధ్యాయ పోస్టులను బీసీ నిరుద్యోగ యువత సాధించాలన్న లక్ష్యంతో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించింది. జిల్లా కేంద్రానికి సుదూరంలో ఉండే మహిళలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకునే వారి సౌలభ్యం కోసం ఆన్ లైన్ ద్వారా కూడా ఉచిత డీఎస్సీ శిక్షణ అందజేసింది. ఇలా ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా 6,470 మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డీఎస్సీ సన్నద్ధతకు ఉచిత శిక్షణ అందజేశారు. సివిల్ సర్వైసెస్ కు కూడా 83 మంది బీసీ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం ఉచిత శిక్షణ అందజేసింది. రాష్ట్ర స్థాయిలో విజయవాడలోని గొల్లపూడి బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఉచిత శిక్షణ అందజేసింది.

**241 మంది టీచర్లగా బీసీ బిడ్డలు**

బీసీ యువత అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్న సంకల్పంతో నిర్వహించిన ఉచిత డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ శిక్షణ ఎంతో దోహదం చేసింది. బీసీ స్టడీ సర్కిళ్ల ఉచిత శిక్షణ కేంద్రాల ద్వారా 1,674 మందికి, ఆన్ లైన్ లో ద్వారా మరో 4,774 మందికి.. మొత్తం 6,470 మందికి ఉచిత శిక్షణ డీఎస్సీ శిక్షణ అందజేశారు. వారిలో 241 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారు. కర్నూల్ నుంచి 36, అనకాపల్లి నుంచి 40, నెల్లూరు నుంచి 17, కృష్ణా నుంచి 10 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారు. ఈస్ట్ గోదావరి నుంచి ఆరుగురు, చిత్తూరు నుంచి ఎనిమిది, పల్నాడు నుంచి ముగ్గురు, కడప నుంచి 12 మంది ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. పార్వతీపురం మన్యం,బాపట్ల, నంద్యాల నుంచి ఒక్కొక్కరు, అనంతపురం, ఏలూరు, శ్రీకాకుళం నుంచి ఏడుగురు చొప్పున, అన్నమయ్య, కోనసీమ నుంచి ముగ్గురు చొప్పున టీచర్ పోస్టులకు ఎంపికయ్యారు. గుంటూరు నుంచి 12 మంది, కాకినాడ నుంచి నలుగురు, ఎన్టీఆర్ జిల్లా నుంచి ఆరుగురు, ప్రకాశం నుంచి ఎనిమిది మంది గురువులుగా ఎంపికయ్యారు. సత్యసాయి జిల్లా నుంచి ఇద్దరు, తిరుపతి నుంచి 13 మంది, విశాఖపట్నం నుంచి అయిదుగురు, విజయనగరం నుంచి 14 మంది, వెస్ట్ గోదావరి 12 మంది బీసీ అభ్యర్థులుగా టీచర్లగా బాధ్యతలు చేపట్టనున్నారు.

**సత్ఫలితాలిచ్చిన సివిల్ సర్వీసెస్ కోచింగ్**


మెగా డీస్సీతో పాటు సివిల్ సర్వీసెస్ కోచింగ్ కూటమి ప్రభుత్వం అందజేసింది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ కోచింగ్ వల్ల కూడా బీసీ నిరుద్యోగ యువత ఎంతో లబ్ధిపొందింది. కేవలం అయిదు నెలల పాటు సాగిన ఈ కోచింగ్ వల్ల గ్రూప్ 2 మెయిన్స్ కు 12 మంది, ఆర్.ఆర్.బి లెవల్ 1కు పది మంది, ఎఫ్.ఆర్.వో ప్రిలిమ్స్ కు ఇద్దరు, మెయిన్ కు ఒకరు అర్హత సాధించారు. ఆరుగురు అభ్యర్థులు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. ఆర్.ఆర్.బి లోకో పైలట్ గా మరో అభ్యర్థి ఎంపికయ్యాడు. బెల్, గేట్ లో ఒక్కొక్కరు అర్హత సాధించారు. ఎస్.ఐ ప్రిలిమ్స్ ఎగ్జామ్ లో మరో అభ్యర్థి విజయం సాధించాడు. ఇలా సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ను బీసీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకున్నారు.

**ప్రభుత్వ ఉద్యోగులుగా బీసీ యువత**


అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీ యువత స్థిరపడాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం. ఇందుకోసం ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోసం బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహించాం.

# మానవీయ కోణంలో పని చేయండి... క్షేత్ర స్థాయిలో పర్యటించండి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కలెక్టర్లు, అధికారులు మానవీయ కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆఫీసులో కూర్చొని పేపర్ మీద చూస్తే అంతా చక్కగా ఉంటుంది.. సవ్యంగానే కన్పిస్తుంది. క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. వాస్తవాలు గ్రహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభం అయింది. తొలి రోజున వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాల్లో ప్రగతి, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించడంతో పాటు... కేటగిరీల వారీగా శాఖలపై సీఎం సమీక్షించారు. లాజిస్టిక్స్, ఇన్ఫ్రా, స్వచ్ఛాంధ్ర, సర్కులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. సూపర్ సిక్స్, పీ4 అమలు వంటి అంశాల అమలు ఏ విధంగా జరుగుతున్నాయోననే అంశాన్ని కలెక్టర్లకు వివరించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని, అలాగే జీఎస్డీపీ గ్రోత్ వంటి అంశాలపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."కొత్తగా నియమి తులైన కలెక్టర్లకు ప్రజలు, క్యాబినెట్ తరపున శుభాభినందనలు. కలెక్టర్లు తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. జిల్లా రూపు రేఖల్ని మార్చటంలో వారిదే ప్రధాన బాధ్యత. ప్రభుత్వం రూపొందించిన విధానాలను సక్రమంగా అమలు చేసేది కలెక్టర్లే. సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి వరకూ సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతో నియమాకాలు చేశాం. అదే తరహాలో సమర్థులైన వారి కోసం కలెక్టర్ల పోస్టింగులు చేపట్టాం. దీనికి అనుగుణంగా పని చేయాలి. మంచి పేరు తెచ్చుకునేలా కలెక్టర్లు పని చేయాలి. పని తీరు చక్కగా ఉన్నవాళ్లను నేను ఎప్పుడూ మార్చలేదు. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుంది. సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతటి ప్రాధాన్యం ఇస్తారో... శాంతి భద్రతల విషయంలో కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక్కడ పని చేసిన అధికారులు ఆర్బీఐ లాంటి సంస్థలకు వెళ్లారు. నేను అధికారులకు పూర్తిగా సపోర్ట్ అందిస్తాను. కానీ విఫలమైతే మాత్రం కఠినంగానే నిర్ణయాలు తీసుకుంటా. కలెక్టర్ల సదస్సు కొత్త ట్రెండ్‌ను సృష్టించాలని కోరుతున్నాను." అని సీఎం చెప్పారు.



"సాహిత్యం అనేది సమాజం యొక్క ఆత్మను ప్రతిబింబిస్తుంది."
- విశ్వనాథ సత్యనారాయణ



"పుస్తకం ఒక గురువు, చదవడం విద్య."
- చిలంకుర్తి లక్ష్మీనరసింహం



"జ్ఞానం సంపాదించడానికి కాలమే అసలైన పెట్టుబడి."
- ముళ్ళపూడి వెంకటరమణ

# బ్యాంకుల్లో డ్వాక్రా సంఘాల పొదుపు రూ.20,739 కోట్లు

● దేశంలోనే నెంబర్ వన్ మన డ్వాక్రా సంఘాలు ● వాళ్లకు రుణాలివ్వడానికి ముందుకొస్తున్న బ్యాంకులు
● రుణాల ఎగవేత కేవలం 0.02 శాతం మాత్రమే ● డ్వాక్రాల కోసమే ప్రత్యేక ఎస్ ఎల్ బీసీ సమావేశాలు
● రాష్ట్రంలో 875 మిల్లెట్ కేఫ్‌ల ఏర్పాటు ● సెర్ప్ కార్యదర్శి వి. కరుణ వెల్లడి ● సెర్ప్ కార్యదర్శికి ముఖ్యమంత్రి ప్రశంసలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాలు, పొదుపు సంఘాలు బ్యాంకుల్లో రూ.20,739 కోట్లు పొదుపు చేశారని, ఇందులో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉందని సెర్ప్ కార్యదర్శి వి. కరుణ తెలిపారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆమె సెర్ప్ కార్యకలాపాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు రుణాలు పొందేలా జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని కోరారు. డ్వాక్రా సంఘాల్లో రుణాల ఎగవేత శాతం కేవలం 0.02 శాతం మాత్రమే ఉందని, కాబట్టి ఈ సంఘాలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు సైతం వెనుకాడటం లేదని, బ్యాంకర్లు ఎంతో సంతోషంగా రుణాలు ముందుకు వస్తున్నారన్నారు. ఇటీవలే డ్వాక్రా సంఘాల కోసమే ప్రత్యేకంగా స్టేట్ లెవల్ బ్యాంకర్ల సమావేశం నిర్వహించామన్నారు. ప్రస్తుతం రూ.40,424 కోట్లతో స్త్రీనిధి, ఉన్నతి బ్యాంకు లింకేజీ కల్పించామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 89 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని, మొత్తం 8.32 లక్షల డ్వాక్రా సంఘాలున్నాయని వెల్లడించారు. పొదుపు సంఘాలు తీసుకుంటున్న రుణాల్లో 74 శాతం సంపద సృష్టి, 13 శాతం ఉత్పాదక రుణాలు, 13 శాతం వినియోగం కొరకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. డ్వాక్రా సంఘాల పనితీరుపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ విషయంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ పనితీరు ఆదర్శప్రాయంగా ఉందన్నారు. ఏడాది యువతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. మూడు నాలుగు సంఘాల్లో కనీసం ఒక యువతి అయినా సభ్యురాలుగా ఉండేలా చూస్తున్నామని తెలిపారు.

**పాడి రంగం పట్ల మహిళల ఆసక్తి**

రాష్ట్రంలోని పొదుపు సంఘాల్లోని మహిళలు ఎక్కువగా పాడి పరిశ్రమ పట్ల ఎక్కువ ఆసక్తి ప్రదర్శిస్తున్నారని చెప్పారు. 6,84,876 పాడి జీవాల కొరకు రుణాలు కావాలని కోరుతున్నారని, ఈ రుణాల విలువ రూ.8,989 కోట్లు ఉందన్నారు. వీటిలో ఇప్పటికే 3,39,820 మందికి రూ.4,415 కోట్లు రుణాలు అందించామన్నారు. మిగిలిన రుణాలు కూడా త్వరితగితన పొందేలా జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.

**డ్వాక్రా సంఘాలతో మిల్లెట్ కేఫ్‌లు పొదుపు సంఘాలతో మిల్లెట్ కేఫ్‌లు**

పొదుపు సంఘాల్లోని మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రాణించడానికి చొరవ చూపుతున్నారని చెప్పారు. ఇప్పటికే 3 వేల మంది పొదుపు సంఘాల మహిళలు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారడానికి ఆసక్తి ప్రదర్శిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఈ సంఘాలతో మిల్లెట్ కేఫ్‌లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మొత్తం 875 మిల్లెట్ కేఫ్‌లు ఏర్పాటు చేయాలన్నది లక్ష్యమని ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు 12 జిల్లాల్లో 200 యూనిట్లు ఏర్పాటు చేశామని, ఇవి విజయవంతంగా నడుస్తున్నాయని వెల్లడించారు. అలాగే బాంబూ మిషన్ ప్రాజెక్టు కింద మహిళలు వెదురు సాగుకు ప్రోత్సహిస్తున్నామన్నారు.

**440 నమో డ్రోన్ దీదీలు**

నమో డ్రోన్ దీదీ పథకం కింద రాష్ట్రంలో 440 మంది హిళలను మహిళా డ్రోన్ ఆపరేటర్లుగా చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఈ పథకం కింద 88 మందిని డ్రోన్ ఆపరేటర్లుగా మార్చామన్నారు. అలాగే 100 ఎగ్ కార్ట్ దీదీలు ఏర్పాటు చేయాలన్నదే లక్ష్యమని, ఇప్పటికే 250 మహిళలు ఈ పథకం కింద ఎగ్ కార్ట్‌లు ఏర్పాటు చేసుకున్నారని, 5వేల మంది మహిళా పారిశ్రామిక వేత్తలతో ఈజీమార్ట్ లు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**సీఎం ప్రశంసలు**

డ్వా క్రా సంఘాలు, పొదుపు సంఘాల పనితీరు పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. డ్వాక్రాలకు వారి పొదుపు సొమ్ము, రుణాల వివరాలు తదితర అన్ని సమస్యల గురించి తెలుసుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగించడంపై ఆయన అభినందించారు. సెర్ప్ కార్యదర్శి వి. కరుణను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కరుణ గారికి ఏ బాధ్యత అప్పజెప్పినా ఎంతో బాధ్యతతో చేస్తారని, పొదుపు సంఘాలను సమర్థవంతంగా పనిచేయించడంలో ఆమె ఎంతో చొరవ చూపించారని అభినందించారు.

# మెడికల్ కాలేజీలపై వైసీపీ నేతలు కట్టుకథలు

● మాజీ మంత్రి పీతల సుజాత విమర్శ ● తోడేళ్ల లా ప్రజల్ని మోసం చేస్తున్నారు
● విద్యార్థుల పట్ల వైసీపీ నిర్లక్ష్యంగా వ్యవహరించింది



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : వైసీపీ పాలనలో వైద్య కళాశాలలు నిర్మాణాల్లో జరిగిన నిర్లక్ష్యంపై మాజీ మంత్రి పీతల సుజాత తీవ్రంగా విమర్శించారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు..వైసీపీ వైద్య కళాశాలల పేరుతో కొత్త నాటకానికి తెరతీసిందని ఆరోపించారు. వైసీపీ నేతలు "తోడేళ్ళలాగా" ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని వారి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. మొండి గోడలు కూడా పూర్తికాని 17 వైద్య కళాశాలల గురించి జగన్మోహన్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీల కోసం అప్పులు చేసి తెచ్చిన నిధులను పక్కదారి పట్టించిందని, పులివెందుల కళాశాలకు నిధులు కేటాయించి మిగతావాటిని నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కనీసం 15-20 శాతం కూడా ఖర్చు పెట్టకుండా కాలేజీలు కట్టేశామని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వేరే భవనాలు చూపించి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ చేసిన అన్యాయాల వల్ల రెండు వేల మంది విద్యార్థులు సీట్లు కోల్పోయారని ఆమె అన్నారు.వైసీపీ మహిళా నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కానీ జగన్మోహన్ రెడ్డి తమ తల్లి వై.ఎస్. విజయమ్మను రాజకీయ ప్రయోజనాల కోసం రోడ్డు మీదకి లాగినప్పుడు మహిళ నేతలము అని చెప్పుకునే రోజా, విడుదల రజినీ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి తన తల్లిని, చెల్లిని బయటకు పంపించినప్పుడు వారెందుకు మహిళల తరపున నిలబడలేదని నిలదీశారు. నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని, సోషల్ మీడియా ఉందని తప్పుడు ప్రచారం చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు హయాంలో మంగళగిరిలో ఎయిమ్స్ ఆస్పత్రిని వేగంగా పూర్తి చేస్తే వైసీపీ ప్రభుత్వం అక్కడ రోగులకు కనీసం మంచినీరు కూడా కల్పించలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు నెలల్లోనే ఎయిమ్స్‌లో అన్ని వసతులు కల్పించిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, యువతకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో వెనకాడదని తెలిపారు. నారా లోకేష్ గారు ప్రజలకు ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందిస్తున్నారని, నేపాల్లో చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించి వారికి సహాయం అందించారని ఆమె ప్రశంసించారు. వైసీపీ ప్రభుత్వంలాగా దోచుకోవడం కూటమి ప్రభుత్వ లక్ష్యం కాదని, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ప్రజాసేవకు అంకితమయ్యారని అన్నారు. కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే ముందు ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసి "పాతాళంలోకి తొక్కేశారు" అని ఆమె గుర్తుచేశారు. ఈ ఫలితాలను బట్టి వైసీపీ నేతలు బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. వైసీపీ చేసిన తప్పిదాల వల్లే మెడికల్ సీట్లు తగ్గాయని, జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల వైద్య విద్యార్థులకు నష్టం జరిగిందన్నారు. వైసీపీ చేసిన పాపాలను చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సరిచేస్తోందని చెప్పారు. రుషికొండ ప్యాలెస్ కోసం ఖర్చు పెట్టిన డబ్బును మెడికల్ కాలేజీలకు ఖర్చు చేసి ఉంటే కొంతమంది విద్యార్థులకైనా న్యాయం జరిగి ఉండేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, దుబారా ఖర్చులకు పాల్పడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తుందని నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందించడానికి ముందుంటుందని స్పష్టం చేశారు. ఛానల్స్, సోషల్ మీడియా ఉన్నాయని ఇష్టం వచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోబోమని పీతల సుజాత హెచ్చరించారు.

# సురవరం స్ఫూర్తిని కొనసాగించాలి

● తెదేపా పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్, ఎంపీ లావుశ్రీకృష్ణదేవరాయలు ● పేద ప్రజల సంక్షేమం కోసం ఎనలేని పోరాటం
● చట్టాలపై పూర్తి అవగాహన ఉన్న నేత



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : భారత కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యునిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ అమరులైన కీ.శే. సురవరం సుధాకర రెడ్డి స్ఫూర్తితో పని చేస్తే ప్రజాస్వామ్యం వికసిస్తుందని తెలుగుదేశం పార్టీ లోక్ సభాపక్షనేత, లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 14 వ తేదీ ఆదివారం రాత్రి గుంటూరులోని వేములపల్లి శ్రీకృష్ణ హాలులో జరిగిన సురవరం సుధాకర రెడ్డి సంస్మరణ సభకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగిస్తూ 65 సంవత్సరాల రాజకీయ జీవితంలో నిరంతరం ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తూ వాటి పరిష్కారం కోసం కృషి చేసేవారన్నారు. ఉపాధి హామీ పథకం, విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, 2013 భూ సేకరణ చట్టం లాంటి ప్రజలకు మేలు కలిగించే చట్టాల రూపకల్పనలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. కమ్యూనిస్ట్ లు ప్రజల పక్షాన నిరంతరం పోరాడే స్వభావాన్ని చిన్నతనం నుండి గమనించానని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ సురవరం సుధాకరరెడ్డి నిరంతర అధ్యయన శీలి అని పదవుల్లో ఉన్న లేకపోయినా ఒకే విధంగా నిరాడంబర జీవితాన్ని గడిపారన్నారు. 18 ఏళ్ళకి ఓటు హక్కు కావాలనే ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు, తెలుగు భాషోద్యమ నేత మండలి బుద్ధ ప్రసాద్ ప్రసంగిస్తూ భారతదేశ రాజకీయాలను ఉన్నత స్థితికి తీసుకువెళ్లే ప్రయత్నం చేసిన మహనీయులు సురవరం సుధాకర రెడ్డి అని కొనియాడారు. తెలుగు వైతాళికునిగా ప్రసిద్ధిగాంచిన సురవరం ప్రతాపరెడ్డి చారిత్రక వారసునిగా సురవరం సుధాకర రెడ్డి తెలుగుజాతి గౌరవాన్ని ఇనుమడింప చేశారన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బహు భాషా కోవిధుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అయినటువంటి సురవరం సాహిత్యం నుండి సైన్స్ వరకు నిరంతరం అధ్యయనం చేసేవారని తెలిపారు. జీవితాంతం కమ్యూనిస్ట్ ఉద్యమానికి అంకిత భావంతో కృషిచేసి కోట్లాది ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. లౌకిక, ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేయడం ద్వారా మతోన్మాద రాజకీయాల నుండి దేశాన్ని కాపాడుకోవాలని నిరంతర కృషి జరిపేవారన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ సురవరం సుధాకర రెడ్డి 15వ ఏటనే విద్యార్థి ఉద్యమాలలో భాగస్వామ్యులయ్యారని, ఐఏఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శిగా ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, నల్గొండ లోక్ సభ సభ్యునిగా కృషి చేశారన్నారు. 1962 లో తిరుపతిలో ఎస్ వి యూనివర్సిటీ స్థాపన కొరకు 2 నెలల పాటు ఆందోళన చేపట్టడం, 2000 వ సంవత్సరంలో జరిగిన విద్యుత్ ఉద్యమానికి నాయకత్వం వహించి జైలుకెళ్లడం, లోక్ సభ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం వారి సేవానిరతికి నిదర్శనం అన్నారు. రాజకీయ అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతూ ఎన్నికల వ్యయాన్ని తగ్గిస్తేనే నిజాయితీ పరులు రాజకీయాల్లో రాణించగలరని, వామపక్షాలు దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ శక్తులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని, ఈ దిశగా అడుగులు వెయ్యడమే సురవరం సుధాకర రెడ్డికి మనం ఇచ్చే అసలైన నివాళి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా సురవరం సుధాకర్ రెడ్డి జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే మంచి పనిని చేయటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ ప్రసంగిస్తూ దేశంలో కాంగ్రెస్ బలహీన పడితే బిజెపి లాంటి పార్టీలు ముందుగానే బలపడుతాయని సురవరం సుధాకర రెడ్డి హెచ్చరిస్తూ వామపక్ష పార్టీల ఐక్యతకు కృషి చేశారన్నారు. దళిత, గిరిజన ,వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం దూర దృష్టితో పనిచేసిన మహానేత సురవరం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి మాల్యాద్రి, సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నేతాజీ, సామాజిక విశ్లేషకులు టీ ధనుంజయ రెడ్డి ,కొండవీటి కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి, విశ్రాంత అడిషనల్ ఎస్పీ చలపతిరావు తదితరులు ప్రసంగించారు.

# రాష్ట్రంలో సోలార్ విప్లవం

● మార్చి 2026 నాటికి సోలార్ 2.93 లక్షల వ్యవసాయ పంప్సెట్లు ● రాష్ట్రం 12,762 మెగావాట్ల పీక్ లోడ్ను ఎదుర్కోనేందుకు సిద్ధం ● మేనిఫెస్టోలోని విద్యుత్ సబ్సిడీ పథకాలన్నీ రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలయ్యాయి
● తిరుపతి జిల్లా అత్యధిక విద్యుత్ వినియోగ జిల్లాగా నిలిచింది స్మార్ట్ గ్రిడ్ ఆధునీకరణ వేగవంతమవుతోంది, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 4వ కలెక్టర్ల సమావేశంలో, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మరియు ఇంధన శాఖ కార్యదర్శి విజయానంద్ గారు రాష్ట్ర విద్యుత్ రంగం పై సమగ్రమైన వివరణ అందించారు మరియు పునరుత్పాదక ఇంధన విస్తరణ మరియు గ్రిడ్ ఆధునీకరణకు సంబంధించిన ప్రతిష్ఠాత్మక ప్రణాళికలను వివరించారు. రాబోయే నెలల్లో అనగా అక్టోబర్ 2025 నుండి మార్చి 2026 వరకు రాష్ట్రం 12,762 మెగావాట్ల అంచనా పీక్ లోడ్ను చేరుకునే స్థితిలో ఉందని, రోజువారీ డిమాండ్ 207 నుండి 250 %వీఖ% వరకు ఉంటుందని చెప్పారు. 21,728 మెగావాట్ల ఇన్స్టాల్డ్ కెపాసిటీ ఉన్నప్పటికీ, దాదాపు 50% పునరుత్పాదక ఇంధన వనరుల నుండి వస్తుంది, వీటి అనిశ్చిత స్వభావం వల్ల 24 గంటల డిమాండ్ తీర్చడంలో సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు. సెప్టెంబర్ 10, 2025న రాష్ట్రం 12,527 మెగావాట్ల పీక్ డిమాండ్ను నమోదు చేసిందని, సెప్టెంబర్ 2025లో ఇంధన వినియోగం 2,974 ఎంయుకు చేరుకుందని నివేదించారు. ముఖ్యంగా, గత సంవత్సరంతో పోల్చితే నెలవారీ డిమాండ్ 15.38% పెరిగింది, ఇది రాష్ట్రంలో పెరుగుతున్న ఇంధన అవసరాలు మరియు ఆర్థిక కార్యకలాపాలను చూపిస్తుందని వివరించారు. విద్యుత్ సబ్సిడీలకు సంబంధించిన అన్ని ప్రధాన మేనిఫెస్టో హామీలను విజయవంతంగా నెరవేర్చామని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ధోబీ ఘాట్లకు ఉచిత విద్యుత్ సరఫరా అందుతోందని, పవర్లూమ్లకు నెలకు 500 యూనిట్లవరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, హ్యాండ్లూమ్లకు నెలకు 200 యూనిట్ల వరకు లభిస్తోందని ధృవీకరించారు. హెయిర్ కటింగ్ సెలూన్లకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా విస్తరించామని, రైతులకు రోజుకు 9 గంటల ఉచిత విద్యుత్ ప్రయోజనాలు కొనసాగుతున్నాయని తెలిపారు.స్మార్ట్ మీటరింగ్ మరియు లాస్ రిడక్షన్ వర్కులపై దృష్టి సారించిన రివ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టర్ స్కీమ్ పై వివరణాత్మక అప్డేట్లను అందించారు. రాష్ట్రం 4,845 లొకేషన్లలో ఫీడర్ సెగ్రిగేషన్ వర్కులను చేపట్టింది. ఇందులో 1,657 పనులు పూర్తయ్యాయి మరియు 1,672 ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఫీడర్ బైఫర్కేషన్ వర్కులలో, 938 ప్రాజెక్టులను ప్లాన్ చేశాం, 469 పూర్తయ్యాయి మరియు 176 పురోగతిలో ఉన్నాయని వివరించారు.పునరుత్పాదక ఇంధన స్వీకరణ మరియు గ్రిడ్ మెరుగుదల ప్రాజెక్టులను వేగవంతం చేయడానికి నిర్దిష్ట చర్యలను జిల్లా కలెక్టర్లకు వివరించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో %జా, ూ% మరియు %దీజ% కమ్యూనిటీలపై ప్రత్యేక దృష్టి సారించి అందరు వినియోగదారుల రూఫ్టాప్ సోలార్ ఇన్స్టాలేషన్లను రివ్యూ చేసి మానిటర్ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. కంప్రెస్డ్ బయో-గ్యాస్ ప్లాంట్లు మరియు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు భూములను గుర్తించే బాధ్యతను కలెక్టర్లకు అప్పగించారని చెప్పారు.

# లక్ష్యానికి మంచి ఉపాధి పనిదినాలు

## 15.28 పనిదినాలు కల్పించిన రాష్ట్రం

● గ్రామాల్లో 58,436 కిలో మీటర్ల అంతర్గత సిమెంటు రోడ్లు నిర్మాణం పూర్తి ● రూ.2850 కోట్లతో అడవితల్లి బాట
● 10 లక్షల ఫామ్పాండ్స్ ఏర్పాటు లక్ష్యం ● పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషన్ కుమార్



అమరావతి: ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీలకు 15 రోజుల పనిదినాలు కల్పించాలనే లక్ష్యాన్ని మించి 15.28 రోజుల పనిదినాలు కల్పించినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ వెల్లడించారు. సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో ఆయన తన శాఖలో జరుగుతున్న కార్యకలాపాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పనులు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 63.60 లక్షల మందికి పని కల్పించామన్నారు. ఈ పథకం కింద రూ.6057.84 కోట్లు వెచ్చించామన్నారు. పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా 4వేల కిలోమీటర్ల రోడ్లు సీసీ రోడ్లుగా మార్చామన్నారు. అలాగే 22514 పశు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో 10 లక్షల ఫామ్ ఫండ్స్ ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఇప్పటికే 1.02 లక్షల ఫామ్ ఫాండ్స్ నిర్మాణాలు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్లు వీటి నిర్మాణాలపై దృష్టి పెట్టాలని కోరారు. గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమానికి కలెక్టర్లు ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. లిగ్రామాల్లో కాంక్రీటు రోడ్లులి రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో అంతర్గత రోడ్లను కాంక్రీటు రోడ్లుగా మార్చే పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో మొత్తం 71,436 కిలోమీటర్ల మేర గ్రామ అంతర్గత రోడ్లున్నాయని, అందులో 58,436 కిలో మీటర్ల అంతర్గత రహదారులను కాంక్రీటు రోడ్లుగా మార్చామని మిగిలిన 18 శాతం రోడ్లు (13వేల కిలోమీటర్లు) ను కాంక్రీటు రోడ్లుగా మార్చే పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలని సూచించారు. లిగిరిజనానికి అడవి తల్లి బాటలి రోడ్డు కనెక్టివిటీ లేక ఇబ్బందులు పడుతున్న గిరిజన ప్రాంతాలకు అడవి తల్లిబాట కార్యక్రమంలో భాగంగా రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 1753 గిరిజన ఆవాస ప్రాంతాలకు సంబంధించి 1483 ఆవాస ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ లేదని తెలిపారు. 270 ఆవాస ప్రాంతాలకు ఇప్పటికే రోడ్డు కనెక్టివిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. మరో 317 ఆవాస ప్రాంతాలకు రోడ్డు నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. రూ.2850.53 కోట్లతో 1483 గిరిజన ఆవాస ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ ఏర్పాటు చేస్తామన్నారు. 2028-2029 కల్లా ఈ పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

# పాఠశాలలకు అనుసంధానంగా అంగన్వాడీలుండాలి

● ఆరేళ్ల పైబడిన పిల్లలు కూడా అంగన్వాడీల్లో ఉండిపోతున్నారు ● రాష్ట్రంలో కొత్తగా మరో 13 వృద్ధాశ్రమాలు అంగన్వాడీల్లో తండ్రులకు కూడా ఇకపై భాగస్వామ్యం
● బిడ్డ బాధ్యత తండ్రికి కూడా ఉండాలన్నదే ఆశయం ● 17 నుంచి రాష్ట్రీయ పోషన్ మా కార్యక్రమం ● స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి



అమరావతి: పాఠశాలలకు అనుసంధానంగా అంగన్వాడీలుండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలిన మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యర్శి సూర్య కుమారి సూచించారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆమె తన శాఖకు సంబంధించిన కార్యకలాపాలపైన ప్రజంటేషన్ ఇచ్చారు. అంగన్వాడీల్లో ఇప్పటికి కూడా 6 సంవత్సరాలపైబడిన పిల్లలు కూడా అలాగే అంగన్వాడీల్లో ఉండిపోతున్నారని చెప్పారు. వీరంతా బడిఈడు ప్రాయం పిల్లలని వీరిని బడిలో చేర్చే విధంగా కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీల నిర్వహణ మరింత పారదర్శకంగా జవాబుదారీ తనంగా నిర్వహించాలన్నదే ప్రభుత్వ ఆశయమని అన్నారు. ఇందులో భాగంగా విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామన్నారు. ఇప్పటి వరకు అంగన్వాడీలు అంటే కేవలం తల్లులు, బిడ్డలు మాత్రమే అనుకునేవారని, ఇప్పుడు తండ్రులను కూడా ఇందులో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. తన బిడ్డ బాగోగుల బాధ్యత తల్లితోపాటు తండ్రికి కూడా ఉంటుందని, దీనిపై తండ్రులకు అవగాహన కల్పించి చైతన్యం కల్పిస్తామన్నారు. అంగన్వాడీల్లో దివ్యాంగులైన పిల్లల కోసం లిఫ్ట్ లేదా ర్యాంప్లు ఏర్పాటు చేయవచ్చని దీనికోసం ప్రత్యేకంగా నిధులున్నాయని, కలెక్టర్లు అందరూ దీనిపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో కొత్తం మరో 13 వృద్ధాశ్రమాలను అటల్ వయో అభ్యుదయ యోపజన పథకం కింద ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అంగన్వాడీల్లో 9246 టాయ్లెట్లు ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం కాగా ఇప్పటి వరకు 6662 టాయ్లెట్లు (72 శాతం) మాత్రమే ఏర్పాటు చేశారని, 11403 అంగన్వాడీలకు మంచినీటి కొళాయి కనెక్షన్ సదుపాయం కల్పించాలన్నది లక్ష్యంగా పెట్టుకుంటే అందులో కేవలం 79 శాతం మాత్రమే సాధించామన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి రాష్ట్రీయ పోషన్ మా కార్యక్రమం మొదలవుతోందని, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రసంగంతో ఈ కార్యక్రమం మొదలవుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఊబకాయం, మదుమేహం తదితర సమస్యలను తగ్గించుకోవడంపై ప్రజల్లో అవగాహన చైతన్యం కలిగించడం కోసం రూపొందించిన కార్యక్రమని తెలిపారు. అంగన్వాడీల్లో పిల్లల హాజరీ 65 శాతంలోపు ఉన్న జిల్లాల్లో కృష్ణా, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలు అట్టడుగున ఉన్నాయని ఈ జిల్లాల కలెక్టరులు దీనిపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిశోరీ వికాసం కింద మెంటార్స్ని కూడా వినియోగిస్తున్నాని, అయితే మొదట్లో ప్రైవేటు స్కూళ్లలో ఈ మెంటార్స్ని అంగీకరించలేదన్నారు. అయితే ప్రైవేటు స్కూళ్లలోనే అత్యధికంగా డ్రగ్స్ బాధితులు, ఆత్మహత్యలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కిశోరీ వికాసం కింద పనిచేసే మెంటార్స్ సేవలను కూడా వినియోగించుకోవాలన్నారు.

# నవజాత శిశువులు మరియు చిన్ననాటి సంరక్షణకు ప్రాధాన్యత

● విద్య, నైపుణ్య అభివృద్ధి బడ్జెట్ల నుండి రాబడిని పెంచవచ్చు ● 21 అర్బన్ స్థానిక సంస్థల్లో డ్రోన్ల ద్వారా యాంటీ లార్వా స్ప్రేయింగ్ జరుగుతుంది సౌరబ్ గౌర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : "మానవ వనరుల అభివృద్ధి మరియు ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ నోడల్ అధికారి మరియు ఆ శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ మాట్లాడుతూ నవజాత శిశువుల మనుగడ మరియు సంరక్షణలో పెట్టుబడి పెట్టడం వల్ల భవిష్యత్తులో మానవ మూలధన అభివృద్ధికి పునాది ఏర్పడుతుందన్నారు. ముందస్తు ఆరోగ్యం మరియు పోషకాహార వ్యయం అత్యంత ఖర్చుతో కూడుకున్నదన్నారు. నవజాత శిశువులు మరియు చిన్ననాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం వలన రాష్ట్రాలు దీర్ఘకాలిక మానవ మూలధన ఫలితాలలో తోటివారి కంటే మెరుగ్గా రాణించడంలో సహాయపడతాయన్నారు. వ్యూహాత్మక ప్రారంభ జీవిత పెట్టుబడులు మానవ మూలధన ఫలితాలను వేగంగా పెంచుతాయని విద్య మరియు నైపుణ్య అభివృద్ధి బడ్జెట్ల నుండి రాబడిని పెంచుతాయని వివరించారు.గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, ఆదేశాలకు అనుగుణంగా చేపట్టిన చర్యల నివేదిక, మ్యానిఫెస్టో అంశాల అమలు, ఆరోగ్య సూచికలు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను మరియు వినూత్న ప్రాజెక్టుల అమలుకు తీసుకున్న చర్యలను, స్వర్ణ ఆంధ్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

అదే విధంగా రాష్ట్రంలో పిపిపి విధానంలో కొత్తగా మరో 10 వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.21 అర్బన్ స్థానిక సంస్థల్లో డ్రోన్ల ద్వారా యాంటీ లార్వా స్ప్రేయింగ్ చేయిస్తున్నట్లు వివరించారు.రాష్ట్రంలో యూనివర్సల్ హెల్తు ఇన్సూరెన్స్ కింద ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా కల్పించేందుకు కృషి జరుగుతోందని తెలిపారు.

అదే విధంగా ప్రతి పౌరునికి డిజిటల్ మరియు ఎలక్ట్రానిక్ హెల్తు రికార్డ్స్ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.దేశ సగటు ఆయుర్దాయం 70 సంవత్సరాలు కాగా ఎపి 11వ స్థానంలో ఉందని,కేరళ 75 సం.లు.సగటుతో దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు.

మాతృ మరణాలు (ఎంఎంఆర్)విషయంలో 30 సగటుతో దేశంలో 2వ స్థానంలో నిలిచామన్నారు. శిశు మరణాలు(ఐఎంఆర్) 19 తో దేశంలో 11వ సానంలో ఉన్నామన్నారు.ఇమ్యునైజేషన్ లో 97 శాతంతో దేశంలో 3వ స్థానంలో నిలిచామని తెలిపారు.ఆసుపత్రి ప్రసవాల విషయంలో 98 శాంతంతో దేశంలో 4వ స్థానంలో నిలిచామన్నారు.

## అయిదు రాష్ట్రాల యాత్రలో మోదీ ముద్ర!

సెప్టెంబర్ 13 నుంచి 15 వరకు జరిగిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి ఐదు రాష్ట్రాల పర్యటన ఉత్తర భారత అభివృద్ధి దిశగా ఒక మైలు రాయిగా చెప్పుకోవచ్చు. ఈ మూడు రోజుల్లో మిజోరాం, మణిపూర్, అస్సాం, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో మొత్తం డబ్బు విలువ సుమారు 71,850 కోట్ల రూపాయల(ప్రాజెక్టులు ప్రారంభించబడ్డాయి. ఈ పర్యటనలో ప్రధాన మంత్రి కేవలం అభివృద్ధి ప్రాజెక్టులకే పరిమితం కాలేదు, సమాజంలోని సున్నితమైనకోణాలను కూడా గుర్తించి ప్రజలతో మమేకమయ్యారు. ఆయన పర్యటన వల్ల వచ్చిన ఉత్సాహం స్థానికంగా మాత్రమే కాకుండా మొత్తం దేశానికి ఒక కొత్త దిశ చూపుతోంది. ఈ ఐదు రాష్ట్రాల్లో ప్రారంభించిన ప్రాజెక్టులు స్థానిక ప్రజలకు తక్షణ లాభాలను ఇవ్వడమే కాదు, దీర్ఘకాలంలో దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తాయి. ఈ రాష్ట్రాలు భౌగోళికంగా సున్నితమైన ప్రాంతాల్లో ఉన్నాయి. చైనా, మయన్మార్, బంగ్లాదేశ్ వంటి దేశాలతో సరిహద్దులు కలిగిన ఈ ప్రాంతాల అభివృద్ధి చెందితే జాతీయ భద్రత కూడా మరింత బలపడుతుంది. అంతర్జాతీయ వాణిజ్యానికి కొత్త మార్గాలు తెరుస్తాయి. ఉపాధి అవకాశాలు పెరగడం వల్ల యువతలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. విద్య, ఆరోగ్య రంగాల్లో పెట్టుబడులు రావడం వల్ల సమాజం సుస్థిరంగా అభివృద్ధి చెందుతుంది. ఈ పర్యటనలో ప్రధాన మంత్రి మోదీ సందేశం స్పష్టంగా ఉంది – అభివృద్ధి కేవలం కొన్ని నగరాలకు మాత్రమే పరిమితం కాకూడదు, దేశంలోని ప్రతి ప్రాంతం సమానంగా ముందుకు సాగాలి. ఉత్తర తూర్పు రాష్ట్రాలు చాలా కాలంగా పక్కన పడిపోయాయి అన్న భావన ప్రజల్లో బలంగా ఉండేది. ఇప్పుడు కేంద్రం పెట్టుబడులు, ప్రాజెక్టులు ఆ భావనను తొలగిస్తున్నాయి. ఉత్తర భారతం అభివృద్ధి చెందితే దాని ప్రభావం మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. కొత్త పరిశ్రమలు, రవాణా సౌకర్యాలు, విద్యా కేంద్రాలు ఏర్పడితే గ్రామీణ ప్రజలకు కూడా అవకాశాలు లభిస్తాయి. ఈ పర్యటన ద్వారా మోదీ మరోసారి అభివృద్ధి రాజకీయాలను ముందుకు తెచ్చారు. సమాజంలో విభజనలు, హింస, వెనుకబాటు తనానికి బదులుగా ప్రజలకు ఆశ, విశ్వాసం, ఉపాధి, అవకాశాలను ఇచ్చే రాజకీయాలు దేశానికి అవసరమని ఈ పర్యటన చూపించింది. అభివృద్ధి పథకాలు సరైన రీతిలో అమలు చేస్తే ఉత్తర భారతం మాత్రమే కాదు, మొత్తం దేశం ముందుకు సాగుతుందని చెప్పవచ్చు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి ఈ ఐదు రాష్ట్రాల పర్యటన కేవలం ఒక రాజకీయ ప్రదర్శనగా కాకుండా, ఒక అభివృద్ధి యాత్రగా చూడాలి. ఈ పర్యటనలో ఆయన మౌలిక వసతుల ప్రాజెక్టులు, ఆరోగ్య సదుపాయాలు, విద్యా రంగం, రైల్వే విస్తరణ, రహదారి నెట్వర్క్, పరిశ్రమల ప్రోత్సాహం వంటి అనేక కార్యక్రమాలను ప్రారంభించారు. ఇవన్నీ ఒకే లక్ష్యాన్ని సూచిస్తున్నాయిఉత్తర మరియు ఈశాన్య భారతదేశాన్ని దేశ ప్రధాన అభివృద్ధి ప్రవాహంలో కలపడం. మిజోరాం, మణిపూర్, అస్సాం, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు భౌగోళికంగా, సామాజికంగా, ఆర్థికంగా భిన్నమైనవి అయినా, అభివృద్ధి అవసరం మాత్రం అందరికీ ఒకటే. అందుకే ఈ పర్యటన ప్రాముఖ్యత చాలా ఎక్కువ. మిజోరాం రాష్ట్రంలో కొత్త రహదారి ప్రాజెక్టులు, ఆరోగ్య కేంద్రాలు, విద్యా సదుపాయాలు ప్రారంభించబడ్డాయి. ఈ చిన్న రాష్ట్రం చాలా కాలంగా కనెక్టివిటీ సమస్యతో బాధపడుతుంది. ఐజ్వాల్ నుండి ఇతర పట్టణాలకు చేరుకోవడానికి పెద్ద కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. కొత్త రహదారి, వంతెనలతో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి. రైతులు పండించే మిరప, అల్లం, పండ్ల వంటి పంటలు త్వరగా మార్కెట్లకు చేరుతాయి. ఇది వ్యవసాయ ఆదాయాన్ని పెంచుతుంది. ఆరోగ్య రంగంలో కొత్త ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు ప్రారంభం కావడంతో ప్రజలు బయట రాష్ట్రాలకు వెళ్లకుండా మెరుగైన వైద్యం పొందగలరు. ఇది సాధారణ కుటుంబాల ఖర్చులను తగ్గిస్తుంది. మణిపూర్ పర్యటనలో ప్రధానమంత్రి ముఖ్యంగా శాంతి, ఐక్యతపై దృష్టి పెట్టారు. ఇటీవల అక్కడ జరిగిన హింసా సంఘటనల కారణంగా ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. బాధితులను స్వయంగా కలవడం ద్వారా మోదీ వారికి ఒక ధైర్యాన్ని ఇచ్చారు. ఇది కేవలం రాజకీయ కర్తవ్యం కాకుండా మానవతా స్పృహను చూపిస్తుంది. అక్కడ ప్రారంభించిన అభివృద్ధి ప్రాజెక్టులు(ప్రత్యేకించి రహదారి విస్తరణ, నీటి సరఫరా పథకాలు, విద్యా కార్యక్రమాలు)ప్రజల జీవితాలను మార్చగల శక్తి కలిగినవిగా ఉన్నాయి. సమాజంలో శాంతి నెలకొంటే పెట్టుబడులు పెరుగుతాయి, ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయి.

అస్సాం రాష్ట్రం ఈశాన్య భారతదేశానికి గుండె లాంటిది. గువాహటి ఒక ప్రధాన కేంద్రం. మోదీ గారు ఇక్కడ ప్రారంభించిన రైల్వే ప్రాజెక్టులు, నది రవాణా సదుపాయాలు అస్సాంని కేవలం ఈశాన్యంలోనే కాకుండా దేశమంతటితో కలుపుతాయి. బ్రహ్మపుత్ర నదిని ఆధారంగా తీసుకొని అభివృద్ధి చేసే ప్రాజెక్టులు ఆర్థిక వ్యవస్థను పుంజుకునేలా చేస్తాయి. అస్సాంలో చాయ్ తోటలు, పెట్రోకెమికల్ పరిశ్రమలు ఉన్నాయి. కొత్త మౌలిక వసతులు వీటిని మరింత ప్రోత్సహిస్తాయి.బీహార్లో ప్రధాన మంత్రి ప్రారంభించిన విద్యుత్, రహదారి, వంతెన ప్రాజెక్టులు ఆ రాష్ట్రం అభివృద్ధికి ఒక కొత్త పునాది వేస్తాయి. బీహార్ చాలా కాలంగా అభివృద్ధిలో వెనుకబడి ఉందనే విమర్శలు ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన పారిశ్రామిక క్లస్టర్లు, నేషనల్ హైవే విస్తరణ, నదులపై వంతెనలు రాష్ట్రానికి పరిశ్రమలు, వాణిజ్యానికి దారితీయగలవు. యువతకు కొత్త ఉపాధి అవకాశాలు కలుగుతాయి. వ్యవసాయ ఉత్పత్తులు సులభంగా మార్కెట్లకు చేరతాయి. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తుంది.పశ్చిమ బెంగాల్లో మోదీ ప్రారంభించిన ప్రాజెక్టులు పరిశ్రమలు, రవాణా, పర్యాటక రంగాలకు సంబంధించినవి. కోల్కతా నుండి ఉత్తర బెంగాల్ వరకు రైల్వే నెట్వర్క్ మెరుగుపడటం వలన పర్యాటక రంగం బలపడుతుంది. డార్జిలింగ్, సిలిగురి, జల్పైగురి వంటి ప్రాంతాలు దేశమంతటా, విదేశీ పర్యాటకులను ఆకర్షించగలవు. పశ్చిమ బెంగాల్లోని కొత్త విద్యుత్ ప్రాజెక్టులు విద్యుత్ సరఫరాను స్థిరంగా ఉంచి పరిశ్రమలకు ఊతమిస్తాయి. ఈ మొత్తం పర్యటన ఒక సంకేతాన్ని ఇస్తుందిఉత్తర భారతదేశం మరియు ఈశాన్య రాష్ట్రాలు ఇకపై వెనుకబడిన ప్రాంతాలుగా మిగిలిపోవు. కేంద్రం నుంచి వచ్చే భారీ పెట్టుబడులు, అభివృద్ధి ప్రాజెక్టులు ఈ ప్రాంతాలను దేశ ప్రధాన ప్రవాహంలోకి తీసుకొస్తాయి. మౌలిక వసతులు మెరుగుపడితే పెట్టుబడులు స్వయంగా వస్తాయి. పరిశ్రమలు ఏర్పడతాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. గ్రామీణ యువత నగరాలకు వలస వెళ్లకుండా తమ స్వస్థలంలోనే పని చేయగలరు. ఈ ప్రాజెక్టుల మరో ముఖ్యాంశయిజాతీయ ఐక్యత. ఈశాన్య రాష్ట్రాలు చాలాకాలంగా దేశ ప్రధాన రాజకీయ ప్రవాహం నుండి కొంత దూరంగా ఉన్నాయనే భావన ఉంది. ఇప్పుడు అక్కడ జరిగే భారీ ప్రాజెక్టులు, ప్రధాన మంత్రిని ప్రత్యక్షంగా చూసే అవకాశాలు ప్రజల్లో ఒక కొత్త నమ్మకాన్ని కలిగిస్తాయి. వారు దేశంలో తాము కూడా సమాన భాగస్వాములమనే భావనతో ముందుకు సాగుతారు. దేశం మొత్తం దృష్టిలో చూసినప్పుడు, ఈ ప్రాజెక్టులు ఉత్తర మరియు ఈశాన్య ప్రాంతాలను కేవలం అభివృద్ధి పరంగానే కాకుండా వ్యూహాత్మకంగా కూడా బలపరుస్తాయి. మిజోరాం, మనిపూర్ వంటి రాష్ట్రాలు అంతర్జాతీయ సరిహద్దులతో కలిసివున్నాయి. అక్కడి రహదారులు, వంతెనలు మెరుగుపడితే రక్షణా దళాల కదలికలు వేగవంతం అవుతాయి. అదే సమయంలో మయన్మార్, బంగ్లాదేశ్తో వాణిజ్యం కూడా పెరుగుతుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక పెద్ద తోడ్పాటు అవుతుంది.

# వలసల వలయంలో భారత్!

- గత కొన్నేళ్లుగా పెరుగుతూ వస్తున్న వలసలు
- పొట్టకూటి కోసం ఉపాధిని వెతుక్కుంటూ ఇతర దేశాలకూ పరుగులు
- సామాజిక పరిస్థితులు, విద్యా రంగం, ప్రభుత్వ విధానాలతో తీవ్ర ప్రభావం
- కొత్త జీవన ప్రమాణాలతో చిగురించిన సరికొత్త ఆశలు
- అయినా దేశీయంగా సృష్టించబడుతున్న ఉద్యోగాల సంఖ్య తక్కువే


తేజస్విని
హైదరాబాద్


**భారతదేశం ఎప్పుడూ వలసల దేశంగా గుర్తించబడింది. చరిత్రలో అనేక సందర్భాల్లో ఆర్థిక పరిస్థితులు, విద్యా అవకాశాలు, ఉపాధి వెతుకులాట, భద్రతా ఆందోళనలు, కొత్త జీవన ప్రమాణాల ఆశలు మనుషులని తమ స్వస్థలాలను విడిచి వెళ్ళేలా చేశాయి. నేటి ఆధునిక ప్రపంచంలో ఈ వలసలు మరింత వేగంగా, మరింత సంక్లిష్టంగా మారాయి. ఐక్యరాజ్యసమితి తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ వలస పౌరులు ఉన్న దేశాలలో భారతదేశం మూడవ స్థానంలో నిలిచింది. ఈ నివేదికలో పేర్కొన్న అంచనాల ప్రకారం, 65 లక్షల నుండి 1.80 కోట్ల వరకు భారతీయులు 1990- 2024 మధ్య జీవనాధారం కోసం గల్ఫ్ దేశాలు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వలస వెళ్ళారు.**

దేశాలలో భారతదేశం మూడవ స్థానంలో నిలిచింది. ఈ నివేదికలో పేర్కొన్న అంచనాల ప్రకారం, 65 లక్షల నుండి 1.80 కోట్ల వరకు భారతీయులు 1990–2024 మధ్య జీవనాధారం కోసం గల్ఫ్ దేశాలు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వలస వెళ్ళారు. ఈ అంకెల వెనుక అనేక గాఢమైన కథలు దాగి ఉన్నాయి. ఒకవైపు మంచి వేతనాలు, మెరుగైన ఉద్యోగ అవకాశాలు, అంతర్జాతీయ పరిజ్ఞానం అనే కలలతో వెళ్ళే యువత ఉంటుందిటీ మరోవైపు గ్రామీణ ప్రాంతాల నుండి గల్ఫ్ దేశాలకు బానిసత్వానికి దగ్గరగా ఉన్న కఠినమైన పనుల కోసం వెళ్ళే శ్రామిక వర్గం కూడా ఉంటుంది. వారికి వలస అనేది ఒక అవసరం, ఒక భవిష్యత్తు కోసం ఉన్న సవాలు. దేశంలో లభించని అవకాశాల కోసం, కుటుంబానికి రొట్టె కోసం, పిల్లలకు విద్య కోసం వారు తమ ఊరు, వారి బంధువులు, వారి నేల విడిచిపెట్టి వెళ్ళే పరిస్థితి వస్తోంది.



ప్రపంచ వలసల దృశ్యపటంలో భారతదేశం మూడో స్థానంలో నిలవడం కేవలం సంఖ్యల గణాంకం మాత్రమే కాదు. ఇది ఒక సామాజిక సత్యం, ఒక ఆర్థిక వాస్తవం, ఒక మానవీయ సవాలు. పాకిస్తాన్, సూడాన్ దేశాల తరువాత భారత్ మూడో స్థానంలో ఉండటం మనం ఎదుర్కొంటున్న సంక్లిష్ట పరిస్థితిని ప్రతిబింబిస్తోంది. ఒకవైపు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారతదేశం వేగంగా ముందుకు వెళ్తున్నా, మరోవైపు తన మానవ వనరులు ఇతర దేశాలకు పోతుండటం ఒక చేదు నిజం.వలసల వెనుక ఉన్న ప్రధాన కారణాలు ఆర్థిక స్థిరత్వం లేకపోవడం, దేశంలో సరిపడ ఉపాధి లేకపోవడం,అంతర్జాతీయ స్థాయిలో ఉన్న వృత్తి అవకాశాల ఆకర్షణ మాత్రమే కాదు. మన సామాజిక పరిస్థితులు, విద్యా రంగం, ప్రభుత్వ విధానాలు కూడా ఈ వలసలపై ప్రభావం చూపుతున్నాయి. ఉద్యోగం కోసం వెళ్ళిన వారు పంపే విదేశీ మారక ద్రవ్యంతో దేశం లాభపడుతున్నా, అదే సమయంలో బ్రెయిన్ డ్రెయిన్ అనే సమస్యతో దేశం తన ప్రతిభావంతులైన యువతని కోల్పోతోంది.అందువల్ల ఈ వలసల సమస్యను కేవలం ఒక వ్యక్తిగత నిర్ణయం అని చూడలేము. ఇది ఒక జాతీయ సమస్య. ఒకవైపు దేశానికి ఆర్థిక లాభం కలిగించే ఈ ప్రక్రియ, మరోవైపు కుటుంబాలను, గ్రామాలను, రాష్ట్రాలను, మొత్తం సమాజాన్ని ప్రభావితం చేసే విస్తృతమైన సమస్య. నేటి సందర్భంలో ఇది ఆర్థిక, రాజకీయ, సామాజిక, మానవీయ కోణాలన్నింటినీ ప్రభావితం చేసే అంశంగా మారింది. ఈ నేపథ్యంలో, భారతదేశం నుండి జరుగుతున్న వలసల కారణాలు ఏమిటి? వాటి ప్రభావం ఎలాంటి సమాజాన్ని మలుస్తోంది? దీన్ని నివారించడానికి లేదా సమతుల్యం చేసుకోవడానికి మనం ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అనే ప్రశ్నలు మన ముందు నిలుస్తున్నాయి. భారతదేశం నుండి జరుగుతున్న విస్తృత వలసల వెనుక ఎన్నో ఆర్థిక, సామాజిక, విద్యా, సాంస్కృతిక కారణాలు దాగి ఉన్నాయి. ఈ కారణాలను కేవలం ఉపాధి అవకాశాల కొరత అని మాత్రమే పరిమితం చేయడం సరైనది కాదు. ఎందుకంటే వలస వెళ్ళే వారిలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన తక్కువ చదువుకున్న కూలీలు కూడా ఉన్నారు, అదే సమయంలో ఉన్నత విద్యతో మేధావులైన వైద్యులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, పరిశోధకులు కూడా ఉన్నారు. కాబట్టి ఈ సమస్యను పూర్తిగా అర్థం చేసుకోవాలంటే అన్ని కోణాలలో పరిశీలించడం అవసరం.

మొదటగా, ఆర్థిక కారణం అత్యంత ప్రాధాన్యం కలిగినది. భారత్లో ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువకులు ఉద్యోగ మార్కెట్ లోకి ప్రవేశిస్తున్నారు. కానీ దేశీయంగా సృష్టించబడుతున్న ఉద్యోగాల సంఖ్య వారికి తగినంతగా ఉండటం లేదు. ఈ విరుద్ధ పరిస్థితి వల్ల ఉపాధి కోసం విదేశీ అవకాశాల వైపు దృష్టి మళ్ళుతోంది. ముఖ్యంగా గల్ఫ్ దేశాలు, యూరప్, అమెరికా వంటి ప్రాంతాలు భారతీయ కార్మికులను ఆహ్వానిస్తున్నాయి. గల్ఫ్ లోని నిర్మాణ రంగం, గృహసేవ రంగం, రవాణా రంగం వంటి విభాగాలు భారతీయ శ్రామికులపై ఆధారపడి ఉన్నాయి. ఈ రంగాల్లో వేతనాలు భారతదేశంలోని సమానమైన ఉద్యోగాల కంటే అనేక రెట్లు ఎక్కువగా ఉండటం వలసకు బలమైన ప్రేరణగా మారింది.

తదుపరి విద్యా అవకాశాలు కూడా వలసలకు దోహదం చేస్తున్నాయి. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలలో ఉన్నత విద్య, పరిశోధన సదుపాయాలు ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. భారతదేశంలో ఉన్నత విద్యా రంగం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, నాణ్యత, పరిశోధన మౌలిక వసతులు, అంతర్జాతీయ అవకాశాలకు అనుసంధానం విషయంలో ఇంకా వెనుకబడి ఉంది. అందువల్లే ఎంతో మంది విద్యార్థులు విదేశాలకు వెళ్ళి చదువుకుంటున్నారు. వారిలో చాలామంది తిరిగి రాకుండా అక్కడే స్థిరపడిపోతున్నారు. దీనివల్ల మేధో వనరుల ప్రవాహం ఇతర దేశాల వైపుకు మళ్లుతోంది. సామాజిక పరిస్థితులు కూడా వలసలకు ప్రేరణగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో కుల, మత వివక్ష, సామాజిక అసమానతలు, భద్రతా సమస్యలు, మహిళలకు అవకాశాల లోపం వంటి అంశాలు వారిని మెరుగైన జీవన ప్రమాణాల కోసం విదేశాలకు వెళ్ళేలా చేస్తున్నాయి. ఉదాహరణకు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల నుండి గల్ఫ్ దేశాలకు, కెనడా లేదా ఆస్ట్రేలియాకు పెద్ద సంఖ్యలో ప్రజలు వెళ్ళడం, అక్కడి సామాజిక వాతావరణం వారిని ప్రోత్సహించడం, ఇప్పటికే ఉన్న వలస నెట్వర్క్ వారిని ఆకర్షించడం వంటివి ప్రధాన కారణాలు. అంతర్జాతీయ వలస విధానాలు కూడా ఇందులో పాత్ర పోషిస్తున్నాయి. గల్ఫ్ దేశాలు పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులను నియమించుకోవడం, అమెరికా హై-స్కిల్ వీసాలు జారీ చేయడం, కెనడా వలస విధానంలో నైపుణ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం వంటివి భారతీయులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నాయి. ఒకసారి విదేశాల్లో స్థిరపడిన వ్యక్తి తన కుటుంబాన్ని కూడా అక్కడకు తీసుకువెళ్ళడం వల్ల వలసల శ్రేణి మరింత విస్తరిస్తోంది. ఇక దేశంలో ఉన్న మౌలిక సమస్యలు కూడా ప్రజలను వలస వైపు మళ్ళిస్తున్నాయి. రైతాంగ సంక్షోభం, గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల కొరత, తగినంత మౌలిక వసతులు లేకపోవడం, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరకపోవడం మొత్తం ఒకే వేదికగా మారింది. ఫలితంగా ఉద్యోగాలు, విద్య, పెట్టుబడులు, వ్యాపారాలు కేవలం ఒక దేశానికి పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయికి చేరుకున్నాయి. ఈ పరిస్థితుల్లో భారతీయ యువత అంతర్జాతీయ అవకాశాల కోసం ముందడుగు వేస్తున్నారు.

ఈ విధంగా వలసలకు దారితీస్తున్న అనేక కారకాలు పరస్పరం మిళితమై ఉన్నాయి. ఇది కేవలం వ్యక్తిగత నిర్ణయం కాదు, ఒక సామాజిక ఆర్థిక ప్రక్రియ. ఒకవైపు ఉద్యోగావకాశాల ఆకర్షణ, మరోవైపు దేశీయ సమస్యల ఒత్తిడి ప్రజలను విదేశాలకు నెట్టివేస్తోంది. ఈ సమస్యలో గల్ఫ్ దేశాలు ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. ఎందుకంటే అక్కడ పెద్ద సంఖ్యలో తక్కువ వేతన కార్మికులను తీసుకునే రంగాలు ఉన్నాయి. మరోవైపు అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా దేశాలు మేధావులను, నైపుణ్య వర్గాలను ఆకర్షిస్తున్నాయి. అంటే వలసలు రెండు కోణాలలో జరుగుతున్నాయి %–%ఒకటి కార్మికవర్గం వలస, మరొకటి మేధావుల వలస. ఈ రెండింటికీ వేర్వేరు కారణాలు ఉన్నా, చివరికి ఫలితం మాత్రం ఒకటే %–% దేశం తన మానవ వనరులను కోల్పోతూ ఉంది.వలసలు ఒక దేశానికి కేవలం ఆర్థిక పరిమితుల్లో నిలిచిపోవు. అవి సమాజంపై గాఢమైన ప్రభావాన్ని చూపుతాయి. భారతదేశం నుండి ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో ప్రజలు ఇతర దేశాలకు వెళ్ళడం వల్ల ఇక్కడి కుటుంబ వ్యవస్థలు, గ్రామీణ సమాజం, సామాజిక సంబంధాలు, సాంస్కృతిక ఆచారాలు అన్నీ కొత్త రీతిలో మార్పుకు గురవుతున్నాయి. ఈ ప్రభావాలు కొన్నింటి రూపంలో సానుకూలంగా ఉంటే, మరికొన్నింటి రూపంలో ప్రతికూల ఫలితాలను కలిగిస్తాయి.

మొదటగా, వలస వెళ్ళిన వ్యక్తి తన కుటుంబానికి పంపే రిమిటెన్సులు ఒక ప్రధాన సామాజిక మార్పుకు దారితీస్తాయి. ఈ డబ్బుతో గ్రామాల్లో కొత్త ఇళ్లు నిర్మించబడతాయి, పిల్లలకు మెరుగైన విద్య లభిస్తుంది, ఆరోగ్య సదుపాయాలు మెరుగుపడతాయి. కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల గ్రామాల్లో గల్ఫ్ వలస ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. అక్కడి ఇళ్ల నిర్మాణ శైలి, జీవన ప్రమాణాలు, వినియోగపు అలవాట్లు అంతా వలస ప్రభావానికి నిదర్శనం. వలసల వల్ల ఏర్పడే ఆర్థిక అభివృద్ధి సమాజంలో ఒక కొత్త జీవన దృక్పథాన్ని తీసుకువస్తుంది.అయితే, ఈ సానుకూలతలతో పాటు అనేక ప్రతికూలతలు కూడా ఉన్నాయి. వలస వెళ్ళిన వ్యక్తి సంవత్సరాల పాటు తన కుటుంబం నుండి దూరంగా జీవించడం వల్ల కుటుంబ బంధాలు బలహీనమవుతున్నాయి. పిల్లలు తండ్రి లేదా తల్లి సాన్నిహిత్యం లేకుండా పెరగడం వల్ల వారి మానసిక స్థితి ప్రభావితమవుతోంది. ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు వలస వెళ్ళిన తండ్రుల పిల్లలు తల్లి సంరక్షణలో మాత్రమే పెరగడం వల్ల ఒంటరితనం, సైకాలజికల్ స్ట్రెస్ ఎక్కువగా అనుభవిస్తున్నారు. అదే సమయంలో కుటుంబంలో నిర్ణయాలు తీసుకో వడంలో తల్లి పాత్ర పెరిగినా, సమాజం ఆ మార్పును అంగీకరించడంలో ఇబ్బంది పడుతుంది. ఇంకో కోణంలో చూస్తే, వలసల వల్ల సమాజంలో విలువలు కూడా మారుతున్నాయి. విదేశాల్లో నివసించే వ్యక్తులు అక్కడి సంస్కృతిని, జీవనశైలిని నేర్చుకుని తిరిగి తమ ఊరికి వస్తే, వారు కొత్త అలవాట్లు, కొత్త ఆలోచనలను తీసుకువస్తారు. ఇది ఒకవైపు పురోగతికి దారితీస్తున్నా, మరోవైపు స్థానిక సంప్రదాయాలు, ఆచారాలు క్రమంగా కోల్పోతున్నాయి. ఉదాహరణకు, కేరళలో గల్ఫ్ వలసల తర్వాత సామాజిక ఉత్సవాలు, వివాహ పద్ధతులు, వినియోగ ధోరణులు పూర్తిగా మారిపోయాయి. సంప్రదాయ విలువల కంటే ఆధునిక విలువలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం ఒక కొత్త తరహా సామాజిక సంస్కృతిని తీసుకువచ్చింది.

సామాజిక సంబంధాల పరంగా చూస్తే, వలసలు గ్రామాల్లో ఒక ప్రత్యేక విభజనకు దారితీస్తున్నాయి. విదేశాలకు వెళ్ళిన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతుండగా, వలస అవకాశాలు లేని కుటుంబాలు వెనుకబడిపోతున్నాయి. ఈ వ్యత్యాసం సమాజంలో ఒక కొత్త అసమానతను పెంచుతోంది. ఫలితంగా అసూయ, విభజన భావనలు పెరిగి సామాజిక ఐక్యతను దెబ్బతీస్తున్నాయి. వలసల వల్ల ఏర్పడిన ఈ కొత్త “గల్ఫ్ రిచ్” వర్గం మరియు “లోకల్ పూర్” వర్గం మధ్య మనస్పర్థలు కూడా పెరుగుతున్నాయి.మరో ముఖ్యమైన ప్రభావం మహిళల పాత్రలో కనిపిస్తుంది. కుటుంబంలోని పురుషుడు విదేశాలకు వెళ్ళిన తర్వాత, మహిళ ఇంటి వ్యవహారాలు, ఆర్థిక నిర్ణయాలు, పిల్లల పెంపకం అన్నింటినీ ఒంటరిగా నిర్వహించాల్సి వస్తుంది. ఇది ఒకవైపు మహిళ సాధికారతకు దోహదం చేస్తున్నా, మరోవైపు ఆమెపై భారం, ఒత్తిడి కూడా పెరుగుతోంది. గ్రామాల్లో “గల్ఫ్ భార్యలు” అని పిలవబడే మహిళల జీవితం సమాజంలోని ప్రత్యేక అధ్యయనంగా మారింది. వలసల మరో దుష్ప్రభావం సామాజిక వలయాలు, స్నేహాలు, బంధుత్వాల తగ్గుదల. ఒక గ్రామంలో చాలామంది యువకులు విదేశాలకు వెళ్ళిపోతే, అక్కడ పండుగలు, ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు బలహీనపడతాయి. వృద్ధులు, పిల్లలు మాత్రమే మిగిలి సమాజం అసంపూర్ణంగా మారుతుంది. గ్రామీణ సంస్కృతి క్రమంగా ఖాళీ అవుతుంది.ఇక, యువత వలసల వల్ల సమాజంలో “బ్రెయిన్ డ్రెయిన్” అనే పరిస్థితి తీవ్రంగా పెరుగుతోంది. ప్రతిభావంతులైన వైద్యులు, ఇంజినీర్లు, పరిశోధకులు విదేశాలకు వెళ్ళిపోవడంతో దేశానికి అవసరమైన మేధో వనరులు తగ్గిపోతున్నాయి. ఈ పరిస్థితి సమాజ అభివృద్ధికి ఒక పెద్ద అవరోధంగా మారుతోంది. వలసలు సమాజాన్ని అనేక రకాలుగా మలుస్తున్నాయి. అవి ఒకవైపు అభివృద్ధి, సౌకర్యాలు, కొత్త ఆలోచనల ప్రవాహాన్ని తెస్తున్నా, మరోవైపు కుటుంబ విఘటన, విలువల క్షీణత, అసమానతల పెరుగుదల, సంప్రదాయాల కోల్పోవడం వంటి సమస్యలకు కారణమవుతున్నాయి. కాబట్టి వలసల ప్రభావాన్ని ఒకే కోణంలో చూడలేము. ఇది ఒక క్లిష్టమైన సామాజిక ప్రక్రియ, దాని ప్రభావాలు తరతరాల పాటు కనిపించగలవు.

వలసల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై అత్యంత గాఢంగా ఉంటుంది. విదేశాలకు వెళ్ళిన భారతీయులు పంపే రిమిటెన్సులు దేశానికి ఒక గొప్ప ఆర్థిక ఆధారంగా మారాయి. అధికారిక గణాంకాల ప్రకారం, భారతదేశం ప్రపంచంలో అత్యధిక రిమిటెన్సులు అందుకుంటున్న దేశంగా చాలా సంవత్సరాలుగా మొదటి స్థానంలో ఉంది. ప్రతి సంవత్సరం గల్ఫ్ దేశాలు, అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా నుండి లక్షల కోట్ల రూపాయలు భారతదేశానికి వస్తున్నాయి. ఈ రిమిటెన్సులు అనేక కుటుంబాల జీవనాధారాన్ని నిలబెట్టడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేస్తున్నాయి. కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో రిమిటెన్సుల ఆధారంగా నడుస్తున్న ఆర్థిక వ్యవస్థ ఒక ప్రత్యేక నమూనాగా నిలిచింది.అయితే ఈ రిమిటెన్సులు దేశానికి లాభం చేకూరుస్తున్నప్పటికీ, వాటికి కొన్ని ప్రతికూల కోణాలు కూడా ఉన్నాయి. రిమిటెన్సులు సమాజంలో ఒకవైపు వినియోగ సంస్కృతిని పెంచుతున్నాయి. గ్రామాల్లో విదేశీ డబ్బుతో కొత్త ఇళ్ళు, కొత్త వాహనాలు, కొత్త వ్యాపారాలు ప్రారంభమవుతున్నాయి. కానీ ఈ వినియోగం ఉత్పాదక పెట్టుబడులుగా మారకపోవడం ఒక పెద్ద సమస్య. అనేక సందర్భాల్లో రిమిటెన్సులు సొమ్ము కేవలం విలాస వస్తువుల కోసం, ఆడంబరాలకు ఖర్చవుతున్నాయి. దీని వలన దీర్ఘకాలిక అభివృద్ధికి దోహదం కాకుండా తాత్కాలిక సౌకర్యాలకే పరిమితమవుతోంది.

వలసలమరో ఆర్థిక ప్రభావం “బ్రెయిన్ డ్రెయిన్” రూపంలో కనిపిస్తుం ది. ప్రతిభావంతులైన ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు, ఐటీ నిపుణులు విదేశాలకు వెళ్ళిపోవడం వల్ల దేశం తన అత్యుత్తమ మేధో వనరులను కోల్పోతోంది. అమెరికాలోని సిలికాన్ వ్యాలీ, యూరప్ పరిశోధనా సంస్థలు, గల్ఫ్ లోని వైద్య రంగం వంటి విభాగాల్లో వేలాది భారతీయులు కీలక స్థానాల్లో ఉన్నారు. వారి ప్రతిభ భారతదేశానికి అందకపోవడం ఒక ఆర్థిక నష్టంగా పరిగణించవచ్చు. అదే సమయంలో, ఈ ప్రతిభావంతులు అక్కడి దేశాలకు అపారమైన లాభాలను అందిస్తున్నారు. ఈ పరిస్థితి మన ఆర్థిక అభివృద్ధికి ఒక సవాలుగా మారింది.

అంతేకాకుండా, వలసల వల్ల దేశీయ కార్మిక మార్కెట్ పై కూడా ప్రభావం పడుతోంది. గల్ఫ్ వంటి ప్రాంతాలకు లక్షలాది మంది శ్రామికులు వెళ్ళిపోవడంతో, ఇక్కడ కొన్ని రంగాల్లో కార్మికుల కొరత ఏర్పడుతోంది. ముఖ్యంగా నిర్మాణ రంగం, గృహ సేవా రంగం, రవాణా రంగం వంటి విభాగాలు ఈ ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయి. మరోవైపు, వలస వెళ్ళిన వారు తిరిగి దేశానికి వచ్చేటప్పుడు కొత్త నైపుణ్యాలు, అనుభవాలు తెచ్చుకువస్తున్నారు. ఇది ఒకవైపు దేశీయ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ ఇలాంటి “రివర్స్ మైగ్రేషన్” చాలా తక్కువ శాతంలోనే జరుగుతోంది.

వలసలు పెట్టుబడుల ప్రవాహంపై కూడా ప్రభావం చూపుతున్నాయి. విదేశాల్లో స్థిరపడిన భారతీయులు కొంతమంది స్వస్థలంలో పెట్టుబడులు పెట్టినా, పెద్ద శాతం మంది పూర్తిగా అక్కడే స్థిరపడిపోతున్నారు. వారి ఆర్థిక వనరులు భారతదేశంలో కాకుండా వారు నివసిస్తున్న దేశంలో వినియోగమవుతున్నాయి. దీని వలన దేశం ఒక పెద్ద పెట్టుబడి అవకాశాన్ని కోల్పోతోంది.

ఇంకా ఒక ముఖ్యమైన ఆర్థిక కోణం గల్ఫ్ దేశాలపై ఆధారపడటంలో ఉంది. గల్ఫ్ లో పనిచేస్తున్న లక్షలాది భారతీయులు పంపే డబ్బు మన దేశానికి ఒక కీలక ఆర్థిక వనరుగా మారింది. కానీ గల్ఫ్ దేశాల ఆర్థిక పరిస్థితులు మారిపోతే, చమురు ధరలు పడిపోతే, వలస కార్మికులకు సంబంధించిన నిబంధనలు కఠినతరం అయితే భారతదేశం పై ప్రభావం తీవ్రంగా ఉంటుంది. గతంలో సౌదీ అరేబియా, కువైట్ దేశాల్లో అమలు చేసిన “నైజీరేషన్” విధానం కారణంగా వేలాది మంది భారతీయులు ఉద్యోగాలు కోల్పోయి తిరిగి రావలసి వచ్చింది. ఇలాంటి సందర్భాలు మన ఆర్థిక వ్యవస్థకు తాత్కాలిక షాకులు కలిగిస్తాయి.మొత్తానికి, వలసల ఆర్థిక ప్రభావం ద్వంద్వ స్వరూపం కలిగినది. ఒకవైపు రిమిటెన్సుల రూపంలో దేశానికి విస్తృత లాభం వస్తోంది. మరోవైపు ప్రతిభా వనరులు కోల్పోవడం, పెట్టుబడి అవకాశాలు తగ్గిపోవడం, కార్మిక శక్తి లోటు వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అందువల్ల వలసలను పూర్తిగా ప్రతికూలం గానీ, పూర్తిగా అనుకూలం గానీ చూడలేం. ఇది ఒక సమతుల్య ప్రక్రియ. దీనిని సమర్థంగా నిర్వహించడం, రిమిటెన్సులను ఉత్పాదక పెట్టుబడులుగా మలచడం, బ్రెయిన్ డ్రెయిన్ ను బ్రెయిన్ గేన్ గా మార్చడం వంటి చర్యలు తీసుకుంటే మాత్రమే వలసల ఆర్థిక ప్రభావాన్ని సానుకూలంగా మార్చగలం.

భారతదేశం నుండి జరుగుతున్న విస్తృత వలసలను పూర్తిగా ఆపడం సాధ్యం కాదు, ఎందుకంటే ఇది ఒక సహజ ప్రక్రియ. కానీ దీనిని సమతుల్యం చేయడం, దేశానికి నష్టంగా మారకుండా చూసుకోవడం మాత్రం అత్యంత అవసరం. దీని కోసం సమగ్ర నివారణ చర్యలు తీసుకోవాలి. మొదటగా, దేశీయ ఉపాధి అవకాశాలను పెంచడం అత్యవసరం. ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువత ఉద్యోగాల కోసం మార్కెట్ లోకి వస్తున్నారు. వారందరికీ సరిపడ అవకాశాలు కల్పించకపోతే, వారు విదేశాలకు వెళ్లక తప్పదు. కాబట్టి పరిశ్రమలు, సేవా రంగం, వ్యవసాయ ఆధారిత ఉపాధి, నూతన సాంకేతిక రంగాలు వంటి అన్ని విభాగాల్లో విస్తృతంగా ఉద్యోగాలు సృష్టించాలి.తదుపరి, విద్యా వ్యవస్థలో నాణ్యతను పెంచడం కూడా కీలకం. భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు గ్లోబల్ స్థాయికి చేరుకోవాలంటే మౌలిక వసతులు, నిధులు, నూతన విధానాలు అవసరం. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్ళే విద్యార్థులు ఇక్కడే తగిన అవకాశాలు పొందితే, దేశం మేధో వనరులను కాపాడుకోగలదు. అంతే కాకుండా, ఇప్పటికే విదేశాల్లో చదివిన విద్యార్థులను తిరిగి దేశానికి ఆకర్షించే విధంగా ప్రత్యేక పథకాలు రూపొందించాలి.

వలసలను నివారించడంలో సామాజిక భద్రతా పథకాలు కూడా ముఖ్యమైనవి. గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగ సంక్షోభం, నిరుద్యోగం, పేదరికం వలన ప్రజలు గల్ఫ్ వంటి ప్రాంతాలకు వెళ్ళుతున్నారు. ఈ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తే వలసల ఒత్తిడి తగ్గుతుంది. రైతులకు సరిపడ మద్దతు ధరలు, ఆధునిక పరికరాలు, మార్కెట్ సదుపాయాలు అందించాలి. చిన్న పరిశ్రమలు, గ్రామీణ స్టార్టప్ లకు ప్రోత్సాహం ఇవ్వాలి.ఇంకో ముఖ్యమైన చర్య రిమిటెన్సులను సమర్థవంతంగా వినియోగించడం. విదేశాల్లో పనిచేసే భారతీయులు పంపే డబ్బు ఉత్పాదక పెట్టుబడులుగా మారితే దేశానికి దీర్ఘకాల లాభం ఉంటుంది. ఇందుకోసం బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు ప్రత్యేక పథకాలు రూపొందించాలి. రిమిటెన్సులను గృహనిర్మాణం, వినియోగం మాత్రమే కాకుండా పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి రంగాల్లో వినియోగించేలా మార్గనిర్దేశం చేయాలి. వలస కార్మికుల హక్కులను రక్షించడం కూడా అత్యవసరం. గల్ఫ్ దేశాల్లో, ఆఫ్రికా వంటి ప్రాంతాల్లో భారతీయ కార్మికులు ఎన్నో కష్టాలు పడుతున్నారు. వారికి న్యాయమైన వేతనాలు, భద్రత, ఆరోగ్య సదుపాయాలు అందేలా భారత ప్రభుత్వం ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకోవాలి. అదే విధంగా, విదేశాలకు వెళ్లే కార్మికులకు ముందుగానే శిక్షణ, సమాచారం ఇవ్వడం అవసరం.బ్రెయిన్ డ్రెయిన్ ను బ్రెయిన్ గేన్ గా మలచడం అత్యవసరం. విదేశాల్లో స్థిరపడిన భారతీయులు తమ జ్ఞానం, పెట్టుబడులు, అనుభవాలను స్వదేశానికి అందించే విధంగా ప్రోత్సహించాలి. ఇందుకోసం ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు కలిసి ప్రత్యేక ప్రాజెక్టులు రూపొందించాలి.భారతదేశం నుండి జరుగుతున్న వలసలు ఒకవైపు ఆర్థిక లాభం తెస్తున్నా, మరో వైపు సామాజిక, రాజకీయ, మానసిక సవాళ్లను కూడా పెంచుతున్నాయి. తాజా ఐక్యరాజ్యసమితి నివేదికలో భారతదేశం మూడవ స్థానంలో ఉండటం ఒక హెచ్చ రిక. మన మానవ వనరులు దేశం వెలుపలకి పోతుండగా, మన భవిష్యత్తు శక్తి క్రమంగా వేరే దేశాలకు దారితీస్తోంది. వలసలను పూర్తిగా ఆపడం సాధ్యం కాకపోయినా, వాటిని సమతుల్యం చేయడం, దేశానికి నష్టమయ్యే కోణాలను తగ్గించడం మాత్రం మన బాధ్యత. ఉపాధి అవకాశాల పెంపు, విద్యా నాణ్యత మెరుగుదల, రిమిటెన్సుల సమర్థ వినియోగం, వలస కార్మికుల హక్కుల రక్షణ వంటి చర్యలు తీసుకుంటే మాత్రమే ఈ సమస్యను పరిష్కరించవచ్చు. వలసలు మన సమాజానికి, మన ఆర్థిక వ్యవస్థకు, మన జాతీయ ప్రయోజనాలకు లాభదాయకంగా మారాలంటే దీన్ని సమగ్ర విధానాలతో ముందుకు నడిపించాలి.

# ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి బహిరంగ లేఖ

మనది సెక్యులర్ దేశం .మతము, దేవుడు వ్యక్తిగతంగానే ఉంచుకొవాలి. ప్రభుత్వ పరంగా మతపరమైనవాటిని ప్రోస్తహింసరాదు .ప్రజాధనం అందుకోసం ఉపయోగించరాదు.ముఖ్యమంత్రి చంద్రబాబుగారు ఒక హైటెక్ ముఖ్యమంత్రిగా పెరుతెచ్చుకున్నారు.2001 లో ముఖ్యమంత్రిగాఉన్నపుడుజన్మభూమి కార్యక్రమాలలో మూఢ నమ్మకాల నిర్మూలనను చేరుస్తానన్నాడు . అపుడు మేము అభినందించాము. ఇపుడు మంచి పాలనా దక్షుడుగా దేశంలోనే పేరుతెచ్చుకుంటున్నారు .సంతోషం .అయితే ఒక మోసకారి అయిన సాయిబాబా శతజయంతిని ప్రభుత్వ పండగగా జరపాలని జివో నంబరు 862 ను తీసుకరావటం మీ ఇజ్జత్ ను తగ్గిస్తుంది.చిన్నచిన్న మ్యాజిక్కులను నేర్చుకుని , అవితన మహాత్యలుగా ప్రచారం గావించుకుని వేలకోట్లు సంపాదించిన సాయిబాబాను, మోసకారిని“ ది డ్రగ్స్ అండ్ మాజిక్ రెమెడీ ఆక్ట్ 1954 “ క్రింద అరెస్టు చెయ్యాలి. తన మహత్యలను మాముందు ప్రదర్శించమని డాక్టరు కోవూరు, అప్పటి బెంగళూరు యూనివర్శిటీ వైస్ చాన్సలర్ హె .నరసింహయ్యగారు 1975 లో పుట్టపర్తివెళ్ళగా , సాయి బాబా దొడ్డిదోవన బెంగళూరు పారిపోయాడు. అలాంటి మోసగాడు అయిన సాయిబాబా శతజయంతి ప్రభుత్వ పండగగా జరపడం చూసి జనం అశ్చర్యపోతున్నారు.ఆయనగారి అనైతిక చేష్టలు గురించి జనం మరచిపోలేదు. నటరత్న నందమూరి తారకరామరావు గారు తన సొంత సినిమా “ కోడలు దిద్దిన కాపురం “ లో సత్యనారయణ సాయిబాబా లాగా వేషంవేసుకుని సాయిబాబాను ఉతికి ఆరేశాడు.చీ రామరావు గారు పుట్టపర్తి అశ్రమం గడప తొక్కలేదు. నీలం సంజీవరెడ్డి కూడా పుట్టపర్తి అశ్రమం గడప తొక్కలేదు .మరి రామరావు గారిపాలనకు వారసుడిగా సాయిబాబా పండుగ ప్రభుత్వపరంగా ఎలా జరుపుతారు.?1993 జూన్ 6 న సాయిబాబా మందిరములో ఆరు హత్యలు జరిగినపుడు , భగవానుగా చెప్పుకునే సాయిబాబా భయపడి తలపులు వేసుకున్నాడు.అపుడు రామరావు ముఖ్యమంత్రిగా ఉన్నాడు . ముఖ్యమంత్రిగారు ఆహత్యలమీద విచారణ జరపమని ఆదేశిస్తే కొన్నిశక్తులు అడ్డుపడ్డాయి. అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఈహత్యలవెనుక ఒక మహిళ ఉన్నదని పేర్కొన్నాడు.1992 నవంబర్ 23 న హైదరబాద్ లో జరిగిన ఒక కార్యక్రంలో సాయిబాబా ప్రదాని పీవీ నరసింహారావు గారికి ఒక చైన్ గాలిలోనుండి తీసి ఇచ్చాడు. ఆచైను సాయిబాబాకు అయన శిష్యుడు ఇవ్వటం , దాన్ని సాయిబాబా తీసుకొని పీవీ నరసింహారావు గారికి ఇవ్వటం మొత్తం ఒక కెమెరాలో చిక్కింది. ఫొటోలతో సహా దక్కన్ క్రానికల్ పేపర్ లో ఈవార్త మొదటిపేజీలో వచ్చింది . ఆ వీడియో మేము , ఇతరసంఘాలవారు కొన్ని వందల సభల్లో ప్రేక్షకులకు చూపించాము .సాయబాబా మోసాలు ప్రజలకు తెలిసిపోయింది.
అజనం ఉన్నారు .పోలా ! మరి అలాంటి వ్యక్తి శతజయంతి ప్రభుత్వపండుగగా జరపటం రాష్ట్రప్రజలను అవమానపరచటమే !జివో నంబరు 862 ను రద్దుపరచండి.


సొర్నెవెంకటసుబ్బయ్య .
9290617819


**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి**

**మెయిల్ : suryaeditpage@gmail.com**


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ప్రతి 10 మందిలో 8 మంది, తల్లిదండ్రుల సంరక్షణకు సహాయం కావాలంటున్నారు

జెన్ ఎస్ లైఫ్ సంస్థ తాజాగా విడుదల చేసిన సర్వేలో, వృద్ధుల ఆరోగ్యం, ఒంటరితనం, భద్రత వంటి అంశాలపై భారతీయుల ఆందోళనలు వెల్లడయ్యాయి. 1,000 మందికి పైగా పాల్గొన్న ఈ సర్వేలో 72% మంది తల్లిదండ్రుల ఆరోగ్యం పట్ల అత్యధికంగా ఆందోళన వ్యక్తం చేశారు, అలాగే 68% మంది ఒంటరితనాన్ని ప్రధాన సమస్యగా పేర్కొన్నారు. 62% మంది వృద్ధులు స్వతంత్రంగా వేర్వేరు నగరాల్లో లేదా విదేశాల్లో నివసిస్తున్నారు. కేవలం 2% మాత్రమే వృద్ధాశ్రమాల్లో ఉన్నారు. ఈ దూరత వల్ల 54% మంది ప్రతిరోజూ తల్లిదండ్రుల గురించి ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు.
మానసికమే కాకుండా ఆర్థిక భారం కూడా పిల్లలపై ఉంది. 46% మంది తరచూ ఆర్థిక సహాయం చేస్తుండగా, 26% మంది సందర్భానుసారంగా సహాయం చేస్తారు. అయినప్పటికీ, 57% మంది తాము తగినంత చేయలేకపోతున్నామన్న పశ్చాత్తాపంతో ఉన్నారు. సర్వేలో పాల్గొన్న 80% మంది తగిన ధరలో, నమ్మకమైన సేవలు అందిస్తే తల్లిదండ్రుల సంరక్షణకు ప్రొఫెషనల్ కేర్ సేవలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇది కుటుంబాల ప్రేమను తక్కువగా చూపించేదిగా కాకుండా, మరింత మెరుగ్గా చూపించగలిగే తపనగా మారింది.
జెన్ ఎస్ లైఫ్ సంస్థ, వృద్ధుల కోసం ఆరోగ్యం, భద్రత, మానసిక ఉల్లాసం, మిత్రత వంటి అంశాలను కలిపిన సేవలను అందిస్తూ, కుటుంబాలకు ఆందోళన నుండి ఉపశమనం కలిగించే ప్రయత్నం చేస్తోంది.
"జెన్ ఎస్ లైఫ్ సిల్వర్ ప్లాన్" వార్షికంగా ₹990, "గోల్డ్ ప్లాన్" ₹4,900 ధరకు అందుబాటులో ఉన్నాయి. ఈ అధ్యయనం, తల్లిదండ్రుల సంరక్షణ ప్రేమతో కూడిన బాధ్యతగా మారిపోతున్నదని స్పష్టం చేస్తోంది.

GEN S Life

## క్రెడిట్ కార్డు వినియోగదారులకు నూతన అనుభవం అందించిన క్రెడ్

IndusInd Bank


క్రెడ్ సంస్థ ఇండస్ఇండ్ బ్యాంక్‌తో కలిసి కొత్త క్రెడిట్ కార్డు ప్రోగ్రాం ప్రారంభించింది. ఈ క్రెడిట్ కార్డు రూపే నెట్‌వర్క్ ఆధారంగా రూపొందించబడింది. ఈ కార్డు ద్వారా వినియోగదారులు అన్ని ఈ-కామర్స్ ఖర్చులపై 5% రివార్డులు పొందుతారు. ఆఫ్‌లైన్ ఖర్చులపై 1% రివార్డులు లభిస్తాయి. సంపాదించిన పాయింట్లను క్రెడ్ పేస్, క్రెడ్ స్టోర్, ఫ్లైట్స్, హోటల్స్ వంటి అనేక చోట్ల రిడీమ్ చేసుకోవచ్చు. ప్రతి పాయింట్ విలువ 1 రూపాయికి సమానం. కార్డు జాయిన్ అయ్యేందుకు ఎలాంటి ఫీజు అవసరం లేదుబి 2 నిమిషాల్లో అప్లై చేయొచ్చు. ఈ క్రెడిట్ కార్డు ముఖ్యంగా డిజిటల్ వాడకంలో ముందున్న వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. పాయింట్లను గడిపేందుకు, వాడేందుకు ఎలాంటి పరిమితులు లేకుండా సరళమైన అనుభవం అందించడమే లక్ష్యం. క్రెడ్, ఇండస్ఇండ్ బ్యాంక్, రూపే సంస్థలు ఈ భాగస్వామ్యంతో వినియోగదారులకు విశిష్టమైన, ఆధునిక జీవనశైలి లభించేలా చేస్తున్నాయి.

## డిప్లోస్ మ్యాక్స్+ విడుదల చేసిన న్యూమెరస్ మోటార్స్



న్యూమెరస్ మోటార్స్ తన విస్తృత వినియోగాల కోసం రూపొందించిన మల్టీపర్పస్ ఈ-స్కూటర్ డిప్లోస్ మ్యాక్స్‌కి అప్‌గ్రేడ్ అయిన డిప్లోస్ మ్యాక్స్ంను బెంగళూరులో ప్రారంభించింది. ఇది భారత్‌లో 1.4 కోట్ల కిలోమీటర్లకు పైగా ప్రయోగాత్మక రీతిలో పరీక్షించిన మొట్టమొదటి ఈవీ, దీని కొత్త లక్షణాలు అంటే 156 కిలోమీటర్ల రేంజ్ (ఐడిసి), 70 కి.మీ. వేగం, 4.0 కిలోవాట్ డ్యుయల్ లిక్విడ్ ఇమర్షన్ బ్యాటరీ, కొత్త డిజైన్, మూడువిధాల రంగులు బ్లేజ్ రెడ్, పియానో బ్లాక్, వోల్ట్ బ్లూ ఉన్నాయి. హైదరాబాద్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 1,15,103.
డిప్లోస్ మ్యాక్స్ం పనితీరు, భద్రత, విశ్వసనీయత, దీర్ఘకాలిక వ్యవధిపై దృష్టి పెట్టి రూపొందించబడింది. డ్యుయల్ డిస్క్ బ్రేక్స్, ఎల్ఈడీ లైట్లు, చోరీ అలర్ట్స్, జియో ఫెన్సింగ్, ట్రాకింగ్ వంటి స్మార్ట్ ఫీచర్లు ఉండగా, బలమైన చాసిస్, వెడల్పైన టైర్లు దీర్ఘకాలిక స్థిరత్వం కోసం ఉన్నాయి. కంపెనీ ఇప్పటికే 14 నగరాల్లో సేవలందిస్తూ, 2026-27 నాటికి 50 నగరాల్లో 100 డీలర్లు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉంది.

## ఇంజినీర్ డే సందర్భంగా డీప్‌టెక్‌తో నీటి సమస్యలకు పరిష్కార పిలుపు



హైదరాబాద్‌లో 2025 సెప్టెంబర్ 15న ఇంజినీర్స్ డే సందర్భంగా, రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ వై.ఆర్. నాగరాజా దేశంలోని ఇంజినీర్ల కృషిని స్మరించుకుంటూ, నీటి వ్యర్థ ప్రాసెసింగ్ మరియు నీటి నష్టం నివారణలో డీప్ టెక్నాలజీ పాత్రపై దృష్టి సారించారు. దేశంలో ప్రతి రోజూ 72,368 మిలియన్ లీటర్లు మురుగునీరు ఉత్పత్తి అవుతున్నా, అందులో కేవలం 28% మాత్రమే శుద్ధి చేయబడుతోంది. అదే విధంగా, పలు నగరాల్లో 40-50% త్రాగునీరు లీక్, దొంగతనం, తప్పు మీటరింగ్, లెక్కలో లేని కనెక్షన్ల ద్వారా నష్టమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో, ఇంజినీరింగ్‌లో ఉత్తమతను సాధించాలంటే సాంకేతికత, సమన్వయం, ప్రభావం వంటి అంశాల్లో ముందుండాల్సిన అవసరం ఉందన్నారు. స్మార్ట్ ఎస్టిపిలు ద్వారా మురుగునీరు మాత్రమే కాకుండా వనరులను తిరిగి పొందాల్సి ఉందిబి స్మార్ట్ వాటర్ గ్రిడ్‌లు లీకేజీలను రియల్ టైమ్‌లో గుర్తించాలిబి పరిశ్రమల అభివృద్ధిలో సర్క్యులర్ వాటర్ సిస్టమ్‌లు, రీన్యూవబుల్ ఎనర్జీ వినియోగం ఉండాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, ఇంజినీర్లు కలిసి ప్రతి నీటి లీటర్ని శుద్ధి చేయడం, ప్రతి నెట్‌వర్క్‌ను సమర్థవంతంగా నిర్వహించడం, ప్రతి పార్క్‌లో స్థిరతను ఒదిగించడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఇది నిజమైన టెకేడీకు దారితీసే మార్గమని ఆయన పేర్కొన్నారు.

## భారతలో అతిపెద్ద డబ్ల్యూఎల్ఏఓ సంస్థ పేసిస్ ను ప్రారంభం

PAYSYS

భారతదేశపు అతిపెద్ద వైట్ లేబుల్ ఏటిఎం ఆపరేటర్ అయిన ఇండియా1 పేమెంట్స్, డిజిటల్ పేమెంట్ పరిష్కారాల కోసం తన కొత్త సాంకేతిక విభాగం పేసిస్ పేమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ప్రారంభించింది. మూడు సంవత్సరాలుగా అభివృద్ధి చెందిన ఇంటర్నల్ స్విచింగ్ సేవ ఆధారంగా రూపొందిన పేసిస్ ఇప్పటికే 1.5 బిలియన్ లావాదేవీలు నిర్వహించగా, రోజుకు 2.5 మిలియన్ ట్రాన్సాక్షన్లు నిర్వహించే సామర్థ్యం కలిగి ఉంది. ఇది చిన్న, మధ్యతరహా, సహకార మరియు గ్రామీణ బ్యాంకులకు ఆధునిక సాంకేతిక వేదికలను అందించాలనే ఉద్దేశంతో రూపొందించబడింది. ఇండియా1 ప్రస్తుతం 340 జిల్లాలు, 2,500 తాలూకాలలో విస్తరించి ఉంది, గత ఐదేళ్లలో దేశంలో ఏటిఎం విస్తరణలో 52% వాటా సాధించింది. ఈ స్థిర బలాన్ని ఆధారంగా చేసుకుని, సంస్థ ఇప్పుడు సాంకేతికతను ముందుకు తీసుకెళ్లే దిశగా పేసిస్‌ను ఏర్పాటు చేసింది. కొత్తగా నియమితమైన నాయకత్వంలో కుమార కృష్ణన్ ఇండియా1 యొక్క ఎటిఎం మరియు రిటైల్ వ్యాపారానికి నాయకత్వం వహించగా, రాజీవ్ దేశాయ్ పేసిస్‌కు సీఈఓగా నియమితులయ్యారు. సంస్థ లక్ష్యం మరో ఐదేళ్లలో కనీసం 200 బ్యాంకులకు సేవలు అందించడం.

## వివో వై31 సిరీస్ విడుదల నమ్మకానికి నూతన నిర్వచనం




వివో కంపెనీ భారత మార్కెట్లోకి కొత్తగా వై31 మరియు వై31 ప్రో స్మార్ట్‌ఫోన్లను విడుదల చేసింది. ఈ ఫోన్లు అధునాతన ఫీచర్లు, శక్తివంతమైన ప్రాసెసర్లు, మరియు అత్యుత్తమ నాణ్యతతో రూపొందించబడి ం శక్తివంతమైన 6500ఎమ్ఏహెచ్ బ్యాటరీ, 44డబ్ల్యూ ఫాస్ట్ ఛార్జింగ్, ఐపీ68/ఐపీ69 నీటి ధూళి నిరోధకత, మరియు 4 కె వీడియో రికార్డింగ్ వంటి లక్షణాలను కలిగి ఉన్నాయి. వై31లో స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 2 చిప్‌సెట్ ఉండగా, వై31 ప్రోలో మీడియాటెక్ డైమెన్సిటీ 7300 5జి ప్రాసెసర్ ఉండి గేమింగ్, మల్టీటాస్కింగ్ కోసం ప్రత్యేకంగా డిజైన్ చేయబడింది. వివో వై31 సిరీస్ రూపం, బలమైన నిర్మాణం, సాంకేతికతలను సమ్మిళితం చేస్తూ వినియోగదారుల డైనమిక్ జీవితానికి సరిపోయేలా రూపొందించబడింది. స్టైల్‌తో పాటు మిలిటరీ-గ్రేడ్ డ్యురబిలిటీ, ధ్వని నాణ్యత కోసం డ్యూయల్ స్టీరియో స్పీకర్లు, తక్కువ వెలుతురు ప్రభావాన్ని తగ్గించే టువ్ రీన్‌ల్యాండ్ సర్టిఫైడ్ డిస్‌ప్లే, మరియు ఏఐ ఆధారిత ఫోటో టూల్స్ ఉండి ఇది ఎంటర్టైన్మెంట్, పనితీరు, ఫోటోగ్రఫీ ం అన్నింటిల్లోనూ ముందంజలో ఉంది. ధరలు ₹14,999 నుంచి ప్రారంభమవుతాయి మరియు వివిధ బ్యాంక్ ఆఫర్లతో ఈ ఫోన్లు ఫ్లిప్‌కార్ట్, వివో ఇండియా ఈ-స్టోర్, మరియు రిటైల్ స్టోర్లలో లభ్యమవుతున్నాయి.

## ఒప్పో ఎఫ్31 సిరీస్: బలమైన నిర్మాణం, శక్తివంతమైన ప్రదర్శన




ఒప్పో భారతదేశంలో కొత్తగా విడుదల చేసిన ఎఫ్31 5జి సిరీస్ మూడు మోడళ్లలోఎఫ్31, ఎఫ్31 ప్రో, ఎఫ్31 ప్రోయిలభ్యమవుతుంది. ఇవి గట్టి నిర్మాణం, మూడింటికి ఐపీ66, 68, 69 సర్టిఫికేషన్లు, అధిక ఉష్ణంలోనూ పనితీరు క్షీణించకుండా ఉంచే వాపర్ చాంబర్, 7000 ఎంఏహెచ్ బ్యాటరీ, 80వాట్ సూపర్‌వూక్ ఛార్జింగ్‌తో రూపొందించబడ్డాయి. భారతదేశంలోని వేడి, రద్దీ, వర్షాల వంటి గడ్డి పరిస్థితుల్లోనూ వ్యవసాయదారులు, డెలివరీ పార్ట్నర్లు, యువ ఉద్యోగులు నిర్భాతం వినియోగించగలిగేలా తయారు చేశారు. ఈ ఫోన్‌లలో ఉన్న డ్యూయల్ ఇంజిన్ సాఫ్ట్‌వేర్ వ్యవస్థ ఆరు సంవత్సరాల పాటు సాఫ్ట్‌వేర్ ల్యాగ్ లేకుండా పని చేయగలదని ఒప్పో వాదిస్తోంది. ఏఐ ఫీచర్లు కలిగిన కెమెరాలు, 4కె వీడియో, అండర్ వాటర్ ఫోటోగ్రఫీ, ఏఐ వాయిస్ స్క్రైబ్, కాల్ ట్రాన్స్‌లేషన్, జెమినై ఆధారిత డాక్యుమెంట్ ఎడిటింగ్ వంటి ప్రయోజనాలు కలవు. కనెక్టివిటీ కోసం హంటర్ యాంటెన్నా 2.0, నెట్‌వర్క్ బూస్ట్ చిప్ ఉండటం వల్ల ట్రాఫిక్‌లోనూ లేదా తడిగా ఉన్న చేతులతోనూ ఫోన్ నిరంతరం పనిచేస్తుంది. ధరలు ₹22,999 నుండి ₹34,999 మధ్య ఉండగా, బ్యాంక్ డిస్కౌంట్‌లు, ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, ఉచిత స్క్రీన్ రిపేర్ వంటి ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

# మదుపర్ల అప్రమత్తత.. వరుస లాభాలకు బ్రేక్



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో పాటు మన మార్కెట్ సూచీలూ నష్టాలు చవిచూశాయి. దీంతో సెన్సెక్స్ ఐదు రోజుల వరుస లాభాల తర్వాత నష్టపోయింది. ముఖ్యంగా వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ నిర్ణయం నిర్ణయం వేళ (16, 17 తేదీల్లో) మదుపర్లు అప్రమత్తత పాటిస్తుండడం, మార్కెట్లను ఉత్సాహపరిచే అంశాలేవీ లేకపోవడంతో సూచీలు డీలా పడ్డాయి. ఈసారి ఫెడ్ 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందన్న అంచనాలతో ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్ సూచీలు రాణించడం గమనార్హం.
సెన్సెక్స్ ఉదయం 81,925.51 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,904.70) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా లాభనష్టాల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 118.96 పాయింట్ల నష్టంతో 81,785.74 వద్ద ముగిసింది. నిఫ్టీ 44.80 పాయింట్ల నష్టంతో 25,069.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.20గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, టైటాన్, సన్‌ఫార్మా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, ఎటెర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67.12 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,645 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# భారత సైనికుల కోసం ఉద్యోగావకాశాలు కల్పించనున్న అమెజాన్

### సైనిక కుటుంబాల భవిష్యత్తుకు అమెజాన్-ఎడబ్ల్యూపీఓ ఒప్పందం




అమెజాన్ ఇండియా, భారత సైన్యానికి చెందిన ఆర్మీ వెల్ఫేర్ ప్లేస్‌మెంట్ ఆర్గనైజేషన్ తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా మాజీ సైనికులు, వారి భార్యలు, యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల భార్యలకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. అమెజాన్ భారతదేశంలోని తన విభిన్న విభాగాల్లో వీరి కోసం ప్రత్యేకంగా ఉద్యోగాలు ప్రకటించనుంది. అలాగే, వెబినార్లు, వర్క్‌షాపులు ద్వారా ఉద్యోగార్హతలు, ఎంపిక విధానాలపై అవగాహన కల్పించనుంది. ఈ భాగస్వామ్యం ద్వారా భారత సైనికుల శక్తి, నైపుణ్యం, క్రమశిక్షణ వంటి విలువలను గుర్తిస్తూ, వాటిని కార్పొరేట్ రంగానికి అనుసంధానించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే వేలాది మంది సైనికులను ఉద్యోగంలోకి తీసుకున్న అమెజాన్, ఈ అవకాశాలను మరింత విస్తరిస్తోంది. 'వారియర్స్ అట్ అమెజాన్' వంటి మెంటారింగ్ నెట్‌వర్క్‌లు, ఇంటర్వ్యూ సిద్ధతా సహాయంతో వారు తమ కెరీర్‌ను సుస్థిరంగా నిర్మించుకునేలా చేస్తోంది. ఈ ఒప్పందం దశలవారీగా భారతదేశంలోని మహిళలు, వికలాంగులు, ఎల్‌జిబిటికియాం, మరియు సైనిక కుటుంబాల సభ్యులకు నూతన అవకాశాలను తెరిచే మార్గంగా నిలవనుంది.

# డాబర్ రెడ్ పేస్ట్‌కు ఐడిఎ నుండి అత్యుత్తమ విశ్వాసం అవార్డు




ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడిఎ) %-% ఆగ్రా నిర్వహించిన ఇటీవల జరిగిన నోటి ఆరోగ్య సెమినార్‌లో, డాబర్ రెడ్ పేస్ట్‌కు "డెంటిస్ట్ మోస్ట్ ట్రస్టెడ్ ఓరల్ కేర్ బ్రాండ్" అవార్డు లభించింది. దేశవ్యాప్తంగా 300 మందికి పైగా దంతవైద్యులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో నోటి పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, మరియు సహజ పదార్థాల పాత్రపై చర్చలు జరిగాయి. ఈ గుర్తింపు ద్వారా, డాబర్ బ్రాండ్ దాని నాణ్యత, విశ్వసనీయత మరియు ఆయుర్వేద ఆధారిత పరిష్కారాల పట్ల ఉన్న నిబద్ధతను తిరిగి రుజువు చేసుకుంది. డాబర్ రెడ్ పేస్ట్ లో లవంగం, పుదీనా, షుంఠి, కర్పూరం మరియు తోమర్ వంటి 13 ఆయుర్వేద మూలికల మిశ్రమం ఉంటుంది. ఇవి 10 ప్రధాన దంత సమస్యలకు సమగ్ర రక్షణను అందిస్తాయి. ఆధునిక శాస్త్రంతో కలిపిన ఈ ఆయుర్వేద ఫార్ములా, క్లినికల్‌గా ఫలితాలను చూపించడంతో, దంత నిపుణులు దీనిపై నమ్మకాన్ని కలిగి ఉండడం విశేషం. డాబర్ రెడ్ పేస్ట్ దాని మూలాలను పటిష్టంగా కొనసాగిస్తూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఆవిష్కరణలో ముందుంటుంది. ఈ అవార్డు పొందడం పట్ల డాబర్ ఓరల్ కేర్ విభాగం మార్కెటింగ్ హెడ్ శ్రీ ప్రశాంత్ అగర్వాల్ హర్షం వ్యక్తం చేశారు. "దంత వైద్యుల నమ్మకాన్ని పొందడం మాకు గౌరవంగా ఉంది" అని ఆయన తెలిపారు. భారతదేశంలో నోటి ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా, డాబర్ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ఈ అవార్డు ద్వారా డాబర్ రెడ్ పేస్ట్ నోటి సంరక్షణ రంగంలో అగ్రస్థానాన్ని స్థిరపరచుకుంది.

# హైదరాబాద్‌లో పిఎంఐ సౌత్ ఆసియా సైక్లోథాన్ ద్వారా స్థిరతకు మద్దతు



ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (పిఎంఐ) సౌత్ ఆసియా శాఖ, "వన్ రైడ్ - వన్ పిఎంఐ కమ్యూనిటీ" పేరుతో హైదరాబాద్‌లో తొలి సైక్లోథాన్‌ను నిర్వహించింది. ఈ ఈవెంట్ భారతదేశం లోని తొలి సౌరపటాలపై నిర్మించిన సైక్లింగ్ ట్రాక్‌పై జరిగింది. దేశవ్యాప్తంగా 11 పిఎంఐ ఛాప్టర్ల ప్రాజెక్ట్ ప్రొఫెషనల్స్ ఈ కార్యక్రమంలో భాగమవుతూ సమిష్టి సహకారంతో పర్యావరణ పరిరక్షణకు తమ అంకితభావాన్ని చాటారు.
ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా ఉదయం 5:30కు ప్రారంభమైన 2 కి.మీ సైక్లింగ్ రైడ్‌లో పాల్గొన్నారు. అనంతరం ఫారెస్ట్ ట్రెక్ పార్క్‌లో వృక్షార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాచరణ ద్వారా పిఎంఐ యొక్క స్థిరమైన అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధత, సమాజంతో అనుబంధం, మరియు పర్యావరణం పట్ల ఉన్న బాధ్యతను స్పష్టంగా చూపించింది. పిఎంఐ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ గోయల్ మాట్లాడుతూ, "ఈవెంటు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సామర్థ్యాన్ని స్థిరమైన అభివృద్ధికి మలచే దిశగా ఒక సంకేతం. ప్రతి ప్రాజెక్ట్ పర్యావరణానికి సానుకూల మార్పును తీసుకురావాలి. యు.ఎన్ స్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా పిఎంఐ కమ్యూనిటీని గ్రీన్ స్కిల్స్‌తో శక్తివంతం చేస్తున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమం పిఎంఐ యొక్క స్థిరతపై దృష్టిని, ప్రొఫెషనల్స్‌కి గ్రీన్ లీడర్షిప్‌లో మార్గనిర్దేశనం చేస్తూ, భవిష్యత్ తరాల కోసం దృఢమైన ప్రగతిని సాధించే లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తుంది.

# ఇంజనీర్లు ఎఐ ప్రభావంతో నైపుణ్యాల్లో మార్పు కోరుతున్నారు



గ్రేట్ లెర్నింగ్ నిర్వహించిన తాజా సర్వేలో, 67% మంది భారతీయ ఇంజనీర్లు తమ పనితీరు కృత్రిమ మేధస్సు వల్ల ప్రభావితమవుతోందని చెప్పారు. ఈ సర్వే ఇంజనీర్స్ డే సందర్భంగా ప్రచురించబడింది. 85% ఇంజనీర్లు 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో నైపుణ్యాలను పెంచుకోవాలని భావిస్తున్నారు, ముఖ్యంగా ఎఐ, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో. జనరేటివ్ ఎఐ, ఏజెంటిక్ ఎఐ, పైథాన్, ఎన్ఎల్పీ లాంటి నైపుణ్యాలపై అధిక డిమాండ్ ఉంది. ఎక్కువ మంది ఇంజనీర్లు తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లడం, వేతన వృద్ధి, ప్రమోషన్లు, మరియు నైపుణ్యాల పాతబడటాన్ని నివారించడానికే ఈ నిర్ణయం తీసుకుంటున్నారు. ఇంజనీర్లలో 66% మంది శీఘ్ర కాలిక కోర్సులకే మొగ్గు చూపుతున్నారు, అంటే 6 నెలల లోపు పూర్తయ్యే కోర్సులను ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ కోర్సులు భారతీయ మరియు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల నుండి సర్టిఫికేట్ రూపంలో ఉండడం వల్ల, వారిని వేగంగా ఉద్యోగ- సిద్ధులుగా తయారుచేస్తున్నాయి. ఇదే సమయంలో 85% ఇంజనీర్లు ఉద్యోగ మార్పును పరిశీలిస్తున్నట్లు సర్వే వెల్లడించింది. వారి ప్రధాన ఆందోళనలు: వర్క్-లైఫ్ బ్యాలెన్స్ (33%), ఉద్యోగ భద్రత (18%) మరియు కెరీర్ స్థిరత (14%).
గ్రేట్ లెర్నింగ్ సహ వ్యవస్థాపకుడు హరి కృష్ణన్ నాయర్ పేర్కొన్నట్టు, ఇంజనీరు అనే పదం అర్థం ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. ఎఐ, డేటా, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో నైపుణ్యాలను కలిగి ఉండటం వలన, భారతదేశాన్ని డీప్ టెక్ దిశగా నడిపించగల సామర్థ్యం ఇంజనీర్ల వద్ద ఉంది. ఈ సర్వే ఇండియా యొక్క టెక్నాలజీ ఆధారిత భవిష్యత్తులో ఇంజనీర్ల పాత్ర ఎంత కీలకమో స్పష్టంగా చూపుతోంది.

# ఐ4సీ, అమెజాన్ జాతీయ స్థాయిలో ఆన్‌లైన్ మోసాలపై ప్రచారం

Indian Cyber Crime Coordination Centre · Working Together With Vigour
amazon

మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్‌కి చెందిన ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) మరియు అమెజాన్ ఇండియా కలిసి, చస్కామ్‌స్మార్ట్ ఇండియా అనే జాతీయ స్థాయి అవగాహన ప్రచారాన్ని ప్రారంభించాయి. ఈ ప్రచారం ముఖ్యంగా పండుగ కాలంలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, స్కాముల నుంచి వినియోగదారులను కాపాడడం లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామీణ స్థాయిలో స్కామ్ లిటరసీను చేర్చేలా, అర్థవంతమైన సమాచారం మరియు సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత జాగ్రత్తల ద్వారా వినియోగదారులకు అవగాహన కల్పించనుంది. ఈ ప్రచారం కింద, సోషల్ మీడియా పోస్ట్‌లు, డిజిటల్ ప్రకటనలు, అమెజాన్ పార్సిల్‌లలో విద్యా ఫ్లైయర్లు, 'స్కామ్ ఫ్రీ సెప్టెంబర్' పేరిట ప్రతి వారం భాషలవారీగా జాగ్రత్తల టిప్స్, అలాగే ఏఐ ఆధారిత స్కామ్ నిరోధక పరిష్కారాల కోసం జాతీయ హ్యాకథాన్ వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రథమ సారి ఇంటర్నెట్ వినియోగదారులు, వృద్ధులు వంటి గుణపాఠంగా మోసపోవచ్చు కాబట్టి వారిని లక్ష్యంగా తీసుకొని ఈ ప్రచారాన్ని విస్తరించనున్నారు. అమెజాన్ ఇండియా లీగల్ విభాగం ఉపాధ్యక్షుడు రాకేష్ బక్షీ పేర్కొన్నట్లుగా, బ్రాండ్ పేరును స్కామర్లు దుర్వినియోగం చేయడం కేవలం వ్యాపారాలకే కాదు %-% డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై వినియోగదారుల నమ్మకాన్నే దెబ్బతీస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, వినియోగదారులు మోసాల్ని గుర్తించడం, నివారించడం, నివేదించడం పై అవగాహన పెరిగేలా చేయాలన్నది లక్ష్యం. భారతదేశం డిజిటల్ భవిష్యత్తు వైపు వేగంగా పరుగులు తీయడానికి, సురక్షితమైన ఆన్‌లైన్ వాణిజ్యం అత్యవసరం అన్నదాన్ని ఈ ప్రచారం మరింత బలంగా చూపుతోంది.

# హ్యుందాయ్ ₹56 కోట్ల ఖర్చుతో మహారాష్ట్రలో సేవా



హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ మహారాష్ట్రలో ₹56 కోట్ల సామాజిక సేవా కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవిస్ లాంఛనంగా ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ, రోడ్డు భద్రత, ఆరోగ్య సంరక్షణ మరియు గ్రామీణాభివృద్ధికి తోడ్పడేలా ఈ కార్యక్రమాలు రూపొందించబడ్డాయి. ఈ కార్యక్రమాలలో ప్రధానంగా పుణెలోని డాంగే చౌక్ ప్రాంతంలో ఐఓనిక్ ఫారెస్ట్ అనే పథకాన్ని అమలు చేయనున్నారు. మియావాకి పద్ధతిలో 90.5 ఎకరాల ప్రాంతంలో 10 లక్షల ప్యాదపాలను నాటేందుకు ₹32 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇది రాష్ట్రంలోని అతిపెద్ద అరణ్య ప్రాంతాలలో ఒకటిగా మారనుంది. రోడ్డు భద్రతను మెరుగుపరచడం కోసం నాగ్‌పూర్ మరియు పుణేలో ట్రాఫిక్ ఇంజినీరింగ్ సెంటర్ మరియు ఆర్గనైజేషన్ డెవలప్మెంట్ సెంటర్‌లను నెలకొల్పనున్నారు. 'ఈజీ రోడ్స్ ఇనిషియేటివ్' క్రింద ₹4 కోట్లు వెచ్చించనున్నారు. నాగ్‌పూర్ ట్రాఫిక్ పోలీస్ వారి 'మై రోడ్, మై ఫ్రెండ్' కార్యక్రమానికి ఇది మద్దతు ఇస్తుంది. ఇతర కార్యక్రమాలలో ఆదికార్ కనెక్ట్, స్పర్ష్ సంజీవని టెలిమెడిసిన్ క్లినిక్స్, హోప్ ఫర్ క్యాన్సర్, ఆటల అభివృద్ధికి స్పోర్ట్స్ ల్యాబ్, కళలకు ప్రోత్సాహంగా ఆర్ట్ ఫర్ హోప్, డ్రైవర్ శిక్షణ వంటి ఎన్నో పథకాలు ఉన్నాయి. ఇవన్నీ సమాజానికి మేలు చేసే లక్ష్యంతో రూపొందించబడ్డాయి. నాసిక్ మరియు తలేగావ్‌లలో ప్రకటించిన అధికార్ కనెక్ట్ కార్యక్రమం గ్రామీణ సమాజాలలో డిజిటల్ మరియు ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహిస్తూ డాక్యుమెంటేషన్ మరియు అప్లికేషన్ ప్రక్రియలలో సహాయం ద్వారా ప్రజా సంక్షేమ యాక్సెస్‌లో అంతరాలను తగ్గిస్తుంది.

## ధ్యాన్ ఫౌండేషన్ గోవంశ రక్షణకు శ్రేయోభిలాషిగా నిలుస్తోంది



తెలంగాణలో గత మూడునెలలలో సుమారు 800 గోవులను అక్రమ రవాణా మరియు వధ నుంచి రక్షించిన తెలంగాణ పోలీస్ వారు, వాటిని యాదాద్రి భువనగిరి జిల్లా చల్లూరు గ్రామంలో ఉన్న ధ్యాన్ ఫౌండేషన్ గోశాలలో శాశ్వత సురక్షిత ఆశ్రయం కల్పించారు. ఈ పశువులు చాలా దయనీయ పరిస్థితుల నుండి వచ్చాయిఅమానకరమైన రవాణా, విద్యుత్ షాక్‌లు, లాఠీలతో కొట్టడం, తిండి నీరు లేకుండా ఉంచడం వంటి అమానుష చిత్రహింసలు/ తట్టుకోలేని వేధింపులకు గురయ్యాయి. పిల్ల దూడలు వారి తల్లుల ముందే వధించడం వంటి సంఘటనలు ఈ గోవులను తీవ్ర మానసిక ఒత్తిడిలోకి నెట్టాయి. ఈ అక్రమ గోవధ వ్యాపారం వేల కోట్ల నల్లధనాన్ని సృష్టిస్తూ ఆయుధాల అక్రమ రవాణా, నకిలీ నోట్ల వ్యాపారం, తీవ్రవాద కార్యకలాపాలకు కూడా ఆర్థిక వనరులు అందిస్తోంది. ఈ నేపథ్యంలో ధ్యాన్ ఫౌండేషన్ రెండు గౌశాలను నడుపుతూ, పోలీస్ లచే రక్షించబడిన గోవులను ఆదుకుంటోంది. వీరిలో 90 శాతం బళ్ళే కాగా, మిగిలినవి వృద్ధ మరియు శారీరకంగా దెబ్బతిన్న ఆవులు. వాలంటీర్స్, సిబ్బంది మరియు పారా వెటరినరీల బృందం ఈ గోవులను త్వరగా కోలుకోవడానికి విశేష కృషి చేస్తూ, వాటికి ఇంటి మాదిరి ప్రేమను అందిస్తున్నారు.

## వీసా తిరస్కరణను కవర్ చేసే తొలితర క్లియర్‌ట్రిప్ ఆఫర్ ప్రకటన

cleartrip A Flipkart Company

బిగ్ బిలియన్ డే 2025 సందర్భంగా క్లియర్‌ట్రిప్ కంపెనీ, అంతర్జాతీయ ప్రయాణికులకు ఊరట కలిగించే వినూత్న వీసా తిరస్కరణ కవర్‌ను ప్రారంభించింది. ఈ కవర్ ద్వారా టూరిస్ట్ వీసా తిరస్కరణ జరిగినా ప్రయాణికులు విమాన టికెట్‌కు పూర్తి రీఫండ్ పొందగలుగుతారు. భారతీయ పౌరులకు మాత్రమే అందుబాటులో ఉండే ఈ ఆఫర్ ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా వస్తోంది. ప్రయాణం ప్రారంభానికి కనీసం 24 గంటల ముందు రద్దు చేయడం వలన ఈ రీఫండ్ వర్తిస్తుంది. ఇది పూర్తిగా లేదా భాగంగా రీఫండ్ అయ్యే టికెట్లపై వర్తిస్తుంది. ఈ సేవతో పాటు, క్లియర్‌ట్రిప్ తమ హోటల్ జాబితాను 80,000 కంటే ఎక్కువ ప్రాపర్టీల వరకు విస్తరించింది. ఫ్లాష్ సేల్ సందర్భంగా అంతర్జాతీయ విమాన టికెట్లపై 20% వరకు డిస్కౌంట్ మరియు దేశీయ విమాన టికెట్లు ₹999 నుండి అందుబాటులో ఉంటాయి. అలాగే 'చైల్డ్ ఫ్లైస్ ఫ్రీ' ఆఫర్‌ను తిరిగి తీసుకొచ్చారు, దీని ద్వారా కుటుంబ ప్రయాణదారులు మరింత పొదుపుతో ప్రయాణించవచ్చు. క్లియర్‌ట్రిప్ ఈ పండుగ కాలంలో ప్రయాణాన్ని మరింత సులభతరం, ఉల్లాసంగా మార్చేందుకు నూతన ప్రయోజనాలతో ముందుకు వచ్చింది.

## ఎఫ్ఏడీఏ అవార్డుల్లో జెఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్‌కు ద్వితీయ విజయం




జెఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా 2025లో ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఏడీఏ) ఆధ్వర్యంలో జరిగిన లీడర్‌షిప్ ఎక్సలెన్స్ అవార్డ్స్‌లో రెండు ప్రధాన గౌరవాలు పొందింది. వరుసగా రెండో సంవత్సరం ఓవర్‌ఆల్ డీలర్ సంతృప్తి అధ్యయనంలో మరియు క్రెమ్ డే లా క్రెమ్ సంతృప్తి అధ్యయనంలో అగ్రస్థానంలో నిలిచింది. ఓవర్‌ఆల్ డీలర్ సంతృప్తి సూచీలో ఈ సంస్థ 868 పాయింట్లు సాధించి, సెగ్మెంట్ సగటు అయిన 771 పాయింట్ల కంటే చాలా ఎక్కువగా స్కోర్ చేసింది. ఈ అవార్డులు దేశవ్యాప్తంగా ఆటోమొబైల్ రిటైల్ రంగంలో ప్రదర్శించిన అత్యుత్తమ పనితీరు, వినూత్నత, మరియు ప్రాక్టికల్ పద్ధతులకు గుర్తింపుగా నిలుస్తాయి. డీలర్ భాగస్వాములకు సంపూర్ణ మద్దతు, వినియోగదారులకు ప్రీమియం అనుభవం అందించాలనే లక్ష్యంతో జెఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ తన సేవా ప్రమాణాలను నిరంతరం మెరుగుపరుస్తోంది. ప్రస్తుతం 222 నగరాల్లో 550కి పైగా విక్రయ కేంద్రాలు, సేవా కేంద్రాలతో విస్తరించి ఉంది. ఈ విజయాలు సంస్థ విశ్వసనీయతను బలపరచడంతో పాటు, ఆటోరంగంలో నూతన ప్రమాణాలను స్థిరపరచే దిశగా దోహదపడుతున్నాయి.

## మాక్స్‌క్లీన్ ద్వంద్వ ప్రభావ గల క్లీనర్‌ను విప్రో విడుదల





విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ కింద మాక్స్‌క్లీన్ బ్రాండ్, మాక్స్‌క్లీన్ 2-ఇన్-1 ఫ్లోర్ క్లీనర్ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఇది కేవలం శుభ్రపరచే క్లీనర్ మాత్రమే కాకుండా, కీటక నివారిణి ప్రభావంను కలిగి ఉండే వినూత్న ఉత్పత్తి. భారతీయ ఇంటిల్లి పాదరస పరిస్థితులకి అనుగుణంగా తయారు చేసిన ఈ క్లీనర్ 99.9% క్రిములను తొలగించడమే కాకుండా, చీమలు, ఈగలు వంటి కీటకాలను దూరంగా ఉంచుతుంది. లెమన్‌గ్రాస్, సీడర్‌వుడ్, పైన్ ఆయిల్స్ వంటి సహజ పదార్థాలతో తయారైన ఈ ఫార్ములా, ఇంట్లో స్వచ్ఛతతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. ఈ వినూత్న ఉత్పత్తి ప్రచారానికి ప్రత్యేకంగా రూపొందించిన టీవీ ప్రకటనలో, సాధారణ క్లీనర్ల ప్రభావశూన్యతపై చీమలు, ఈగలు వ్యంగ్యంగా మాట్లాడతాయి. కానీ మాక్స్‌క్లీన్ 2-ఇన్-1 ఫ్లోర్ క్లీనర్ వాడిన అనంతరం అవి వెంటనే దూరమవుతాయి. ఇదే ఈ ఉత్పత్తి విశిష్టతను హైలైట్ చేస్తుంది ం ఇది కేవలం శుభ్రపరిచే ద్రావణం కాదు, ఒక రక్షణ గోడ. ఇప్పుడు ఇది అన్ని ప్రముఖ రిటైల్ మరియు ఆన్‌లైన్ వేదికలలో పలు పరిమాణాల్లో అందుబాటులో ఉంది.

## ఇండస్ యాప్‌స్టోర్ 10 కోట్ల పరికరాల్లో స్థానం దక్కించుకుంది




ఇండియా యొక్క స్వదేశీ ఆండ్రాయిడ్ యాప్ మార్కెట్ అయిన ఫోన్పే ఇండస్ యాప్‌స్టోర్, 10 కోట్ల పరికరాల్లో చేరినట్లు ప్రకటించింది. హిందీ, మరాఠీ, తమిళం, గుజరాతీ వంటి ప్రాంతీయ భాషలలో యాప్‌లను బ్రౌజ్ చేసే సౌలభ్యం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. 12 భారతీయ భాషలతో పాటు ఇంగ్లీష్‌లో యాప్ డిస్కవరీ చేయడం ద్వారా, 40 శాతం మంది వినియోగదారులు స్థానిక భాషల్ని ప్రాధాన్యతగా ఉపయోగిస్తున్నారు. ఈ యాప్‌స్టోర్‌కు ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో విస్తృత వినియోగం ఉంది. 93.5 శాతం వినియోగదారులు 45 ఏళ్ల లోపు వయస్సుగలవారే. ముఖ్యంగా 28 నుండి 44 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన టియర్ 3 ప్రాంతాల పురుషులు ప్రధాన వినియోగదారులుగా ఉన్నారు. సోషల్ మీడియా, కమ్యూనికేషన్, ఎంటర్టైన్మెంట్, ఫైనాన్స్ యాప్‌లు అత్యధికంగా డౌన్‌లోడ్ అవుతున్నాయి. డెవలపర్లకు సమాన అవకాశాలు కల్పిస్తూ, భారతీయ సందర్భానుసారంగా ఫీచర్లను అందించడమే తమ లక్ష్యమని సంస్థ సీఓ ప్రియా ఎం నరసింహన్ తెలిపారు.

## మారియట్ బాన్‌వాయ్ 1 పాయింట్‌తో రేసింగ్ స్టార్‌ను కలిసే అవకాశం




సింగపూర్‌లో జరగనున్న అత్యంత ప్రతిష్ఠాత్మక రేసింగ్ ఈవెంట్‌ను పురస్కరించుకుని, మారియట్ బాన్‌వాయ్ ఆసియా పసిఫిక్ ప్రాంతంలో తొలిసారిగా '1%-%పాయింట్ డ్రాప్ ప్యాకేజీలు'ను ప్రవేశపెట్టింది. ఈ ప్రత్యేక ఆఫర్ ద్వారా సభ్యులు ఒక్క మారియట్ బోన్వాయ్ పాయింట్‌తోనే మెర్సిడెస్-ఏఎమ్‌జి పెట్రోనాస్ ఎఫ్1 టీమ్ యువ డ్రైవర్ కిమి ఆంటొనెల్లితో సమావేశమయ్యే అరుదైన అవకాశాన్ని పొందవచ్చు. ఈ ప్యాకేజీతో ఒక రాత్రి రిట్జ్-కార్ల్టన్, మిల్లేనియా సింగపూర్ హోటల్‌లో వసతి కూడా లభిస్తుంది. మొత్తంగా 10 ప్యాకేజీలు సెప్టెంబర్ 17, 2025 సాయంత్రం 8 గంటలకు లైవ్‌కి రానున్నాయి. ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న సభ్యులకు మాత్రమే వీటిని ఫస్ట్-కమ్, ఫస్ట్-సర్వ్ ప్రాతిపదికన అందుబాటులో ఉంచనున్నారు. ఇకపోతే, అదే రోజు మారియట్ బోన్వాయ్ మూమెంట్స్ ద్వారా మరొక నాలుగు మీట్ %ఆ% గ్రీట్ ఆక్షన్ ప్యాకేజీలు విడుదలవుతాయి. ఇవి 15,000 పాయింట్ల నుంచి బిడ్డింగ్‌కు ప్రారంభమవుతాయి. బిడ్డింగ్ సెప్టెంబర్ 22 వరకు కొనసాగుతుంది. 2019 నుంచి మెర్సిడెస్-ఏఎమ్‌జి పెట్రోనాస్ ఎఫ్1 టీమ్‌కు మారియట్ బోన్వాయ్ అధికారిక హోటల్ లాయల్టీ భాగస్వామిగా కొనసాగుతోంది.



# ఆర్జేడీ, కాంగ్రెస్ వల్లే బీహార్‌కు తీవ్ర నష్టం

● అభివృద్ధిని చూసి ఆ రెండు పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయి ● 36 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ● ఆర్జేడీ, కాంగ్రెస్ నాయకులు కేవలం తమ కుటుంబాల గురించే ఆలోచిస్తారు ● బీహార్ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు ● పేదలకు మద్దతివ్వటమే తన మోటో అని ఉద్ఘాటన ● నాలుగు కోట్ల ఇళ్లను పేదలకు నిర్మించి ఇచ్చాం..

పూర్ణియా : ఆర్జేడీ, కాంగ్రెస్ అస్తవ్యస్త పాలన కారణంగా బిహార్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. ప్రస్తుతం తాము చేపడుతున్న అభివృద్ధిని చూసి ఆ రెండు పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. బిహార్లోని పూర్ణియా జిల్లాలో పర్యటించిన ప్రధాని, జాతీయ మఖానా బోర్డుతో పాటు 36 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పేదలకు మద్దతివ్వటమే తన మోటో అని ప్రధాని మోదీ తెలిపారు. అందులో భాగంగానే నాలుగు కోట్ల ఇళ్లను పేదలకు నిర్మించి ఇచ్చామని చెప్పారు. మరో మూడు కోట్ల గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని వెల్లడించారు. బిహార్ ప్రజలను కాంగ్రెస్ పార్టీ బీడీలతో పోల్చడాన్ని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. ఇది బీహారీలకు అవమానించడమే అవుతుందని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఇండియా కూటమికి పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రాష్ట్రంలో అక్రమ ప్రవేశిలకు ఆశ్రయం ఇచ్చిందని ఆరోపించారు. ఎన్డీఏ ప్రభుత్వం వారిని రాష్ట్రం నుంచి తరిమివేస్తుందని పేర్కొన్నారు. బిహార్ దేశ అభివృద్ధి, భద్రత, రక్షణలో ఎప్పుడూ తమ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నాయకులు కేవలం తమ కుటుంబాల గురించే ఆలోచిస్తారని మోదీ విమర్శించారు. తాను మాత్రం వికసిత్ భారత్ లక్ష్యంతోనే పని చేస్తానని తెలిపారు.

**చొరబాటుదారులపై మోదీ ఫైర్ :** బిహార్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే వ్యతిరేకిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. బిహార్ గుర్తింపును కూడా ఆ పార్టీలు నాశనం చేసినట్లు ఆయన ఆరోపించారు. కాంగ్రెస్, ఆర్జేడీ కలిసి చొరబాటుదారులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. విదేశాల నుంచి వచ్చిన వారి కోసం ఇలాంటి యాత్రలు చేస్తున్నారని అన్నారు. బిహార్ ప్రజలకు ఓ విషయం సరిగ్గా అర్థం చేసుకోవాలనుకుంటున్నాని అన్నారు. చొరబాటుదారులు ఎవరైనా వెళ్లిపోవాల్సిందే, వారని అడ్డుకునే బాధ్యత ఎన్డీఏకు ఉందని చెప్పారు. బీహార్ ప్రస్తుత అభివృద్ధి మరియు పురోగతి వేగం కొంతమందికి ఆందోళన కలిగిస్తుందని శ్రీ మోదీ వ్యాఖ్యానిస్తూ, దశాబ్దాలుగా బీహార్ను దోపిడీ చేసి, దాని నేలను మోసం చేసిన వారు ఇప్పుడు బీహార్ కొత్త ప్రమాణాలను నిర్దేశించగలరని అంగీకరించడానికి ఇష్టపడటం లేదని అన్నారు. బీహార్లోని ప్రతి రంగంలో వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు జరుగుతున్నాయని ప్రధానమంత్రి హైలైట్ చేశారు. రాజ్గిర్లో హాకీ ఆసియా కప్ నిర్వహణ, ఆంటా-సిమారియా వంతెన చారిత్రాత్మక నిర్మాణం మరియు మేడ్-ఇన్-బీహార్ రైలు ఇంజిన్లను ఆఫ్రికాకు ఎగుమతి చేయడం వంటి ప్రధాన విజయాలను ఆయన ఉదహరించారు. ఈ విజయాలను ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోవడం కష్టమని ఆయన నొక్కి చెప్పారు. బీహార్ ముందుకు వచ్చినప్పుడల్లా, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రాన్ని అవమానించడానికి ప్రయత్నిస్తాయని ఎత్తి చూపారు. ప్రతిపక్ష పార్టీలలో ఒకరు బీహార్ను సోషల్ మీడియాలో బీడీతో పోల్చిన ఇటీవలి సందర్భాన్ని ఆయన ప్రస్తావించారు, ఇది లోతైన ధిక్కారాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ పార్టీలు మోసాలు మరియు అవినీతి ద్వారా బీహార్ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని మరియు ఇప్పుడు రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న కొద్దీ మళ్లీ అప్రతిష్టను కలిగించడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అటువంటి మనస్తత్వం ఉన్న వ్యక్తులు బీహార్ సంక్షేమం కోసం ఎప్పటికీ పనిచేయలేరని ఆయన నొక్కి చెప్పారు. తమ ఖజానా నింపుకోవడంలో మాత్రమే శ్రద్ధ చూపే వారు పేదల ఇళ్లను పట్టించుకోరని ఆయన అన్నారు. ప్రభుత్వం పంపిన ప్రతి ?1లో ?0.85 అవినీతికి గురైందని మాజీ ప్రధానమంత్రి అంగీకరించారని ప్రధానమంత్రి గుర్తు చేసుకున్నారు. ప్రతిపక్ష పాలనలో, డబ్బు ఎప్పుడైనా పేదలకు నేరుగా చేరిందా అని ఆయన ప్రశ్నించారు. %జూఎ×ణ%-19 మహమ్మారి నుండి, ప్రతి పేద పౌరుడు ఉచిత రేషన్ పొందుతున్నారని శ్రీ మోదీ హైలైట్ చేశారు. ప్రతిపక్ష ప్రభుత్వాల హయాంలో అలాంటి ప్రయోజనాలు ఎప్పుడైనా అందించబడ్డాయా అని ఆయన అడిగారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద, ప్రతి పేదవాడికి ఇప్పుడు ?5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందుబాటులో ఉందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఆసుపత్రులను నిర్మించడంలో విఫలమైన వారు ఎప్పుడైనా అలాంటి ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను అందించగలరా అని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలు బీహార్ గౌరవానికి మాత్రమే కాకుండా దాని గుర్తింపుకు కూడా ముప్పు కలిగిస్తున్నాయని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అక్రమ చొరబాటుదారుల కారణంగా సీమాంచల్ మరియు తూర్పు భారతదేశంలో తలెత్తుతున్న తీవ్రమైన జనాభా సంక్షోభాన్ని ఆయన హైలైట్ చేశారు. బీహార్, బెంగాల్ మరియు అస్సాంలోని ప్రజలు తమ సోదరీమణులు మరియు కుమార్తెల భద్రత గురించి ఆందోళన చెందుతున్నారని శ్రీ మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ఎర్రకోట నుండి డెమోగ్రఫీ మిషన్ను ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. చొరబాటుదారులను రక్షించి, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వారిని రక్షించడానికి ప్రయత్నిస్తున్న ప్రతిపక్ష కూటమి మరియు దాని పర్యావరణ వ్యవస్థను ప్రధానమంత్రి విమర్శించారు. ఈ గ్రూపులు బీహార్ మరియు దేశం యొక్క వనరులు మరియు భద్రత రెండింటినీ ప్రమాదంలో పడేయడానికి సిద్ధంగా ఉన్నాయని శ్రీ మోదీ నొక్కి చెప్పారు. పూర్ణియా నేల నుండి మాట్లాడుతూ, ప్రతి చొరబాటుదారుడిని తొలగించాలని ఆయన ప్రకటించారు. చొరబాటుదారులను మూసివేయడం వారి ప్రభుత్వ దృఢ బాధ్యత అని ఆయన ధృవీకరించారు. ప్రత్యక్ష సవాలు విసురుతూ, చొరబాటుదారులను రక్షించే నాయకులు ముందుకు రావాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. చొరబాటుదారులను రక్షించడానికి వారు ఎంత ప్రయత్నించినా, వారిని తొలగించడానికి ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. చొరబాటుదారులకు కవచంగా వ్యవహరించే వారిని ఆయన హెచ్చరించారు - అక్రమంగా ప్రవేశించేవారి ఇష్టాయిష్టాలు కాదు. చొరబాటుదారులపై చర్యలు తీసుకుంటామని, దేశం ఫలితాలను చూస్తుందని ఆయన దేశానికి హామీ ఇచ్చారు. చొరబాటుకు మద్దతుగా ప్రతిపక్ష కూటమి కథనాలను ప్రోత్సహిస్తోందని శ్రీ మోదీ విమర్శించారు మరియు బీహార్ మరియు భారతదేశ ప్రజలు వారికి బలమైన మరియు నిర్ణయాత్మక ప్రతిస్పందన ఇవ్వడానికి సిద్ధమవుతున్నారని ప్రకటించారు. గత రెండు దశాబ్దాలుగా బీహార్లో ప్రతిపక్షం అధికారంలో లేదని, ఈ మార్పు వెనుక చోదక శక్తిగా బీహార్ మహిళలు - దాని తల్లులు మరియు సోదరీమణులను ప్రధానమంత్రి ప్రశంసించారు. ప్రతిపక్ష పార్టీ పాలనలో, హత్య, అత్యాచారం మరియు దోపిడీ వంటి విస్తృతమైన నేరాలకు మహిళలు ప్రాథమిక బాధితులని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కింద, ఈ మహిళలు ఇప్పుడు "లఖ్పతి దీదీలు" మరియు "డ్రోన్ దీదీలు"గా



ఉద్భవిస్తున్నారని, స్వయం సహాయక బృందాల ద్వారా పరివర్తన విప్లవానికి నాయకత్వం వహిస్తున్నారని శ్రీ మోదీ హైలైట్ చేశారు. శ్రీ నితీష్ కుమార్ నాయకత్వంలో జీవికా దీదీ ప్రచారం యొక్క అపూర్వమైన విజయాన్ని ఆయన ప్రశంసించారు. మహిళల కోసం సుమారు ?500 కోట్ల కమ్యూనిటీ పెట్టుబడి నిధిని విడుదల చేసినట్లు ప్రధానమంత్రి ప్రకటించారు. ఈ మొత్తం క్లస్టర్-స్థాయి సమాఖ్యలకు చేరుకుంటుందని, ఇది గ్రామాల్లోని స్వయం సహాయక బృందాలకు అధికారం ఇస్తుందని ఆయన వివరించారు. ఈ చొరవ మహిళలకు వారి సామర్థ్యాలను మరియు ఆర్థిక బలాన్ని పెంపొందించుకోవడానికి కొత్త అవకాశాలను అందిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. ప్రతిపక్షాలకు, వారి స్వంత కుటుంబాల సంక్షేమమే వారి ప్రధాన ప్రాధాన్యత అని, వారు ఎప్పుడూ ప్రజల కుటుంబాలను పట్టించుకోలేదని శ్రీ మోదీ అన్నారు. తనకు, ప్రతి పౌరుడు తన కుటుంబంలో భాగమని ఆయన నొక్కి చెప్పారు. అందువల్ల, ప్రజల ఖర్చులు మరియు వారి పొదుపు గురించి తాను ఆందోళన చెందుతున్నానని ఆయన అన్నారు. దీపావళి మరియు ఛాత్తో సహా అనేక పండుగలు సమీపిస్తున్న తరుణంలో, ప్రధానమంత్రి పేదలు మరియు మధ్యతరగతి వారికి ప్రభుత్వం నుండి ఒక ప్రధాన బహుమతిని ప్రకటించారు .

**ప్రధాని మోదీ ఎంతో చేశారు :** సీఎం నీతీశ్ కుమార్ ఇదే ర్యాలీలో ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం, దేశం కోసం ప్రధాని మోదీ ఎంతో కృషి చేశారని అన్నారు. "ప్రధానమంత్రి కొత్త టెర్మినల్ భవనమైన పూర్ణియా విమానాశ్రయాన్ని ప్రారంభించారు. ఇది ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. రూ. 40,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు, శంకుస్థాపన చేశారు. బీజేపీ, జేడీయూ ప్రభుతం మొదట 2005 నవంబర్ 24 ఏర్పాటైంది. అప్పటి నుంచి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తోంది. ఇలాంటి తప్పులు మళ్లీ జరిగే ప్రశ్నే లేదు(మహాకూటమికి తిరిగి వచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ). బీజేపీ జేడీయూ కలిసి పని చేస్తాయి" అని నీతీశ్ కుమార్ తెలిపారు.

# బీహార్‌లో ఎస్ఐఆర్‌ను రద్దు చేస్తాం

● ఎలక్షన్ కమిషన్‌కు సుప్రీంకోర్టు హెచ్చరిక ● బీహార్ ఓటర్ల జాబితా సవరణలో ఏదైనా అక్రమాలుంటే సహించం
● తుది వాదనలు అక్టోబర్ 7న వింటామన్న సుప్రీంకోర్టు ధర్మాసనం

న్యూఢిల్లీ : భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) అనుసరిస్తున్న పద్ధతుల్లో ఏదైనా చట్టవిరుద్ధం అని తేలితే, బిహార్లో చేపట్టిన 'ఓటర్ల జాబితా సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్)ను రద్దు చేస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బిహార్లో చేపట్టిన ఎస్ఐఆర్కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాలపై సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్య బాగ్జిలతో కూడిన ధర్మాసనం విచారణ చేసింది. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ నిర్వహణలో ఎలక్షన్ కమిషన్ చట్టాలను, తప్పనిసరి నిబంధనలను పాటించిందని తాము భావిస్తున్న సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఎస్ఐఆర్ తాము ఇచ్చే తుది తీర్పు బిహార్కు మాత్రమే కాదు, దేశం మొత్తానికి వర్తిస్తుందని స్పష్టం చేసింది. బిహార్ ఎస్ఐఆర్ ఎక్సర్సైజ్పై తుది వాదనలు అక్టోబర్ 7న వింటామని సుప్రీం కోర్టు పేర్కొంది.

**ఎస్ఐఆర్ నిర్వహణపై నిర్ణయాధికారం మాదే!**

ఇంతకు ముందు, నిర్ణీత కాల వ్యవధుల్లో దేశవ్యాప్తంగా 'ఓటర్ల జాబితా సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్వహించాలనే ఆదేశాలు జారీ అయితే తమ ప్రత్యేక అధికార పరిధికి విఘాతం కలుగుతుందని సుప్రీంకోర్టుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తెలిపింది. 'ఓటర్ల జాబితా సమగ్ర సవరణ'కు సంబంధించిన విధానంపై పూర్తి విచక్షణతో స్వతంత్రంగా నిర్ణయాన్ని తీసుకునే అధికారం తమకు ఉందని పేర్కొంది. ఈ విషయంలో ఇతర సంస్థలతో నిమిత్తం లేకుండా పనిచేసే స్వేచ్ఛ తమకు ఉందని ఈసీ చెప్పింది. ఈ మేరకు వాదనలతో సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్ను ఎన్నికల సంఘం దాఖలు చేసింది.

**ఆధార్ చెల్లుబాటు :** ఎలక్షన్ కమిషన్ బిహార్లో చేపట్టిన ఎస్ఐఆర్ కోసం 11 గుర్తింపు కార్డులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంది. అయితే వీటిలో ఆధార్ కార్డు లేకపోవడంతో ప్రతిపక్ష పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళన చేశాయి. ఆధార్ను గుర్తింపు పత్రంగా పరిగణించాలని కోరుతూ, సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. దీనితో ఆధార్ను 12వ గుర్తింపు పత్రంగా పరిగణించాలని సెప్టెంబర్ 8న సర్వోన్నత న్యాయస్థానం ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆధార్ అనేది వ్యక్తుల గుర్తింపునకు, నివాసానికి చట్టబద్ధమైన రుజువుగా మాత్రమే ఉంటుందని, అది పౌరసత్వాన్ని సూచించదని స్పష్టం చేసింది. ఈసీ బిహార్లో ఎస్ఐఆర్ చేపట్టి, సరైన ధ్రువీకరణ లేకుండా లక్షలాది మంది నిజమైన ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తోందని విపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఈసీ ఆధార్ను గుర్తింపు పత్రంగా గుర్తించకపోవడం వల్ల నిజమైన ఓటర్లకు అన్యాయం జరుగుతోందని వాదించాయి.



ఈ నేపథ్యంలోనే ఆగస్టు 18న విడుదల చేసిన ఎస్ఐఆర్ ముసాయిదా జాబితాలో ఏకంగా 65 లక్షల మంది పేర్లు తొలగించబడ్డాయి. ఓటు చోరీ దీనితో 'ఓటు చోరీ' జరిగిందంటూ కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష పార్టీలు ఆందోళన చేపట్టాయి. బీజేపీతో ఈసీ కుమ్మక్కు అయ్యి ఓటు చోరీ చేస్తోందంటూ బిహార్ అంతటా 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టాయి. అయితే దీనిపై ఎలక్షన్ కమిషన్ మండిపడింది. విపక్ష పార్టీలు ఓటర్లను తప్పుదారి పట్టిస్తున్నాయని ప్రత్యారోపణలు చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లక్ష్యంగా చేసుకున్నారు. రాహుల్ తన ఆరోపణలకు ఆధారాలతో సహా అఫిడవిట్ దాఖలు చేయాలని, లేదా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు.




# వక్ఫ్ చట్టం అమలుపై స్టేకు సుప్రీంనో

● ఆ మూడు నిబంధనలపై మాత్రం స్టే ● వక్ఫ్ చట్టం అమలుపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం

న్యూఢిల్లీ : దేశవ్యాప్త ఆందోళనలకు కారణమైన వక్ఫ్ చట్టం అమలుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. రాజ్యాంగబద్ధత ఉన్నందున మొత్తం చట్టంపై స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది. అయితే వక్ఫ్ చట్టంలోని పలు నిబంధనల అమలుపై దేశ సర్వోన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. కనీసం ఐదేళ్లుగా ఇస్లామ్ మతాన్ని అనుసరిస్తున్న వారు మాత్రమే వక్ఫ్ను రూపొందించగలరనే నిబంధన కూడా స్టే ఇచ్చిన జాబితాలో ఉంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్లతో కూడిన ధర్మాసనం ఈమేరకు సోమవారం మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. వక్ఫ్ చట్టంలోని అన్ని సెక్షన్లను సవాలు చేస్తూ దాఖలైన ప్రాథమిక అభియోగాలపై తాము విచారణ జరిపామని, ఆ మొత్తం చట్టంపై స్టే విధించేంతగా పరిస్థితేం కనిపించలేదన్నారు. ఎందుకంటే పిటిషనర్ల ప్రధాన ఆందోళన, అభ్యంతరం అనేది 3(ఆర్), 3సీ, 14, వంటి పలు సెక్షన్లపైనే ఉందని పేర్కొన్నారు. ముస్లిమేతర వ్యక్తులకూ వక్ఫ్ బోర్డ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ)గా అవకాశం ఇవ్వొచ్చంటూ చట్టంలో చేసిన సవరణపై స్టే ఇవ్వలేమని సుప్రీంకోర్టు బెంచ్ తెలిపింది. వీలైనంత మేరకు ముస్లిం వర్గానికే ఆ పదవిని కేటాయించేందుకు ప్రయత్నించాలని నిర్దేశించింది. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ మండళ్లలో ముస్లిమేతరుల సంఖ్యను 4 నుంచి 3కు తగ్గిస్తున్నట్లు పేర్కొంది.

వక్ఫ్ చట్టంలో స్టే విధించిన కీలక నిబంధనలివీ కనీసం ఐదేళ్లుగా ఇస్లామ్ మతాన్ని అనుసరిస్తున్న వారు మాత్రమే వక్ఫ్ను క్రియేట్ చేయగలరనే నిబంధనపై సుప్రీంకోర్టు స్టే విధించింది. వక్ఫ్ను ఎవరు రూపొందిచవచ్చు? తప్పకుండా ఇస్లామ్ను అనుసరిస్తున్న వారే దీన్ని రూపొందించాలా? అనే దానిపై కొత్త రూల్స్ సిద్ధమయ్యే వరకు, ప్రస్తుత నిబంధనపై స్టే అమల్లో ఉంటుందని పేర్కొంది. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి వక్ఫ్ ఆస్తిలో కలుపుకుంటే, వివాదం పరిష్కారానికి ప్రభుత్వం ఒక అధికారిని నియమిస్తుందనే నిబంధన వక్ఫ్ చట్టంలో ఉంది. దీనిపై స్టే విధించింది. ఏదైనా ఆస్తి వక్ఫ్దా? ప్రభుత్వానిదా? అనే అంశాన్ని తేల్చి, ఆదేశాలిచ్చే అధికారాన్ని జిల్లా కలెక్టర్కు కల్పిస్తూ చేసిన సవరణపై సుప్రీంకోర్టు స్టే విధించింది. న్యాయమూర్తుల్లా జిల్లాల కలెక్టర్లు దేశ పౌరుల హక్కులపై నిర్ణయాలు తీసుకోలేరని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. వారు అలా చేయాల్సి వస్తే, అధికారాల విభజన సూత్రానికి విఘాతం కలుగుతుందన్నారు. వక్ఫ్ ఆస్తుల హక్కుదారులు ఎవరు అనేది కోర్టు తీర్పులతోనే నిర్ణయం అవుతుందని సీజేఐ చెప్పారు. కోర్టు కేసుల్లో తీర్పులు వచ్చేదాకా, ఆయా వివాదాస్పద ఆస్తులపై ఎవరికీ హక్కులను బదిలీ చేయకూడదన్నారు. వక్ఫ్ ఆస్తి రిజిస్ట్రేషన్ గడువును పొడిగించారు : అడ్వకేట్ అనస్ తన్వీర్, పిటిషనర్ "వక్ఫ్ సవరణ చట్టంలోని పలు నిబంధనల అమలుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఐదేళ్లుగా ఇస్లామ్ను అనుసరిస్తున్న వారికే వక్ఫ్ను రూపొందించే హక్కు ఉంటుందనే నిబంధనపై స్టే విధించారు. ఎవరైనా వ్యక్తి ఐదేళ్లుగా ఇస్లామ్ను అనుసరిస్తున్నాడా? లేదా? అనేది నిర్ధరించడానికి నిర్దిష్టమైన వ్యవస్థ ఏదీ లేకపోవడం వల్లే సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ బోర్డుల్లో నియమించే ముస్లిమేతరుల సంఖ్యను 4 నుంచి 3కు తగ్గించారు. వక్ఫ్ ఆస్తి రిజిస్ట్రేషన్కు సంబంధించిన నిబంధనపై స్టే విధించలేదు. కానీ అందుకు నిర్దేశించిన గడువును పొడిగించింది" అని వక్ఫ్ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన అడ్వకేట్ అనస్ తన్వీర్ తెలిపారు. మా వాదనలను బెంచ్ పరిగణనలోకి తీసుకుంది : ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ "చాలావరకు మా వాదనలను సుప్రీంకోర్టు బెంచ్ పరిగణనలోకి తీసుకుంది. వాటితో సమ్మతించింది. చాలాకాలంగా ముస్లిం మతపరమైన అవసరాల కోసం వినియోగిస్తున్న భూమి లేదా ఆస్తిని వక్ఫ్గా పరిగణించాలనే మా వాదనను సుప్రీంకోర్టు అంగీకరించింది. ముస్లింల రక్షిత కట్టడాల విషయంలోనూ మా వాదనకు దేశ సర్వోన్నత న్యాయస్థానం అంగీకారం తెలిపింది. అలాంటి కట్టడాలను థర్డ్ పార్టీ ఏదీ క్లెయిమ్ చేసుకోకూడదని కోర్టు చెప్పింది. కోర్టు ఆదేశాలు, విచారణపై మేం సంతృప్తితో ఉన్నాం" అని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ సభ్యుడు సయ్యద్ ఖాసిం రసూల్ ఇలియాస్ చెప్పారు.

**కేంద్ర ప్రభుత్వం కుట్ర బహిర్గతమైంది :** ఇమ్రాన్ ప్రతాప్ఘరీ, కాంగ్రెస్ ఎంపీ "సుప్రీంకోర్టు నిజంగా మంచి నిర్ణయాలే తీసుకుంది. దీంతో వక్ఫ్ సవరణ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం చేసిన కుట్ర వ్యవహారం బహిర్గతమైంది. వక్ఫ్కు భూములను దానం చేసిన వాళ్లు భయపడ్డారు. తాము ఇచ్చిన భూములను ప్రభుత్వం కబ్జా చేస్తుందేమోనని కలవరపడ్డారు. కానీ వారికి ఊరటనిచ్చేలా సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది. పలు వివాదాస్పద నిబంధనలపై స్టే విధించింది. ఐదేళ్లుగా ఇస్లామ్ను పాటిస్తున్న వాళ్లను కేంద్ర ప్రభుత్వం ఎలా గుర్తిస్తుంది? ఇది విశ్వాసానికి సంబంధించిన విషయం. ప్రభుత్వం ఇలాంటి అన్ని అంశాలను నిశితంగా పరిశీలించాకే చట్టాలు చేయాలి. మేం మా పోరాటాన్ని కొనసాగిస్తాం" అని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ఘరీ తెలిపారు.

**గ్రామం మొత్తాన్ని వక్ఫ్ పరిధిలోకి తీసుకున్నారు :** ప్రియదర్శిని రాహుల్, అడ్వకేట్ "నేను తమిళనాడులోని తిరుచెందురై గ్రామానికి చెందిన పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తున్నాను. ఆ గ్రామం మొత్తాన్ని వక్ఫ్ పరిధిలోకి తీసుకున్నారు. ఇటువంటి వివాదాస్పద అంశాలతో ముడిపడిన వక్ఫ్ చట్టపు సెక్షన్లపై స్టే విధించడాన్ని స్వాగతిస్తున్నాను. ఆయా సెక్షన్లపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పునస్సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. సుప్రీంకోర్టు జారీ చేసిన మధ్యంతర ఆదేశాలు పారదర్శకంగా, సమతూకంతో ఉన్నాయి. చాలాకాలంగా ముస్లిం మతపరమైన అవసరాల కోసం వినియోగిస్తున్న భూమి లేదా ఆస్తిని వక్ఫ్గా పరిగణించాలనే 'వక్ఫ్ బై యూజర్' నిబంధన దేశానికి అనుకూలమైంది కాదని సుప్రీంకోర్టు బెంచ్ అభిప్రాయపడింది" అని అడ్వకేట్ ప్రియదర్శిని రాహుల్ తెలిపారు. పిటిషనర్లకు అనుకూలంగా మధ్యంతర ఆదేశాలు : బరుణ్ సింగ్, సీనియర్ అడ్వకేట్ "మొత్తం వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు స్టే విధించలేదు. కానీ పిటిషనర్ల అభ్యంతరాలు, ఆందోళనలను పరిగణనలోకి తీసుకొని, వారికి అనుకూలంగా మధ్యంతర ఆదేశాలను జారీ చేసింది. కొన్ని సెక్షన్ల అమలుపై స్టే విధించింది. వక్ఫ్ ఆస్తుల యాజమాన్య నిర్ధారణ, కేటాయింపునకు చట్టపరమైన మార్గాలనే అనుసరించాలని పిటిషనర్లు వాదిస్తున్నారు. వక్ఫ్ సవరణ చట్టంలోనూ ఇదే విధమైన నిబంధనలు ఉన్నాయి. ఈ అంశాన్ని కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఏదైనా వక్ఫ్ ఆస్తిని ప్రభుత్వం తీసుకుంటే, ట్రిబ్యునల్, హైకోర్టు ఆదేశాలను పాటించాల్సి ఉంటుందని కూడా సవరణ చట్టంలో ఉంది. ట్రిబ్యునల్ తీర్పు వచ్చిన తర్వాతే, ప్రభుత్వ నిర్ణయం అమల్లోకి వస్తుందని రూల్స్ చెబుతున్నాయి" అని సీనియర్ అడ్వకేట్ బరుణ్ సింగ్ చెప్పారు. వక్ఫ్ ఆస్తి రిజిస్ట్రేషన్ గడువును పొడిగించారు : అడ్వకేట్ అనస్ తన్వీర్, పిటిషనర్ "వక్ఫ్ సవరణ చట్టంలోని పలు నిబంధనల అమలుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఐదేళ్లుగా ఇస్లామ్ను అనుసరిస్తున్న వారికే వక్ఫ్ను రూపొందించే హక్కు ఉంటుందనే నిబంధనపై స్టే విధించారు.

**సుప్రీంకోర్టు ఆదేశాలు బాగున్నాయి :** అడ్వకేట్ ఎంఆర్ శంషాద్ "వక్ఫ్ బోర్డులలో ముగ్గురికి మించి ముస్లిమేతరులను నియమించకూడదని సుప్రీంకోర్టు చెప్పింది. వక్ఫ్ ఆస్తిని గుర్తించే, నిర్ధారించే ప్రక్రియపై వక్ఫ్ సవరణ చట్టంలో పొందుపర్చిన నిబంధనపై న్యాయస్థానం స్టే విధించింది. దీనివల్ల వక్ఫ్ ఆస్తులకు రక్షణ లభిస్తుంది. మొత్తం మీద ఈ ఆదేశాలు బాగున్నాయి. మేం దీన్ని స్వాగతిస్తున్నాం" అని అడ్వకేట్ ఎంఆర్ శంషాద్ చెప్పారు.

## వక్ఫ్‌పై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

### వక్ఫ్ పై సుప్రీం తీర్పు రాజ్యాంగ విలువలైన న్యాయం, సమానత్వం, సోదరభావాల విజయం- కాంగ్రెస్ నేత జైరాం రమేశ్



న్యూఢిల్లీ : వక్ఫ్ (సవరణ) చట్టంలోని అనేక కీలక నిబంధనలను నిలిపివేస్తూ (హోల్డ్ చేస్తూ) సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ స్వాగతించింది. ఇది న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ విలువలకు దక్కిన విజయంగా అభివర్ణించింది. సుప్రీం కోర్టు తీర్పు వక్ఫ్ (సవరణ) చట్టంలో అంతర్లీనంగా ఉన్న 'దుర్మార్గపు ఉద్దేశాలను' తుదముట్టించిందని పేర్కొంది."వక్ఫ్ (సవరణ) చట్టం 2025పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు, పార్లమెంట్లో ఈ ఏకపక్ష చట్టాన్ని వ్యతిరేకించిన పార్టీల విజయం మాత్రమే కాదు. దీనిపై వివరణాత్మ అసమ్మతి నోట్లను సమర్పించిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులందరికీ దక్కిన గొప్ప విజయం" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు.


**ఓటు బ్యాంక్ రాజకీయం :** "వక్ఫ్ సవరణ చట్టం వల్ల కనీసం 5 సంవత్సరాలపాటు ముస్లింగా జీవించినవాళ్లే, వక్ఫ్ బోర్డుకు విరాళం ఇవ్వగలరు. దీని ఉద్దేశం ఏమిటంటే, ఓ వర్గం ఓటర్ల మద్దతు సంపాదించడం, అలాగే మత పరమైన వివాదాలను రేకెత్తించడం" అని జైరాం రమేశ్ ఆరోపించారు."వక్ఫ్ సవరణ చట్టం ప్రకారం, ఎవరైనా సరే కలెక్టర్ ముందు వక్ఫ్ ఆస్తుల యాజమాన్యంపై సవాల్ చేయవచ్చు. దీని వల్ల వక్ఫ్ ఆస్తులకు భద్రత లేకుండా పోతుంది. అందుకే సుప్రీం కోర్టు తాజా తీర్పులో వక్ఫ్ ఆస్తులపై కలెక్టర్ అధికారాలను నిలిపివేసింది (హోల్డ్ చేసింది). అలాగా నియమాలు రూపొందించేవరకు 5 ఏళ్లపాటు ముస్లింగా ఉన్నట్లు రుజువు చేయాల్సిన నిబంధనలకు కూడా నిలిపివేసింది" అని జైరాం రమేశ్ అన్నారు.

**మొత్తం చట్టాన్ని నిలిపివేయలేదు!**

ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, గత 5 సంవత్సరాలుగా ఇస్లాంను ఆచరిస్తున్నవారు మాత్రమే తమ ఆస్తిని వక్ఫ్కు ఇవ్వగలరు అనే నిబంధను వక్ఫ్ (సవరణ) చట్టం, 2025లో పొందుపరిచారు. ప్రస్తుతం ఇలాంటి కొన్ని నిబంధనలను మాత్రమే సుప్రీంకోర్టు హోల్డ్లో ఉంచింది. మొత్తం చట్టాన్ని నిలిపివేయడానికి మాత్రం నిరాకరించింది. వక్ఫ్ (సవరణ) చట్టంపై విచారణ జరిపిన సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసిహ్లతో కూడిన సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. వక్ఫ్ ఆస్తుల స్థితిని నిర్ణయించేందుకు కలెక్టర్కు ఇచ్చిన అధికారాలను నిలిపివేసింది. అలాగే వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులు భాగస్వామ్యం అనే వివాదాస్పద అంశంపై కూడా కీలక ఆదేశాలు జారీ చేసింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్లోని 20 మంది సభ్యుల్లో నలుగురికి మించి ముస్లిమేతర సభ్యులు ఉండకూడదని స్పష్టం చేసింది. అలాగే రాష్ట్ర వక్ఫ్ బోర్డుల్లోని 11 మంది సభ్యుల్లో ముస్లిమేతరులు ముగ్గురికి మించి ఉండకూడదని ఆదేశించింది. అలాగే వక్ఫ్ (సవరణ) చట్టంలోని ప్రతి విభాగాన్ని 'ప్రైమా ఫేసీ ఛాలెంజ్'గా బెంచ్ భావించిందని, అందుకే వివాదాస్పద నిబంధనలు నిలిపివేస్తూ తీర్పు ఇచ్చామని సుప్రీం కోర్టు తెలిపింది. అంతేకానీ మొత్తం చట్టాన్ని నిలిపివేయలేమని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఇచ్చినవి తాత్కాలిక ఉత్తర్వులేనని స్పష్టం చేసింది. లోక్సభ, రాజ్యసభ వరుసగా ఏప్రిల్ 3, ఏప్రిల్ 4వ తేదీల్లో వక్ఫ్ (సవరణ) బిల్లుకు ఆమోదం తెలిపాయి. ఈ విధంగా పార్లమెంట్ ఆమోదించి పంపిన వక్ఫ్ (సవరణ) బిల్లుకు ఏప్రిల్ 5న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దీనితో కేంద్రం ఏప్రిల్ 8న ఈ చట్టాన్ని నోటిఫై చేసింది.

## చైనా కుట్రలను తిప్పికొట్టేలా భారత్ మెగా డ్యామ్ నిర్మాణం

● బ్రహ్మపుత్ర నదిపై భారీ జలవిద్యుత్తు ప్రాజెక్టు నిర్మిస్తున్న చైనా
● ఈ భారీ డ్యామ్‌తో భారత్‌లో కృత్రిమ వరదలు సృష్టించే ప్రమాదం
● అందుకు దీటుగా భారత్ కూడా మెగా డ్యాం పనులకు శ్రీకారం



న్యూఢిల్లీ : బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తున్న భారీ జలవిద్యుత్తు ప్రాజెక్టుకు కౌంటర్గా భారత్ కూడా మెగా డ్యామ్ పనులకు శ్రీకారం చుట్టింది. చైనా ప్రాజెక్టుపై భారత్, బంగ్లాదేశ్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నప్పటికీ బీజింగ్ మొండిగా ముందుకెళ్తోంది. ఈ క్రమంలోనే చైనాకు దీటుగా అరుణాచల్ప్రదేశ్లోని దిబాంగ్ నదిపై మెగా డ్యామ్ నిర్మిస్తోంది. జల విద్యుత్ కేంద్రంతో పాటు డ్రాగన్ విడుదల చేసే వరదను తట్టుకునేలా డ్యామ్ ను నిర్మించనుంది. భారత సరిహద్దుల్లో టిబెట్లోని బ్రహ్మపుత్ర నదిపై చైనా భారీ జల విద్యుత్తు ప్రాజెక్టు నిర్మిస్తున్న నేపథ్యంలో వ్యూహాత్మక భద్రతలో భాగంగా భారత్ కూడా మెగా డ్యాంకు శ్రీకారం చుట్టింది. అరుణాచల్ ప్రదేశ్లోని దిబాంగ్ నదిపై 17వేల కోట్లతో మెగా డ్యాంను నిర్మిస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ భారీ డ్యాం ద్వారా పెద్ద మొత్తంలో నీటి విడుదల చేసి భారత్లో కృత్రిమ వరదలు సృష్టించే ప్రమాదం ఉందని అనుమానాలు ఉన్నాయి. చైనా కుట్రలను తిప్పికొట్టే లక్ష్యంతో భారత్ కూడా అరుణాచల్లో మెగా డ్యాం నిర్మాణం చేపట్టినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. చైనా విడుదల చేసే వరదను ఈ మెగా డ్యాం ద్వారా మళ్లించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపాయి. 2032 కల్లా ఈ మెగా డ్యాంను అందుబాటులోకి తీసుకొచ్చేలా పనులు సాగుతున్నాయి. చైనా ప్రాజెక్టు పూర్తైతే భారత్లోని బ్రహ్మపుత్రకు ప్రమాదం టిబెట్లోని బ్రహ్మపుత్ర నదిపై చైనా ఇటీవల భారీ జల విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించింది. దీనిపై భారత్, బంగ్లాదేశ్లు ఆందోళన వ్యక్తం చేశాయి. చైనా జల విద్యుత్ ప్రాజెక్టు ప్రభావం దిగువన ఉన్న దేశాలపై పడుతుందని భారత్ ఆందోళన వ్యక్తంచేసింది. చైనా ప్రాజెక్టు పూర్తైతే భారత్లోని బ్రహ్మపుత్ర నది పూర్తిగా ఎండిపోయే ప్రమాదముంది. ఈ ప్రాజెక్టును వాటర్ బాంబుగా వినియోగించుకొని, భారత్లో కృత్రిమ వరదలు సృష్టించే ప్రమాదముందనే వార్తలు ప్రచారంలో ఉన్నాయి. భారత్ ఈ ప్రాజెక్టుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ బీజింగ్ మాత్రం మొండిగా ముందుకుపోతుంది. ఈ క్రమంలోనే అరుణాచల్లో మెగా డ్యాం నిర్మాణానికి గతేడాది ముఖ్యమంత్రి పెమా ఖండూతో కలిసి ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపన చేశారు.

వరదను తట్టుకునే విధంగా భారత్ మెగా ప్రాజెక్టు బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తున్న జలవిద్యుత్ ప్రాజెక్టు నుంచి వచ్చే వరదను తట్టుకునే విధంగా భారత్ మెగా ప్రాజెక్టు నిర్మాణం ఉంటుంది. ఈప్రాజెక్టు ద్వారా విద్యుత్ ఉత్పత్తితో పాటు హఠాత్తుగా చైనా విడుదల చేసే వరదను నిల్వ చేసుకునేలా మల్టిపర్పస్ విధానంతో డిజైన్లు చేసినట్లు నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పోరేషన్ వెల్లడించింది. 278 మీటర్ల ఎత్తుతో నిర్మించే ఈ ఆనకట్ట దేశంలోనే అత్యంత భారీ ప్రాజెక్టు అని తెలిపింది. సుమారు 11వేల 223 మిలియన్ యూనిట్ల విద్యుత్ను ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి చేయనున్నట్లు పేర్కొంది.

## మావోయిస్టు అగ్రనేత ఎన్కౌంటర్

● పోలీసుల ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టుల మృతి
● మృతుల్లో మోస్ట్ వాంటెడ్ కేంద్ర కమిటీ సభ్యుడు సహ్దేవ్ సోరెన్ - అతడిపై రూ.కోటి రివార్డు



రాయ్పూర్ : ఝూర?ండ్లో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్లో భద్రతా బలగాలు పైచేయి సాధించాయి. హజరీబాగ్ ప్రాంతంలో భద్రతా బలగాలకు, నక్సలైట్లకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ముగ్గురు నక్సల్స్ మృతిచెందారు. చనిపోయిన వారిలో తూర్పు భారత్లో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు జాబితాలో ఉన్న కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు సహ్దేవ్ సోరెన్ ఉన్నాడు. అతడి తలపై కోటి రూపాయల నజరానా ఉంది. బిహార్- ఝూర?ండ్ స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడైన రఘునాథ్ హెంబ్రామ్ అలియాస్ చంచల్ తలపై రూ. 25 లక్షలు, జోనల్ కమిటీ మెంబరైన బిర్సేన్ గంఝు అలియాస్ రామే?ల్వాపై రూ. 10 లక్షల బౌంటీ ఉన్నట్లు భద్రతాబలగాలు తెలిపాయి. కరండీ గ్రామంలో నక్సల్ కార్యకలాపాలు సాగుతున్నాయన్న సమాచారంతో కోబ్రా దళం, ఝూర?ండ్ పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించారు. ఉదయం 6 గంటల సమయంలో వారికి మావోయిస్టులు తారసపడగా ఎదురుకాల్పులు జరిగాయి. ఘటనాస్థలి నుంచి మూడు ఏకే-47 రైఫిల్స్ను స్వాధీనం చేసుకున్నట్లు భద్రతాబలగాలు తెలిపాయి.



"ప్రేమే నిజమైన తత్వం అది తప్ప మరొకటి శాశ్వతం కాదు."

- తెన్నేటి విశ్వనాథం



"వేదనను చెప్పే కలం మనిషిని మానవుడిని చేస్తుంది."

- నారాయణమూర్తి



"అవకాశాలు వేచి చూడవు, వాటిని సృష్టించాలి."

- యండమూరి

# వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలి

● రైతు సేవా కేంద్రాల వరకు ప్రత్యేక డ్యాష్ బోర్డు ఏర్పాటు చేస్తున్నాం ● అమెరికా పన్నుల భారం రొయ్యల పరిశ్రమపై పడింది
● రొయ్యల సాగు మేత ధరల తగ్గింపునకు చర్యలు తీసుకోండి ● కలెక్టర్లకు వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ సూచన
● రబీలో యూరియా కొరతనే మాట లేకుండా చేస్తామని వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏ రాష్ట్రానికైనా ఆర్థిక ప్రగతికి ప్రధాన ముడి సరకు ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగమేనని ఈ రంగానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్లకు వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ సూచించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన ప్రాథమికరంగం సాధించిన ప్రగతిపైన ప్రజంటేషన్ ఇచ్చారు. చక్కెర పరిశ్రమ ఉందంటే ముందు దానికి చెరకు కావాలి, కోక్ ఉందంటే ముందు కోక్ పంట ఉండాలి, ఆర్థికాభివృద్ధికి వ్యవసాయరంగం అత్యంత కీలకమన్నారు. ఈ రంగంలో ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. మేమిచ్చిన గణాంకాలను మీరు జిల్లా స్థాయిలో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎక్కడ ఇది ఎలా సాధ్యమైందనేది నిశితంగా పరిశీలించాలన్నారు. రాష్ట్రంలో రెండు జిల్లాలు మినహా మిగిలిన 24 జిల్లాలూ ప్రాథమిక రంగానికి ఊతమిచ్చే జిల్లాలేనన్నారు. ఉద్యానవనం రంగం ప్రస్తుతం 30శాతం ఉంది, దీన్ని రాబోయే రోజుల్లో 50శాతానికి తీసుకెళ్లాలనేది ముఖ్యమంత్రి ఆశయమని, దాన్ని సాధించడానికి కలెక్టర్లు కృషి చేయాలన్నారు. పాడిపరిశ్రమ గణనీయమైన వృద్ధ నమోదు చేస్తోందన్నారు. 2025-26 మొదటి త్రైమాసికంలో 36.34 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 37.26 లక్షల మెట్రిక్ టన్నుల పాల ఉత్పిని సాధించినట్లు తెలిపారు.

**అమెరికా పన్నుల పెంపు అవరోధం**

భారత్ ఎగుమతులపై అమెరికా విధించిన పన్నులు ఆక్వా రంగానికి పెద్ద అవరోధంగా మారిందన్నారు. రొయ్యల ఎగుమతిపై అమెరికా పన్నులు 60శాతం ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఈ సవాళ్లను అధిగమించడానికి ప్రత్యమ్నాయ మార్గాల అన్వేషణ చేస్తున్నామన్నారు. రొయ్యల సాగు రైతులకు మేత పెట్టుబడి వ్యయమే 40 శాతం అవుతోందన్నారు. ఈ భారం తగ్గించేలా జిల్లా కలెక్టర్లు జిల్లా స్థాయిలో పని చేయాలన్నారు. మేత వ్యయం కనీసం 6 శాతం భారం తగ్గించేలా మనం చేయగలిగినా వారికి ఎంతో మేలు చేసినవారమవుతామన్నారు. అలాగే యాంటీబయాటిక్స్ ఒక పెద్ద ముప్పుగా పరిణమించిందన్నారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు.

**ఆర్ ఎస్ కే స్థాయి నుంచి డ్యాష్ బోర్డు**

రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఊతమిచ్చే వ్యవసాయరంగానికి ప్రభుత్వం అమిత ప్రాధాన్యమిస్తోందన్నారు. రైతు సేవా కేంద్రాల స్థాయి నుంచి వృద్ధి రేటు సాధనా క్రమం ఎలా ఉంది అనేది మదింపు వేస్తున్నామన్నారు. దీని ప్రకారం మీకు ఎప్పటికప్పుడు ఏ మండలం, ఏ గ్రామ పరిధిలో పరిస్థితి ఎలా ఉందనేది తెలుస్తుందన్నారు. దానికనుగుణంగా అవసరమైన చర్యలు



తీసుకోవడానికి కలెక్టర్లకు వీలు కలుగుతుందన్నారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రీజియన్, జిల్లా మండల స్థాయి వరకు కూడా జీవీఏ (స్థూల విలు జోడింపు) పరంగా మథింపు వేశామన్నారు. ఇందులో అనంతపురం, తూర్పు గోదావరి, ఏలూరు, సత్యసాయి, నెల్లూరు జిల్లాలు మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయన్నారు. రైతు సేవా కేంద్రాల వారీగా చూస్తే తూర్పు గోదావరి జిల్లాలో బిక్కవోలు మండలంలోని భలభద్రాపురం-1, 2, 3, అరికరేవుల రైతు సేవా కేంద్రాలు, కోనసీమ జిల్లాలోని వెలగతేడు-2 రైతు సేవా కేంద్రం ముందు వరసలో నిలిచాయన్నారు.

## టీటీడీ ట్రస్ట్‌లకు రూ 20 లక్షల విరాళం



తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ కు 20 లక్షల విరాళాన్ని అందించారు. తిరుమల దేవస్థానం క్యాంప్ కార్యాలయం చైర్మన్ బీఆర్ నాయుడుని కలిసి విరాళం డిడిలను మంగళగిరి కి చెందిన మన్యం శ్రీనివాసరావ్, అరుణ దంపతులు అందజేశారు. వారితో పాటు కుమార్తెలు మన్యం హారిక పేరు పై ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ కు రూ 10,00,116....మన్యం హరిత పేరు పై ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ 10,00,116 విరాళం అందించారు. టీటీడీ బోర్డు సభ్యురాలు జానకీదేవి సమక్షంలో విరాళం అందజేసిన దాతలు, దాతలను చైర్మన్ అభినందించారు.

## 2029 నాటికి ? 50,000 కోట్ల టూరిజం పెట్టుబడి

● 3 లక్షల ఉద్యోగాలు లక్ష్యం ● అజయ్ జైన్, టూరిజం మరియు గృహ నిర్మాణ శాఖ ప్రధాన కార్యదర్శి



సూర్య స్టేట్ బ్యూరో కరస్పాండెంట్ : 4వ కలెక్టర్ల సమావేశంలో శ్రీ అజయ్ జైన్ సేవా రంగ అద్భుతమైన పనితీరును గురించి ప్రెజెంట్ చేశారు. ఈ రంగం 2025-26 మొదటి త్రైమాసిక లక్ష్యాలలో 22.14% సాధించింది మరియు 10.70% వృద్ధిని కొనసాగించింది. సేవల రంగం ఆంధ్రప్రదేశ్ జీఎస్డీపీలో అత్యధిక వాటా కలిగి ఉందని ఆయన గుర్తు చేశారు. 2025-26కి ?7,10,714 కోట్ల విలువైన సేవా రంగం పలు విభాగాలలో స్థిరమైన పనితీరు చూపింది. కమ్యూనికేషన్స్ 25.90% లక్ష్యాన్ని సాధించి అత్యధిక పనితీరుతో నిలిచింది, అయితే ట్రేడ్, హోటల్ మరియు రెస్టారెంట్ల రంగం ?25,702 కోట్ల జీవీఏతో 17.92% అసాధారణ వృద్ధిని నమోదు చేసింది. ?22,150 కోట్లుగా అంచనా వేయబడిన రవాణా రంగం 8.67% స్థిరమైన వృద్ధిని చూపింది. టూరిస్టుల తాకిడి 6.89 కోట్ల నుండి 8.07 కోట్లకు (17.08% వృద్ధి), వాహనాల రిజిస్ట్రేషన్లు 25,487 నుండి 27,337కు (7.26% వృద్ధి), మరియు విమాన ప్రయాణికుల సంఖ్య 13.09 లక్షల నుండి 15.85 లక్షలకు (21.1% వృద్ధి) పెరుగడం దీనికి కారణాలు. %శ్రీ%2029 నాటికి ?50,000 కోట్ల టూరిజం పెట్టుబడి మరియు 3 లక్షల ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. విశాఖపట్నం నుండి పుదుచ్చేరి వరకు కార్డేలియా క్రూజ్, ట్యాడా మరియు అరకులో టెంట్ సిటీలు, విజాగ్లో 14 ఆకర్షణలను కవర్ చేసే హాప్-ఆన్ హాప్-ఆఫ్ బస్సులు, మరియు 150 క్యారవాన్లతో 25 క్యారవాన్ పార్కులువంటి కొత్త కార్యక్రమాలను విజయవంతంగా ప్రారంభించింది .. రాష్ట్రం టూరిజం శాఖకు 3,212 ఎకరాలను బదిలీ చేసింది, 750 ఎకరాలు ప్రాసెస్లో ఉన్నాయి. జిల్లా కలెక్టర్లు తిరుపతిలో (120 ఎకరాలు) మరియు విశాఖపట్నంలో (50 ఎకరాలు) వ్యూహాత్మక భూమిని గుర్తించారు. అడ్వెంచర్ టూరిజం గైడ్లైన్లు జారీ చేయబడ్డాయి, 70 లొకేషన్లకు 123 ఎక్స్ప్రెషన్స్ ఆఫ్ ఇంట్రెస్ట్ వచ్చాయి. అడ్వెంచర్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్, క్రూజెస్, హౌస్ బోట్లు, టెంట్ సిటీలు మరియు ఎక్స్పీరియన్స్ సెంటర్లపై దృష్టి సారించామని చెప్పారు. రాష్ట్రంలో హౌసింగ్ అభివృద్ధికి ?19,751.61 కోట్ల చెల్లింపులను జనరేట్ చేసింది. పీఎంఏవై 2.0 కింద, అర్బన్ బీఎల్సీ కింద 40,410 ఇళ్లు మంజూరయ్యాయి, ?1010.25 కోట్ల ఆర్థిక కేటాయింపుతో. అయితే గ్రామీణ పథకం కింద ?1215.31 కోట్ల కేటాయింపుతో 81,021 ఇళ్లు అక్టోబర్ 2025లో మంజూరవుతాయి. సెప్టెంబర్ 2025 మూడవ వారం నాటికి 3.00 లక్షల ఇళ్ల 100% లక్ష్యాన్ని పూర్తి చేయాలని ప్రెజెంటేషన్లో చెప్పారు. జనవరి 2026 నాటికి 2.00 లక్షల ఇళ్లు మరియు జూన్ 2026 నాటికి మరో 5.00 లక్షల ఇళ్లు దశలవారీగా పూర్తి చేయాలి. సేవా రంగం అసాధారణ విభాగాల పనితీరును చూపించింది. ఆరు విభాగాలు అనగా స్టేట్ పోర్ట్స్ డైరెక్టరేట్, ఫైనాన్స్ సెక్రటేరియట్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ సెక్రటేరియట్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ మరియు రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ పర్ఫెక్ట్ ఎం గ్రేడ్లను సాధించాయి.. జిల్లాలలో, కాకినాడ 90 (ఎం)తో టాప్ పర్ఫార్మర్గా నిలిచింది, తర్వాత నందయాల (89, ఎ) మరియు ఎన్టీఆర్ (87, ఎ) స్థానాలలో నిలిచాయని చెప్పారు. ఈ సమగ్రమైన ప్రెజెంటేషన్ ఆంధ్రప్రదేశ్ యొక్క సమతుల్య ఆర్థిక వృద్ధి వ్యూహాన్ని చూపించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో బలమైన పారిశ్రామిక అభివృద్ధితో పాటు వ్యూహాత్మక సేవల రంగ విస్తరణ, రాష్ట్రాన్ని తయారీ మరియు సేవల ఆధారిత ఆర్థిక కార్యకలాపాలకు ప్రముఖ గమ్యస్థానంగా నిలిపిందని తెలిపారు.



# విజేతలను మాత్రమే ప్రపంచం గుర్తిస్తుంది

● బెంగళూరు శాటిలైట్ సెంటర్ ప్రాజెక్ట్స్ అసోసియేట్ డైరెక్టర్, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ వీ నాడగౌడ
● విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : ప్రపంచం ఎప్పుడూ కూడా విజేతలను మాత్రమే గుర్తిస్తుందని బెంగళూరులోని యూఆర్ రావ్ శాటిలైట్ సెంటర్ ప్రాజెక్ట్స్ అసోసియేట్ డైరెక్టర్, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ వీ నాడగౌడ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం ప్రఖ్యాత ఇంజినీరు, భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బెంగళూరులోని యూఆర్ రావ్ శాటిలైట్ సెంటర్ (ప్రాజెక్ట్స్) అసోసియేట్ డైరెక్టర్, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ వీ నాడగౌడ మాట్లాడుతూ అంతరిక్ష సాంకేతికత ప్రాధాన్యం గురించి విద్యార్థులతో పంచుకున్నారు. "ప్రపంచం వేగంగా మారిపోతోందని, ఈ మార్పుల మధ్య మన చుట్టూ ఏమి జరుగుతుందో గమనించడం ప్రతి విద్యార్థి బాధ్యతని తెలియజేసారు. సుస్థిర అభివృద్ధి కోసం విద్యార్థులు కొత్త ఆవిష్కరణలతో ముందుకు రావాలన్నారు. మీరు ప్రతి అవకాశాలను సద్వినియోగం చేసుకొని, అవసరమైన నైపుణ్యాలను సంపాదించాలన్నారు. "దేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని, ఇంజనీర్లు కేవలం సాంకేతిక పరిష్కారాలకే కాకుండా, సమాజ నిర్మాణానికి కూడా మూలస్తంభాలుగా నిలవాలన్నారు. ప్రతి విద్యార్థి 'థింక్ అవుట్ ఆఫ్ ది బాక్స్' అలవాటు చేసుకోవాలని, కొత్త ఆలోచనలతో ముందుకు సాగండి" అని ప్రేరేపించారు. "ఇంజనీరింగ్ విద్యార్థులు నేటి అవసరాలకు తగ్గట్టు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతలపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. భారతదేశానికి అవసరమైనది ఉద్యోగాల కోసం వెతికే యువత కాదు, ఉద్యోగాలను సృష్టించే ఇంజనీర్లు అవసరమని కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన హైదరాబాద్లోని స్కైరూట్ ఏరోస్పేస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సీవీఎస్ కిరణ్ అన్నారు. ఆ తర్వాత సమస్యను ఏ విధంగా పరిష్కరించగలమో ఆలోచించాలన్నారు. విద్యార్థులందరూ నిర్వహణ నైపుణ్యాలు, కమ్యూనికేషన్, టెక్నాలజీలను అప్డేట్ చేసుకోవాలన్నారు. ప్రపంచం ఇంత వేగంగా ముందుకెళ్తుందంటే దానికి కారణం ఇంజినీర్లేనని పేర్కొన్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమని, ఇంజినీరింగ్ విద్యార్థులంతా మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని సరికొత్త టెక్నాలజీలను ఆవిష్కరించాలన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి మాట్లాడుతూ ఇరిగేషన్ బ్లాక్ సిస్టమ్ అనే నూతన విధానాలను తీసుకువచ్చి వ్యర్థమైన నీటిని నిల్వ చేసి తిరిగి ఉపయోగించే విధంగా విశ్వేశ్వరయ్య కృషి చేశారని కొనియాడారు.

విశ్వేశ్వరయ్య సివిల్ ఇంజినీరుగా, ఆర్థికవేత్తగా, నీటి యాజమాన్య నిపుణుడిగా, డ్యాముల నిర్మాతగా, స్టేట్స్మన్గా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి దేశాభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ ఏడాది వృద్ధి రేటు లక్ష్యం 17.11 శాతం

● 2029కి 16.26 శాతం నమోదవుతుందని అంచనా
● ఇబ్బందులున్నా ఆర్థికంగా పరుగులు తీస్తున్న ఏపీ
● ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్రం ఆర్థికంగా పరుగులు తీస్తోందని ఆర్థిక శాఖ వెల్లడించింది. ఆ ఈ ఆర్థిక సంవత్సరం 17.11 శాతం వృద్ధి రేటు సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నామని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ వెల్లడించారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా సోమవారం రాష్ట్ర స్థూలోత్పత్తి (జీఎస్డీపీ)పైన ఆయన ప్రజంటేషన్ ఇచ్చారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేవలం 8.60 శాతం జీఎసడీపీ వృద్ధి రేటు నమోదు చేసుకున్న ఆంధ్రప్రదేశ్, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో వృద్ధి రేటు పరుగులు తీస్తోందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం 17,11 శాతం వృద్ధిరేటు సాధించాలన్నదే లక్ష్యమని, అలాగే 2028-209 ఆర్థిక సంవత్సరానికి 16.26 శాతం వృద్ధి రేటు నమోదవుతుందని అంచనా వేశారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే 19.18 శాతం వృద్ధి రేటు సాధించిందని, ఇది ఆలిండియా వృద్ధి రేటు 8.8 శాతం కంటే మించి 10.50 శాతం సాధించామని తెలిపారు. మొదటి త్రేమాసికంలో వ్యవసాయ రంగం రూ.81,496 కోట్లతో 13.52 శాతం, పరిశ్రమల రంగం రూ.92,843 కోట్లతో 23.25 శాతం, సేవల రంగం రూ.1,57,321 కోట్లతో 22.14 శాతం వృద్ధి రేటును నమోదు చేసుకుందన్నారు. గత ఆర్థిక సంవత్సరానికి ఈ సంవత్సరానికి మధ్య గణనీయమైన వృద్ధి రేటు సాధించనున్నట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.15,93,063 కోట్లతో 12.02 శాతం వృద్ధి రేటు నమోదు చేసుకుంటే ఈ ఆర్థిక సంవత్సరం దానికంటే ఎక్కువగా 18,65,704 కోట్లతో 17.11 శాతం వృద్ధి రేటు సాధించనున్నట్లు చెప్పారు. గ్రాస్ వేల్యూ యాడెడ్ (స్థూల విలువ జోడింపులో) గత ఏడాది 9.4 శాతం నమోదు కాగా, ఈ ఏడాది 10.76 శాతం నమోదైందన్నారు. తయారీ రంగంలో 10 శాతం వృద్ధి నమోదు చేస్తోందన్నారు. 2028-29 నాటికి ఈ వృద్ధి రేటు దాదాపుగా 30వేల కోట్లకు చేరుకోనుందని తాము అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ప్రతి నెలా 15వ తేదీ ముఖ్యమంత్రి ఆయా జిల్లాలు సాధిస్తున్న జీఎస్డీపీ వృద్ధి రేటు వివరాలను సమీక్షిస్తారని తెలిపారు. కాబట్టి జిల్లా కలెక్టర్లందరూ కూడా దీనిపైన ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని కోరారు.

# డీఎస్సీ ఫైనల్ సెలెక్షన్ లిస్ట్ విడుదల

● రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద పారదర్శక నియామక ప్రక్రియ ● 15,941 మంది పోస్టుల భర్తీ. ఇందులో 49.9% మహిళలు, 50.1% పురుషులు ● చారిత్రాత్మక రిజర్వేషన్లు అమలు - సబ్ క్లాసిఫికేషన్, స్పోర్ట్స్ పర్సన్స్కు 3%, వర్టికల్ డ మొట్ట మొదటి సారిగా హారిజాంటల్ రిజర్వేషన్ విధానం అమలు ● 150 రోజుల్లో భర్తీ ప్రక్రియ పూర్తి. 1000 కేసులు ఉన్నా ఆటంకం లేకుండా నిర్వహణ ● సెకండ్ లిస్ట్ లేదా వెయిటింగ్ లిస్ట్ ఉండదు, ఒక్క ఫైనల్ లిస్ట్ మాత్రమే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎంతో పారదర్శకంగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను కేవలం 150 రోజుల్లో పూర్తిచేసి, సెలెక్టెడ్ అభ్యర్థుల తుది జాబితాను నేను జారీ చేయడం జరిగిందని రాష్ట్ర పాఠశాల విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయరామ రాజు తో కలసి పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు చాలా శుభదినం అని, ఉపాధ్యాయులుగా ఎంపికైన అయిన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఫైనల్ సెలెక్షన్ లిస్ట్ అందరికీ అందుబాటులో ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా DSC-2025 నియామక ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిందని, ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద మరియు అత్యంత పారదర్శక ఉపాధ్యాయ నియామక ప్రక్రియ అని తెలిపారు. ఈ ప్రక్రియ 2024 జూన్ 13వ తేదీన జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు నంబర్ 27తో మొదలైందని చెప్పారు. ఎక్కువ మంది అభ్యర్థులకు అవకాశాలు కల్పించడానికి, ప్రభుత్వం అక్టోబర్ 2024లో రెండవసారిగా టెట్ పరీక్ష నిర్వహించిందని వివరించారు. వందకు పైన కేసులు పెట్టినా ఏ ఆటంకం లేకుండా, విమర్శలకు తావు లేకుండా DSCని నిర్వహించామని, కేవలం 150 రోజుల్లో మొత్తం భర్తీ ప్రక్రియ పూర్తి చేశామని వివరించారు. డ్రాఫ్ట్ కీ పై లక్ష 40 వేల అభ్యంతరాలు వచ్చినా అన్నిటినీ సమర్థంగా జవాబు ఇచ్చామని తెలిపారు. గవర్నమెంట్ ఆర్డర్ నంబర్ 77, తేదీ ఆగస్టు 2, 2023 కింద వర్టికల్ మరియు మొట్ట మొదటిసారిగా హారిజాంటల్ రిజర్వేషన్లను అమలు చేశామని చెప్పారు. ప్రాథమిక సమాధానాల కీ జులై 5న విడుదల చేసి, జులై 12 వరకు అభ్యంతరాలు స్వీకరించి, నిపుణుల సమీక్ష తర్వాత ఆగస్టు 1న ఫైనల్ కీ ప్రచురించామని వివరించారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు మరియు కొన్ని కేటగిరీలకు షిఫ్టుల కారణంగా (69 కేటగిరీలలో 9 కేటగిరీలకు), జాతీయంగా గుర్తించబడిన నార్మలైజేషన్ పద్ధతిని ఈ 9 కేటగిరీ పోస్టులకు అవలంబించామని చెప్పారు. అన్ని సెషన్లలో న్యాయబద్ధతను నిర్ధారించడానికి మెరిట్ జాబితాలను TET స్కోర్ల నుండి 20% వెయిటేజ్ మరియు DSC స్కోర్ల నుండి 80% వెయిటేజ్తో తయారు చేశామని వివరించారు. మిగిలిన 406 ఖాళీలు సంబంధిత కమ్యూనిటీలో అర్హత పొందిన అభ్యర్థుల అందుబాటులేకపోవడంతో భర్తీ కాలేదని, ఈ ఖాళీలను తదుపరి DSC నోటిఫికేషన్లో భర్తీ చేస్తామని వివరించారు. ఈ సెలెక్షన్ లిస్టులు జిల్లా విద్యా కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లు మరియు అధికారిక మెగా DSC వెబ్సైట్ (www.apdsc.apcfss.in)లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సెలెక్ట్ అయిన 15,941 మందిలో 7,955 మహిళలు మరియు 7,986 పురుషులు ఉన్నారని, అంటే 49.9% మహిళలు, 50.1% పురుషులు అని వివరించారు. మహిళలకు దాదాపు 50% సాధించడం హర్షనీయ విషయమని చెప్పారు. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ లిస్టు వెయిటింగ్ లిస్ట్ కానీ సెకండ్ లిస్ట్ కానీ ఉండదని స్పష్టం చేశారు. కార్యదర్శి మాట్లాడుతూ "మెగా DSC 2025 పారదర్శకత, సమైక్యత మరియు న్యాయబద్ధతలో కొత్త ప్రమాణాలను నిర్దేశించిందని, పదహారు వేలకు మించిన కొత్త ఉపాధ్యాయులు వర్క్ఫోర్స్లో చేరడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో మరియు మన పిల్లల భవిష్యత్తును రూపొందించడంలో చారిత్రాత్మక అడుగు వేస్తోంది" అని అన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, ఈ క్రింది ఫోన్ నంబర్లు (8125046997, 9398810958, 7995649286, 7995789286) ద్వారా సహాయం అందుబాటులో ఉందని వివరించారు.

## కరవు రహిత రాష్ట్ర సాధనే లక్ష్యం

● అన్ని రంగాలకు పుష్కలంగా నీరు అందివ్వాలి
● 88.99 శాతం మేర రిజర్వాయర్లు పూర్తి
● 2027 డిసెంబరుకల్లా పోలవరం పూర్తి
● భూగర్భజలాల మట్టం పెరుగుదలకు కృషి చేయాలి
● కలెక్టర్లకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్ సూచన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇది సాధించాలంటే అన్ని రంగాలకు పుష్కలంగా నీరు అందించాలని, అదే ఇప్పుడు మనముందున్న ప్రధాన లక్ష్యమని జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో జలవనరుల శాఖపైన ఆయన ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం వాతావరణంలో అనూహ్యమైన మార్పులొస్తున్నాయని, ఎప్పుడు వర్షం పడుతుందో, ఎప్పుడు వర్షాలు పడవో, ఎక్కడ మేఘ విస్ఫోటనం (క్లౌడ్ బర్స్ట్) జరుగుతుందో అంతుబట్టని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వాతావరణ మార్పుల్లో వస్తున్న ఈ అసమానతల మధ్య నీటి సంరక్షణ పెద్ద సవాలుతో కూడుకున్న పని అన్నారు. మన వద్ద ఉన్న నీటి వనరులను ఎలా సద్వినియోగం చేసుకోవాలన్నదానిపై కలెక్టర్లు దృష్టి సారించాలని సూచించారు. ఈ ఏడాది రాష్ట్రంలో 88.99 శాతం నిండాయని చెప్పారు. 1014.27 టీఎంసీల నీటి సామర్థ్యమున్న పెద్ద రిజర్వాయర్లలో ప్రస్తుతం 914.17 (90.13 శాతం) టీఎంసీల నీటి లభ్యత ఉందని, మధ్యతరహా రిజర్వాయల నీటి సామర్థ్యం 91.58 టీఎంసీలైతే, ప్రస్తుతం 53.52 (58.44 శాతం) టీఎంసీల నీటి లభ్యత ఉంది. ఈ రెండు రిజర్వాయర్లు కలిపి 1105.85 టీఎంసీల నీటి సామర్థ్యముంటే ప్రస్తుతం 967.69 టీఎంసీలు (87.51 శాతం) నీటి లభ్యత ఉందన్నారు. ఇది ఒక శుభ పరిణామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలోని 38,457 మీడియం ఇరిగేషన్ ట్యాంకులను అభివృద్ధి చేయాలని సంకల్పించామన్నారు. ఇప్పటికే 5,815 ట్యాంకులను పూర్తి చేశామని తెలిపారు. వీటిపైన జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భూగర్భ జలాల నీటి మట్టం పెంపుదలపైన దృష్టి సారించాలన్నారు. 7,762 గ్రామాల్లో భూగర్భ జలాల నీటి మట్టం 8 మీటర్ల కంటే దిగువన ఉన్నాయని, ఈ గ్రామాల్లో భూగర్భ జలాల రీఛార్జి చేయించే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

**2027కల్లా పోలవరం పూర్తి**

పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబరు నాటికల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. పనులు వేగవంతంగా చేపట్టి లక్ష్యానికంటే ముందుగానే జూన్ 2027 నాటికే పూర్తి చేయాలనే దిశగా జలవనరుల శాఖ పని చేస్తోందని వివరించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ఈ ఏడాది అక్టోబర్ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకన్నామని, దీనివల్ల అనకాపల్లి వరకు నీటిని తీసుకుపోగలమని చెప్పారు. ఈ పనులపైన కూడా కలెక్టర్లు శ్రద్ధ కనపరచాలన్నారు.

**3.21 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ**

రాష్ట్రంలోని వివిధ నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి మిగిలిపోయిన పనులు వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 7 ప్రాజెక్టులకు సంబంధించి మిగిలిపోయిన పనులను రూ.9221.4 కోట్లతో పూర్తి చేస్తామని దీని ద్వారా 3,21,826 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించనున్నామని తెలిపారు.

## ప్రతి మంగళవారం ఇండస్ట్రీ డే

● రూ.10లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపిన ప్రభుత్వంజిల్లాలో
● పెట్టుబడి పెట్టే ప్రతి పారిశ్రామికవేత్తతోనూ స్వయంగా మాట్లాడండి
● క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తక్షణం పరిష్కరించండి
● జీఎస్డీపీలో పారిశ్రామిక రంగానిది 44 శాతం వాటా ● ఈ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలి ● కలెక్టర్లకు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ సూచన




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ ఎస్ గ్రీవెన్స్ డే లాగానే ప్రతి మంగళవారం ఇండస్ట్రీడే కార్యక్రమం నిర్వహించాలని పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్. యువరాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర పారిశ్రామిక రంగానికి సంబంధించి ఆయన సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర జీఎస్డీపీలో 44 శాతం వాటా పారిశ్రామిక రంగమే అందిస్తోందన్నారు.

జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలు, సంస్థలతో జిల్లా కలెక్టర్లు స్వయంగా సంప్రదింపులు జరిపి క్షేత్ర స్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలు తెలుసుకుని వాటిని తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలు స్థాపించాలంటే ఎవరికైనా భూమి చాలా ముఖ్యమని, పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూ సేకరణకు జిల్లా కలెక్టర్లు అత్యంత ప్రధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వ భూములు లభ్యత లేనిచోట ప్రైవేటు భూములు సేకరించాలంటే వారితో మాట్లాడి ల్యాండ్ పూలింగ్ విధానంలో భూసేకరణ చేపట్టాలన్నారు. భూ సేకరణ విషయంలో జిల్లా కలెక్టర్లు సంక్లిష్టంగా కాకుండా కొంత సరళీకృతంగా పనిచేయాలన్నారు. ఆయా జిల్లాల్లో ప్రతి ప్రాజెక్టు గ్రౌండింగ్ అవ్వడానికి ఒక కాలపరిమితి పెట్టుకుని ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

# డిసెంబర్ నాటికీ గుంతల రహిత రహదార్లు

● 5,946 కిలో మీటర్ల రోడ్లలో గుంతలు పూడ్చడానికి మరో రూ.500 కోట్లు ● 4,229 కిలో మీటర్ల రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయి
● వీటి నిర్మాణానికి రూ.2వేల కోట్లు అవసరం ● పీపీపీ మోడ్లో 12,653 కిలో మీటర్ల రహదారులు
● వానాకాలంలో రహదారులకు ఎకోఫిక్స్ రక్ష ● రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ సంవత్సరం డిసెంబరు నెలకల్లా రాష్ట్రంలోని అన్ని రహదారులను గుంతల రహిత రహదారులుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకు జిల్లా కలెక్టర్లందరూ దృష్టి సారించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణ బాబు కోరారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన రాష్ట్రంలో రహదారుల పరిస్థితిపై ప్రజంటేషన్ ఇచ్చారు. రహదారులు చాలా ముఖ్యమైన అంశమని, జిల్లాల్లో గుంతల రహిత రహదారులుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం 19వేల కిలోమీటర్ల రోడ్లను రూ.860 కోట్ల వ్యయంతో గుంతల రహిత రహదారులుగా మార్చిందన్నారు. తదుపరి మరో 5946 కిలోమీటర్ల రోడ్లను గుంతల రహితదారులుగా మార్చడానికి రూ.500 కోట్లు మంజూరు చేశామన్నారు. 8744 కిలోమీటర్ల జాతీయరహదారులను కూడా గుంతలు రహిత రహదారులుగా మార్చామన్నారు. రాష్ట్రంలో 4223 కిలో మీటర్ల మేర రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయని, వాటిని బాగు చేయడానికి రూ.2వేల కోట్లు అవసరమవుతాయన్నారు. అలాగే పీపీపీ మోడ్లో 12,653 కిలో మీటర్ల రోడ్లను అభివృద్ధి




చేయనున్నామని చెప్పారు. మొదటి దశలో 18 రోడ్లు ఈ విధానంలో చేపట్టాలనుకున్నామని, ఇప్పటికే 12 రోడ్లు ఈ విధానంలో చేయడానికి అనుకూలంగా ఉన్నాయని గుర్తించామన్నారు. అలాగే ఎలాంటి భూ సేకరణ అవసరం లేకుండా ఉన్న రోడ్లను పీపీపీ మోడ్లో అభివృద్ధి చేయడానికి అనుకూలంగా 4 రోడ్లు ఉన్నాయని వాటిని తక్షణం ఈ విధానం కింద అభివృద్ధి చేయనున్నామని చెప్పారు.

**భూసేకరణపై దృష్టి సారించాలి**

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ ప్రధాన అవరోధంగా మారిందన్నారు. జిల్లాల్లో కలెక్టర్లు ఎక్కడెక్కడ భూ సేకరణ సమస్యలున్నాయో వాటిపైన దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 89 జాతీయ రహదారి ప్రాజెక్టులకు సంబంధించి 850 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉందని చెప్పారు. ఈ భూ సేకరణ వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలన్నారు.

**వానాకాలంలో ఎకోఫిక్స్ రక్ష**

వర్షా కాలంలో రోడ్లపైన గుంతలు పూడ్చడానికి ఎకోఫిక్స్ ను ఉపయోగించనున్నామన్నారు. సెంట్రల్ రోడ్ రీసెర్చి ఇన్సిటిట్యూట్ (సీఆర్ ఆర్ ఐ) సంస్థ రూపొందించిన ఈ ఎకోఫిక్స్ చాలా బాగా పనిచేస్తుందని, వర్షాకాలంలో గుంతలు పడిన చోట్ల దీంతో గుంతలు పూడ్చితే వర్షాలకు కొట్టుకుపోకుండా మంచిగా పనిచేస్తోందన్నారు. ఇప్పటికే దీన్ని మందడం, విజయవాడలో ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నామన్నారు. ఈ రెండు చోట్లా తమకు మంచి ఫలితాలు వచ్చాయన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రమంతటా ఎకోఫిక్స్తో గుంతలు పూడ్చనున్నామన్నారు. ఇదే సంస్థ సహకారంతో అనంతపురం జిల్లాలోని కోనవారిపల్లి-వంగనూరు రోడ్డును స్టీల్ స్లాగ్తో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలోనూ కనీసం ఒక ప్లాస్టిక్ రోడ్డు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.



# రమణీయ దృశ్యం అద్భుతః

జిండో ద్వీపంలో మిరాకిల్ సీ రోడ్ ఫెస్టివల్ నిర్వహించబడుతుంది. ఈ మార్గం సముద్ర మట్టానికి పైన ఉన్న సమయంలో, సందర్శకులు సముద్రం మధ్యలో నడిచి, అబలోన్ మరియు ఆక్టోపస్ వంటి సముద్ర ఆహారాన్ని తమ చేతులతో సేకరించవచ్చు. ఈ ఉత్సవంలో జిండో అరిరాంగ్, గ్యాంగ్ గ్సం గ్సు ల్లె , నామ్ డ్ డ్యూ లో రే మరియు జిండో స్సిగీట్ మూగ్‌ట్ వంటి అవ్యక్త సాంస్కృతిక వారసత్వ ప్రదర్శనలు మరియు కార్యకలాపాలు కూడా ప్రదర్శించబడతాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు గ్లోబల్ మ్యూజిక్ ట్రిప్, గ్లోబల్ సిరియం పోటీ మరియు ఈడిఎం నైట్ షో కోసం గ్లోబల్ జోన్లో గుమిగూడతారు.
ఈ ప్రకృతి కాంత చేసే కనులవిందు గురించి ఓ సారి పరికిస్తే...

**సంవత్సరానికి రెండుసార్లు చీలే సముద్రం**
**సుమారు 2.8 కిలోమీటర్ల పొడవు సహజ రహదారి ఏర్పాటు**
**"జిండో మిరాకిల్ సీ రోడ్"గా ప్రపంచానికి ప్రసిద్ధి**



ప్రకృతి ఎంత అద్భుతంగా మానవ హృదయాలను ఆశ్చర్యపరచగలదో చెప్పే ఉదాహరణగా నిలుస్తుంది దక్షిణ కొరియాలోని జిండో సముద్రం. ఇక్కడ సంవత్సరం లో రెండు సార్లు జరిగే ఒక అద్భుత ఘటన ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులను ఆకర్షిస్తోంది. సముద్రం సరిగ్గా రెండు భాగాలుగా చీలి, మధ్యలో ఒక భూమి తడి భూమిలా పైకి తేలి, ఒక సహజ బ్రిడ్జిలా ఏర్పడుతుంది. ఇది "జిండో మిరాకిల్ సీ రోడ్"గా ప్రపంచానికి ప్రసిద్ధి చెందింది. ఈ సహజ రహదారి సుమారు 2.8 కిలోమీటర్ల పొడవు ఉండి, 40 నుంచి 60 నిమిషాల పాటు మాత్రమే కనిపిస్తుంది. జిండో ద్వీపం నుంచి మోడో అనే చిన్న ద్వీపానికి ఈ పాదదారి మానవులను నడిపిస్తుంది. ఈ సమయంలో స్థానికులు, పర్యాటకులు వందలాది సంఖ్యలో అక్కడికి చేరి ఆ అపురూప దృశ్యాన్ని తిలకిస్తూ, ఫొటోలు, వీడియోలు తీసుకుంటారు.



ఈ ఉత్సవాన్ని స్థానికులు పెద్ద ఉత్సాహంతో జరుపుకుంటారు. పౌరాణిక కథల ప్రకారం, జిండో ద్వీపానికి చెందిన ఓ మహిళ గల్లంతైన తన కుక్కను వెతుకుతూ మోడో ద్వీపం వెళ్లేందుకు ప్రార్థిస్తే, సముద్రం చీలిపోయి ఈ దారి ఏర్పడిందని నమ్మకం. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం అక్కడ సాంప్రదాయ నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, ర్యాలీలు జరుగుతాయి. ఈ అద్భుతం చూసేందుకు మీరు సౌత్ కొరియా వెళ్లాలంటే, మార్చి లేదా సెప్టెంబర్ నెలల్లో పర్యటనను ప్లాన్ చేసుకోవాలి. జిండోకి చేరాక, ఈ అరుదైన సందర్భాన్ని ప్రత్యక్షంగా చూసే అవకాశం అందరికీ ఉండదు కాబట్టి, అప్పుడు జరిగే ఈవెంట్ డేట్స్‌ను ముందుగానే తెలుసుకొని ప్లాన్ చేసుకోవాలి. ప్రకృతి కడుపులో దాగిన ఈ అద్భుత దారిని చూసేందుకు ఓసారి జీవితంలో తప్పకుండా ప్రయత్నించాల్సిందే. ఇది మన మానవ అస్తిత్వానికి, ప్రకృతి మహిమకు మధ్యనున్న అద్భుతమైన సంబంధాన్ని గుర్తుచేస్తుంది.



ప్రతి వసంతకాలంలో, దక్షిణ కొరియాలోని జిండో మిరాకిల్ సీ రోడ్ ఫెస్టివల్ వేలాది మంది సందర్శకులను ఆకర్షిస్తుంది, ఇది మోషే ఎర్ర సముద్రాన్ని విడదీసిన బైబిల్ కథతో పోలిస్తే అరుదైన సహజ దృగ్విషయాన్ని చూడటానికి తరచుగా వస్తుంది. జిండో మరియు మోడో దీవులను కలిపే 1.7-మైళ్ల (2.8 కి.మీ) మార్గం యొక్క తాత్కాలిక ఆవిర్భావంపై కేంద్రీకృతమై ఉన్న ఈ కార్యక్రమం, సాంస్కృతిక సంప్రదాయాలు, స్థానిక సంప్రదాయాలు మరియు ఉత్కంఠభరితమైన దృశ్యాల యొక్క ప్రత్యేకమైన మిశ్రమాన్ని అందిస్తుంది.

కార్యకలాపాలు: సముద్ర రహదారిలో నడవడం మరియు మరిన్నిఉత్సవం ప్రధాన ముఖ్యాంశం సముద్ర రహదారి వెంట నడవడం, తక్కువ ఆటుపోట్ల సమయంలో వెల్లడైన ఇసుక దిబ్బ. నేషనల్ ఓషనోగ్రాఫిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రకారం, సముద్ర మట్టాలు టైడ్ చార్టులో కనీసం -30 కి పడిపోయినప్పుడు సముద్ర మార్గం అందుబాటులోకి వస్తుంది. జలాలు మళ్లీ పెరగడానికి ముందు సందర్శకులు ఒక గంట పాటు మార్గాన్ని అన్వేషించవచ్చు. ఈ కార్యక్రమంలో సాంప్రదాయ కొరియన్ సంగీతం, టార్చిలైట్ ఊరేగింపులు మరియు డ్రమ్మింగ్ సర్కిల్లు ఉంటాయి, ఇవి ఈ సందర్భానికి పండుగ మరియు మర్మమైన వాతావరణాన్ని జోడిస్తాయి.

ఉత్సవానికి వెళ్లేవారు క్లామ్ తవ్వడం, ఆక్టోపస్ పట్టుకోవడం మరియు స్థానిక సముద్ర ఆహార వంటకాలను నమూనా చేయడంలో కూడా పాల్గొనవచ్చు. సాంస్కృతిక ప్రదర్శనలు, చేతిపనుల మార్కెట్లు మరియు ఫోటో ఎగ్జిబిషన్లు అదనపు కార్యకలాపాలను అందిస్తాయి, ఇవి కుటుంబాలు, జంటలు మరియు ఒంటరి ప్రయాణికులకు అనుకూలంగా ఉంటాయి.

### జిండో మిరాకిల్ సీ రోడ్ ఫెస్టివల్ తేదీలు మరియు సమయం

జిండో మిరాకిల్ సీ రోడ్ ఫెస్టివల్లో ప్రతి ఒక్కరూ ఈ అద్భుతమైన దృగ్విషయాన్ని చూడవచ్చు, ఇది సాధారణంగా ఏప్రిల్ చివరిలో లేదా మే ప్రారంభంలో తక్కువ ఆటుపోట్లలో జరుగుతుంది. ఈ దృగ్విషయం కాలక్రమేణా ఆటుపోట్లతో ఏర్పడిన గులకరాళ్లు మరియు ఇసుక పేరుకుపోవడం వల్ల ఏర్పడింది, దీని వలన 2.8 కిలోమీటర్ల పొడవైన 40-60 మీటర్ల వెడల్పు గల రహదారి ఏర్పడింది, ఇది తీవ్ర తక్కువ ఆటుపోట్ల సమయంలో కనిపిస్తుంది. ఉదయం 6 గంటలకు నీరు నిస్సారంగా ఉన్నప్పుడు నడక ప్రారంభమవుతుంది, కానీ అది గంటలోపు పెరగడం ప్రారంభించవచ్చు, కాబట్టి ఊరేగింపును ఆస్వాదించడానికి ఎక్కువ సమయం ఉండదు. ఖచ్చితమైన సమయం వాతావరణం మరియు వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది, కాబట్టి సందర్శకులు ముందుగానే రావాలని ప్రోత్సహిస్తారు.



### స్థానం మరియు సమీప ఆకర్షణలు

ఈ ఉత్సవం దక్షిణ కొరియాలోని దక్షిణ జియోల్లా ప్రావిన్స్‌ని జిండో కౌంటీలో జరుగుతుంది. జిండో సియోల్కు దక్షిణంగా దాదాపు 230 మైళ్లు (370 కి.మీ) దూరంలో ఉంది మరియు బస్సు లేదా కారు ద్వారా చేరుకోవచ్చు. దగ్గరి ప్రధాన నగరం మోక్పో, దాదాపు గంట డ్రైవ్ దూరంలో ఉంది. మోక్పోలో మోక్పో నేచురల్ హిస్టరీ మ్యూజియం మరియు యుడల్ మౌంటైన్ పార్క్ వంటి అదనపు ఆకర్షణలు ఉన్నాయి.

### జిండో సీ ఫెస్టివల్ బూట్లు

సముద్ర మట్టం చాలా తక్కువగా ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల మార్గం యొక్క భాగాలు మీ మోకాళ్లపైకి వస్తాయి. మీరు ఇక్కడకు మొదటిసారి వస్తే, నా సలహాను బాగా పాటించండి! ఫెస్టివల్ బూట్లు కొనడం మంచిది. అవి కేవలం 8,000 వోన్లు మాత్రమే, మరియు వాటిని నిలబెట్టుకోవడానికి మీరు పై పట్టీలను మీ బెల్ట్ లూప్లలోకి లూప్ చేయవచ్చు. ఇది చాలా వెడల్పుగా ఉండే మార్గం కాదు మరియు సమీపంలోని చిన్న ద్వీపానికి నిస్సారంగా నడవడానికి కొంత సమయం పడుతుంది. మీ టార్చ్‌ని ఎల్లప్పుడూ పైకి మరియు దూరంగా ఉంచండి. నేను వెళ్ళినప్పుడు, శ్రద్ధ చూపని చాలా మంది మూరు?లు ఉన్నారు. సముద్రంలో ఉన్నప్పుడు మీ టార్చ్ ఆరిపోతే, చెత్తబుట్టలా ఉండకండి మరియు తీరప్రాంత రహదారి వెంట దానిని వేయకండి. మూడవ అతిపెద్ద ద్వీపాన్ని శుభ్రంగా ఉంచండి మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. ఈ పండుగ సంవత్సరానికి అర మిలియన్ల మంది సందర్శకులను ఈ అవ్యక్త సాంస్కృతిక వారసత్వానికి ఆకర్షిస్తుంది.



కొరియాలో వసంతకాలంలో ఉదయం చాలా చల్లగా ఉంటుంది. మధ్యాహ్నం నాటికి, వాతావరణం వేడెక్కుతుంది మరియు నా ఉత్తమ సలహా ఏమిటంటే పొరలు పొరలుగా దుస్తులు ధరించడం. జిండో మిరాకిల్ సీ రోడ్ ఫెస్టివల్ కోసం, మీరు ఉదయం సౌకర్యవంతమైన లెగ్గింగ్స్ లేదా షార్ట్స్ ధరించాలి. తడిసిపోయే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నందున, మార్చుకోవడానికి మరొక సెట్ దుస్తులను తీసుకురావాలి

వీలైనంత వేగంగా నడవాలి: ఇరుకైన సముద్ర మార్గం మరియు నీరు ఎక్కువసేపు నిస్సారంగా ఉండవు. మార్గం నుండి దూరంగా ఉండండి మరియు మీరు నడుము లోతు నీటిలో ఉన్నట్లు అనిపించవచ్చు. ప్రతి ఒక్కరూ ఇసుకను తన్నడంతో నీరు బురదగా మారుతుంది కాబట్టి దానిని చూడటం కూడా కష్టం. అంతేకాకుండా, ద్వీపం దూరాన్ని మూసివేయడానికి మీరు గాడిదను లాగవలసి వచ్చినప్పటికీ, ప్రజలు నెమ్మదిగా కదులుతారు. సైరన్లు మోగే సమయానికి మీరు ద్వీపానికి చేరుకోవాలి జిండో ద్వీపం కొరియా జాతీయ సంపదకు ప్రసిద్ధి చెందింది... జిండో కుక్క ఒక్క మనిషి



కుక్కగా పిలువబడే ఇవి తమ మానవులకు అత్యంత విశ్వాసపాత్రంగా ఉంటాయి మరియు ఇనుప సంకల్పం కలిగి ఉంటాయి. అవి వస్తువులను ట్రాక్ చేయడంలో చాలా మంచివి మరియు వేట కుక్కగా పెంచబడ్డాయి. అవి చాలా తెలివైనవి కాబట్టి, కుక్క మిమ్మల్ని గౌరవించాలని మరియు మిమ్మల్ని ఆల్ఫాగా చూడాలని మీరు బలమైన సంకల్పం కలిగి ఉండాలి. ఈ అందమైన జీవులు ఎంత అద్భుతంగా ఉన్నాయో చూపించడానికి వారు సాధారణంగా ఈ కొరియన్ పండుగలో జిండో కుక్క ప్రదర్శనలను నిర్వహిస్తారు.

ఉత్సవంలో ఉన్నప్పుడు, చాలా సరదా సంఘటనలు ఉన్నాయి! మొత్తం పండుగ వేదికలో మద్యం, ఆహారం మరియు ఇతర ట్రింకెట్లను విక్రయించే బూత్లు ఉన్నాయి. తాత ప్పాంగ్ కోరికను దేవుళ్ళు విన్నట్లే, బహుశా మీది కూడా కావచ్చు! దక్షిణ కొరియాలోని జిండో నిజాయితీగా కొరియన్ వసంతకాలంలో నిజంగా ప్రత్యేకమైన ప్రదేశం. జిండో మిరాకిల్ సీ పార్టింగ్ ఫెస్టివల్ మార్చిలో జరిగితే, కొరియాలో చెర్రీ పువ్వులు దాదాపు ఎల్లప్పుడూ దక్షిణ కొరియాలో మొదట వికసిస్తాయి. మీరు ఖచ్చితంగా ఈ అందమైన పువ్వులను చూడగలరు. వాటి మధ్య నడకను ఆస్వాదించడానికి ప్రయత్నించండి. కొరియన్లు వాటిని స్వచ్ఛత, ప్రేమ మరియు కొత్త ప్రారంభాలకు చిహ్నంగా చూస్తారు. కొరియాలో సందర్శించడానికి చాలా అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయి! జిండో సముద్ర విడిపోయే ఉత్సవం బహుశా నేను అనుభవించిన వాటిలో అత్యంత చక్కనిది, మరియు మీరు దానిని మీరే చూడాలని నేను సిఫార్సు చేస్తున్నాను!జిండో కౌంటీ పురాతన కాలం నుండి ఉంది, ఈ పోస్ట్ అనుబంధ లింక్లను కలిగి ఉంది, అంటే మీకు అదనపు ఖర్చు లేకుండా, గినా బేర్ బ్లాగును నిర్వహించడంలో సహాయపడటానికి నేను ఒక చిన్న కమిషన్ను ఇస్తాను. మీ మద్దతుకు ధన్యవాదాలు! మీ పేరు మరియు ఇమెయిల్ చిరునామాను నమోదు చేసి, మీ ఈజీ సియోల్ ట్రావెల్ గైడ్ను స్వీకరించడానికి దిగువ బటన్ను క్లిక్ చేయండి, తద్వారా మీరు స్థానికుడిలా ప్రయాణించవచ్చు!

**బి.వి.రమణ, 94407 40015**

## మొడర్న్ డే మోసెస్ మిరాకిల్



ఈ ప్రకృతి మహిమ ఏటా మార్చి లేదా ఏప్రిల్, అలాగే సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలల్లో ఒకసారి ఉంటుంది. ఈ సమయంలో సముద్రపు అలల మధ్య ఒడ్డునుంచి ద్వీపం వరకూ ఏర్పడే ఈ సహజ దారి చూడడానికి దేశవిదేశాల నుంచి వేలాది మంది సందర్శకులు హాజరవుతారు. ఈ అద్భుతం వెనుక కారణం సైంధవ ప్రభావమే. చంద్రుడి ఆకర్షణ శక్తి కారణంగా సముద్రపు నీరు వెనక్కి వెళ్లినప్పుడు సముద్రపు అడుగున ఉన్న మట్టి పైకి బయటపడుతుంది. ఫలితంగా సముద్రం రెండు భాగాలుగా విడిపోయినట్లు కనిపిస్తుంది. ఈ దృశ్యం కొంతవరకూ మోసెస్ మిరాకిల్ను తలపిస్తుంది, అందుకే దీనిని మొడర్న్ డే మోసెస్ మిరాకిల్ అని కూడా అంటారు.



## జిండో మిరాకిల్ సీ రోడ్ ఫెస్టివల్ చరిత్ర

ఈ దృగ్విషయం యొక్క నేపథ్య కథ పురాతన కాలం నుండి వచ్చింది, ప్రజలు ప్రకృతి దేవతలను పూజించారు. ఒకప్పుడు, జిండో ద్వీపం క్రూరమైన పులులచే దాడి చేయబడింది మరియు ఒక దురదృష్టకర మహిళ తప్ప అందరూ తప్పించుకున్నారు. ఆమె సముద్రం దగ్గర నిలబడి, పొరుగు ద్వీపానికి పారిపోవడానికి నీటిని తెరవమని సముద్ర దేవతను ప్రార్థించింది మరియు ఆమె ప్రార్థనలు వినబడ్డాయి. 1975 వరకు ఈ దృగ్విషయం ప్రపంచంలో అంతగా ప్రసిద్ధి చెందలేదు, ఆ సమయంలో ఫ్రాన్స్‌కు చెందిన ఒక ప్రయాణీకుడైన జర్నలిస్ట్ తరువాత అతను "మోసెస్ మిరాకిల్" అని పిలిచిన దానిని చూశాడు. ఇది ప్రపంచం నలుమూలల నుండి సందర్శకులను ఆకర్షించే ఒక ప్రత్యేకమైన విషయం.



# ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు అమన్ సెహ్రావత్ డిస్క్వాలిఫై



స్వర్ణ పతకం గెలవడమే లక్ష్యంగా ప్రపంచ ఛాంపియన్షిప్కు సిద్ధమైన భారత స్టార్ రెజ్లర్ అమన్ సెహ్రావత్కు ఊహించని షాక్ ఎదురైంది. గత ఏడాది పారిస్ ఒలింపిక్స్లో కాంస్య పతకం నెగ్గిన ఈ రెజ్లర్ అనర్హతకు గురయ్యాడు. తన వెయిట్ కేటగిరీలో అధిక బరువు వల్లే అతను ప్రతిష్టాత్మక ఛాంపియన్షిప్ నుంచి నిష్క్రమించాడు. సాధారణంగా.. పోటీలకు ముందు రెజ్లర్కు బరువును (వెయింగ్) చూస్తారు. 1.7 కేజీలు అధిక బరువు పురుషుల 57 కేజీల ఫ్రీస్టయిల్ కేటగిరీలో తలపడేందుకు సిద్ధమైన అమన్ ఉండాల్సిన బరువుకంటే ఏకంగా 1.7 కేజీలు (1700 గ్రాములు) అధిక బరువు ఉండటంతో నిర్వాహకులు డిస్క్వాలిఫై చేశారు. 'ఇది చాలా దురదృష్టకరం. అమన్లాంటి రెజ్లర్ తన బరువును అదుపులో ఉంచుకోకపోవడం ఆశ్చర్యపరుస్తోంది. బరువును తూచే వెయింగ్ మిషిన్పై అతను నిలబడితే 1.7 కేజీలు అధికంగా ఉన్నట్లు కనిపించింది. ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. అతను అంత బరువు ఎలా పెరిగాడో అర్థమవడం లేదు' అని జాగ్రెబ్లో ఉన్న భారత జట్టు అధికారి ఒకరు వెల్లడించారు. 100 గ్రాములు ఎక్కువ ఉన్నా కాగా యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యూడబ్ల్యూడబ్ల్యూ) నిబంధనల ప్రకారం ప్రపంచకప్, ర్యాంకింగ్ సిరీస్ టోర్నీల్లో ఉండాల్సిన బరువు కంటే రెండు కేజీల అదనపు బరువును కూడా అనుమతిస్తారు. అయితే ప్రపంచ చాంపియన్ షిప్, ఒలింపిక్స్లాంటి మెగా టోర్నీల్లో మాత్రం 100 గ్రాములున్నా వెంటనే అనర్హత వేటు వేస్తారు. నెల వ్యవధిలోనే గత నెల 25నే అమన్ జాగ్రెబ్కు చేరుకున్నాడు. పలువురు భారత రెజ్లర్లతో కలిసి ఈవెంట్ కోసం ముమ్మరసాధనలో నిమగ్నమయ్యాడు. కానీ ఇంత చేసీ కీలకమైన బరువును అదుపులో ఉంచుకోవడంలో విఫలమయ్యాడు. నెల వ్యవధిలోనే భారత బృందానికి ఇది రెండో డిస్క్వాలిఫై! మహిళా రెజ్లర్ నేహా సాంగ్వాన్ (59 కేజీల కేటగిరీ) గత నెల బల్గేరియాలో జరిగిన అండర్%-%20 ప్రపంచ చాంపియన్షిప్లో 600 గ్రాములు అధిక బరువు వల్ల అనర్హతకు గురైంది. నిజానికి ఆమె తాజాగా క్రొయేషియా రాజధాని జాగ్రెబ్లో జరుగుతున్న ఈవెంట్లో కూడా పాల్గొనేందుకు సీనియర్ జట్టుకు ఎంపికైంది. అయితే బరువు నియంత్రణలో పదేపదే నిర్లక్ష్యం వహిస్తున్న ఆమెను భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) ఈ టోర్నీ నుంచి తప్పించడంతో పాటు రెండేళ్ల నిషేధం కూడా విధించింది. ఆరోజు హృదయం ముక్కలు పారిస్ ఒలింపిక్స్లో భారత స్టార్ మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్ కష్టపడి ఒక్కో విజయంతో ఫైనల్కు చేరింది. ఓడినా కనీసం రజతం ఖాయమనుకుంటే... స్వర్ణ పతక పోరుకు నిమిషాల ముందు ఆమె కేవలం 100 గ్రాముల అధిక బరువుతో బంగారం లాంటి అవకాశాన్ని కోల్పోయింది. ఇది ఆమెనే కాదు భారత క్రీడాలోకానికే గుండె పగిలినంత పనైంది.

# జమైకా సెవిల్లెకు 100మీ స్వర్ణం

టోక్యో: ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్షిప్లో జమైకా కొత్త చిరుత ఒబ్లిక్ సెవిల్లె పురుషుల 100 మీటర్ల స్వర్ణం కైవసం చేసుకున్నాడు. ఆదివారం జరిగిన ఫైనల్ రేసును ఒబ్లిక్ 9.77 సెకన్లలో ముగించి అగ్రస్థానం దక్కించుకున్నాడు. ఉసెన్ బోల్ట్ (2016) తర్వాత ప్రపంచ చాంపియన్షిప్లో పసిడి పతకం నెగ్గిన తొలి జమైకా రన్నర్గా ఒబ్లిక్ సెవిల్లె నిలిచాడు. సెవిల్లెకు ఇదే వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కాగా... జమైకాకే చెందిన ఒలింపిక్ రజత పతక విజేత కిషానె థామ్సన్ (9.82 సెకన్లు) రజతం దక్కించుకున్నాడు. డిఫెండింగ్ చాంపియన్, అమెరికా అథ్లెట్ నోవా లైల్స్ (9.89 సెకన్లు) కాంస్యం గెలుచుకున్నాడు. 'ప్రపంచ చాంపియన్షిప్ పురుషుల 100 మీటర్ల పరుగులో ఉసెన్ బోల్ట్ తర్వాత జమైకా అథ్లెట్కు స్వర్ణం దక్కడం ఇదే తొలిసారి. ఈ టోర్నీ కోసం పూర్తి స్థాయిలో సన్నద్ధమయ్యా. సెమీస్లో నా ప్రదర్శనతో సంతృప్తిపడలేకపోయా. ఫైనల్లో శక్తినంతా కూడగట్టుకొని ప్రయత్నించా. నా పూర్తి సామర్థ్యంతో పరుగు తీస్తే... అందరికంటే ముందు నిలవగలనని విశ్వసించా' అని 24 ఏళ్ల సెవిల్లె వెల్లడించాడు. పోటీలో ఉన్న అందరిలో అత్యుత్తమ వ్యక్తిగత టైమింగ్ ఉన్న థామ్సన్ ఆరంభంలోనే వెనుకబడిపోయాడు. ఇక అక్కడి నుంచి ఏ దశలోనూ సెవిల్లెను వెనక్కి నెట్టలేకపోయిన ఈ జమైకా అథ్లెట్ రెండో స్థానంతో సంతృప్తి పడాల్సి వచ్చింది. మహిళల 100 మీటర్లలో అమెరికా అథ్లెట్ మెలిస్సా జెఫర్సన్ వుడెన్ విజేతగా నిలిచింది. ఫైనల్లో మెలిస్సా 10.61 సెకన్లలో లక్ష్యాన్ని చేరి విజేతగా అవతరించింది. ప్రపంచ చాంపియన్షిప్లో ఇది సంయుక్తంగా అత్యుత్తమ టైమింగ్ కాగా... రెండో స్థానంలో నిలిచిన టీనా క్లాటన్ కంటే 0.15 సెకన్ల ముందే మెలిస్సా రేసు పూర్తి చేసింది. వరల్డ్ చాంపియన్షిప్ పోటీల్లో ఇదే అత్యధిక గెలుపు వ్యత్యాసం. జమైకాకు చెందిన టీనా క్లాటన్ (10.76 సెకన్లు), జూలియన్ అల్ఫ్రెడ్ (10.84 సెకన్లుబీ సెయింట్ లూసియా) వరుసగా రజత, కాంస్యాలు దక్కించుకున్నారు. జమైకా స్టార్ అథ్లెట్



షెల్లీ ఆన్ ఫ్రెజర్ ప్రైస్ 11.3 సెకన్లతో ఆరో స్థానానికి పరిమితమైంది. రెండో రోజు పోటీలు ముగిసేసరికి అమెరికా 5 స్వర్ణాలు, ఒక కాంస్యంతో మొత్తం 6 పతకాలు సాధించి పట్టిక అగ్రస్థానంలో కొనసాగుతుండగా... కెన్యా (2 స్వర్ణాలు), జమైకా (1 స్వర్ణం, 2 రజతాలు) వరుసగా రెండో, మూడో స్థానాల్లో ఉన్నాయి. కెనడా, ఫ్రాన్స్, స్పెయిన్ కూడా ఒక్కో పసిడి పతకం ఖాతాలో వేసుకున్నాయి.

# జర్మనీలో వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్‌గేమ్స్-2025



కిడ్నీ మార్పిడి జరిగినా వెనకడుగు వేయకుండా ముంబయికి చెందిన కుర్రాడు ప్రపంచ పోటీల్లో రెండు స్వర్ణాలు సాధించాడు. జర్మనీలో వరల్డ్ ట్రాన్స్ప్లాంట్ గేమ్స్-2025లో పతకాలు కొల్లగొట్టాడు. భారత్ నుంచి ఈ ఘనత సాధించిన పిన్నవయస్కుడిగా చరిత్ర సృష్టించారు. మహారాష్ట్రలోని హీరానందాని స్కూల్లో 9వ తరగతి చదువుతోన్న ఇషాన్ అనేకర్ కు 10 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు కిడ్నీ సమస్య తలెత్తింది. తండ్రి కిడ్నీ ఇవ్వడంతో మళ్లీ కొత్త జీవితాన్ని ప్రారంభించాడు. చిన్న వయసులోనే ప్రాణగండాన్ని దాటిన అతడు.. తనకెంతో ఇష్టమైన స్విమ్మింగ్ వైపు మళ్లీ దృష్టిసారించాడు. ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకుంటూ కఠిన శిక్షణ తీసుకున్నాడు. ఇటీవల జర్మనీలోని డ్రెస్డెన్లో జరిగిన ఈత పోటీల్లో 100మీ ఫ్రీస్టైల్, 200 మీ ఫ్రీస్టైల్లో స్వర్ణాలు సాధించాడు. 50మీ బటర్ఫ్లైలో వెండినీ సొంతం చేసుకున్నాడు. ఇక్కడ మరో విశేషం ఏంటంటే.. ఇషాన్ తండ్రి అనంత్ కూడా ఈ క్రీడల్లో పాల్గొన్నాడు. డాట్స్, పెంటాక్ గేమ్స్లో రెండు వెండి పతకాలు సొంతం చేసుకున్నాడు. వాళ్లిద్దరు భారత్కు ఐదు మెడల్స్ తెచ్చిపెట్టారు. ఈ వరల్డ్ ట్రాన్స్ప్లాంట్ గేమ్స్ కు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ గుర్తింపు ఉంది. ట్రాన్స్ప్లాంట్ వల్ల ప్రాణాలతో బయటపడినవారిని ప్రోత్సహించేందుకు, అవయవదానం పట్ల అవగాహన కల్పించేందుకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వీటిని నిర్వహిస్తుంటారు. ఈసారి ఆగస్టు 17 నుంచి 24 మధ్య డ్రెస్డెన్లో జరిగిన ఈ పోటీల్లో 60 దేశాల నుంచి 1600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. భారత్ తరఫున 49 మంది ప్రాతినిధ్యం వహించగా.. 16 స్వర్ణాలతో కలిపి 63 పతకాలను దక్కించుకున్నారు.

# లిల్లే టాప్‌కు బార్కోలా డబుల్‌తో విజయం

ఆదివారం జరిగిన లీగ్ 1లో బ్రాడ్లీ బార్కోలా బ్రేస్ తో పారిస్ సెయింట్-జర్మైన్ జట్టు లెన్స్ పై 2-0 తేడాతో విజయం సాధించింది, అయితే రెండవ అర్ధభాగంలో కైలియన్ ఎంబప్పే సోదరుడు ఈథన్ గోల్ చేసి లిల్లేకు చివరి వరకు విజయం అందించాడు. ఈ ఫలితం %ల్లూ+%ని తిరిగి పట్టికలో అగ్రస్థానానికి పంపింది, ప్రస్తుత ఛాంపియన్లు ఈ సీజన్లో నాలుగు మ్యాచ్లలో నాలుగో విజయాన్ని సాధించారు. అయితే, వచ్చే వారం %ల్లూ+% ఛాంపియన్స్ లీగ్ డిఫెన్స్ ప్రారంభం కావడానికి ముందు ఈ మ్యాచ్ కోచ్ లూయిస్ ఎన్రిక్కు మరింత గాయాల తలనొప్పులను తెచ్చిపెట్టింది, ఖ్విచా క్వారట్స్?లియా, లీ కాంగ్-ఇన్ మరియు లూకాస్ బెరాల్డో అందరూ కుంటుతూ ఉన్నారు. గత వారం ఫ్రాన్స్ డ్యూటీలో ఉన్నప్పుడు ఈ జంట నాక్స్ తీసుకున్న తర్వాత, ఈ ముగ్గురూ స్టార్ అటాకర్లు ఉస్మానే డెంబెలే మరియు డిజైర్ డౌలతో చికిత్స పట్టికలో చేరారు."దురదృష్టవశాత్తూ, క్వారాను మొదటి అర్ధభాగంలో టాకిల్ చేశారు మరియు కొనసాగించలేకపోయారు. కాంగ్-ఇన్ విషయంలో ఇది అంత తీవ్రంగా కనిపించడం లేదు, కానీ బెరాల్డో పరిస్థితి దారుణంగా ఉన్నట్లు కనిపిస్తోంది" అని లూయిస్ ఎన్రిక్ బీన్ స్పోర్ట్స్తో అన్నారు. అయితే, స్పానియార్డ్ క్లబ్ యొక్క అనారోగ్య జాబితా పెరగడం సంక్షోభాన్ని కలిగించదని నొక్కి చెప్పాడు."ఇది అందరికీ జరుగుతుంది. మా వద్ద గాయపడిన ఆటగాళ్లు ఉన్నందున ఇది మాకు కొంచెం కష్టమైన సమయం. మేము (పరీక్ష) ఫలితాల కోసం వేచి ఉండాలి," అని అతను చెప్పాడు, తన ఛార్జీలు "ఒక జట్టుగా అలవాటు పడే మరియు స్పందించే సామర్థ్యాన్ని" కలిగి ఉన్నాయని జోడించే ముందు.బార్కోలా 20 గజాల నుండి సొగసైన కర్లింగ్ ముగింపుతో పావుగంటలో %ల్లూ+%ని ముందుకు పంపాడు.ఆతిథ్య జట్టుకు మొదటి ప్రమాదం స్టార్ వింగర్ క్వారట్స్?లియా రూపంలో వచ్చింది, అతను దూడ గాయంతో 30 నిమిషాలకే ఆట నుండి తప్పుకున్నాడు, బుధవారం అట్లాంటాతో జరిగిన యూరోపియన్ ఘర్షణకు అతని ఉనికిపై సందేహాన్ని కలిగించాడు.బార్కోలా హాఫ్ టైమ్ తర్వాత ఆరు నిమిషాలకు ఎడమ నుండి డ్రైవ్ చేసి, గోల్ కీపర్ రాబిన్ రిస్సర్ డైవ్ దాటి దూరం నుండి కుడి పాదం ముగింపును బాణం చేయడం ద్వారా %ల్లూ+% ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు.మొదటి మిడ్ఫీల్డర్ లీ, అప్పటి డిఫెండర్ బెరాల్డోను భర్తీ చేయాల్సి వచ్చినప్పుడు %ల్లూ+% యొక్క గాయం బాధలు పెరిగాయి.లిల్లే లేట్ షో అంతకుముందు, 18 ఏళ్ల ఈతాన్ ఎంబప్పే గాయం సమయానికి ఎనిమిది నిమిషాల ముందు వాలీ చేసి లిల్లేకు టౌలౌస్పై 2-1 తేడాతో హోమ్ విజయాన్ని అందించాడు, ఆతిథ్య జట్టు 90 పాయింట్లను దాటిన సమయంలో గోల్ చేసింది.నబిల్ బెంటాలెబ్ గాయం సమయం ప్రారంభంలోనే పెనాల్టీని మార్చాడు, ఎంబాప్పే ఆలస్యంగా గెలిచిన ఆటగాడిని ఓడించాడు.టౌలౌస్ 80 నిమిషాల్లో 10 మంది పురుషులకు తగ్గించబడిన తర్వాత, కోచ్ బ్రూనో జెనెసియో ప్రవేశపెట్టిన ఆలస్యంగా ప్రత్యామ్నాయాల సౌకర్యార్థం రెండు గోల్స్ వచ్చాయి.తన అన్నయ్య కైలియన్ రియల్ మాడ్రిడ్కు క్రూరమైన ఉచిత బదిలీ నేపథ్యంలో %ల్లూ+% నుండి నిష్క్రమించిన తర్వాత, ఎంబప్పే గత సంవత్సరం జూలైలో లిల్లేలో చేరాడు. 2020/21 లీగ్ 1 విజేతల కోసం మిడ్ఫీల్డర్ తన 11వ లీగ్ ప్రదర్శనలో ఒసామే సహ్రాయి స్టాండ్-అప్ క్రాస్ను నిస్సహాయ విజిటింగ్ గోల్ కీపర్ని దాటి ఫార్ పోస్ట్ వద్ద ఘోస్టా వెళ్లి కొట్టాడు."గత సంవత్సరం నాకు కొంచెం కష్టమైన సంవత్సరం, చాలా గాయాలు ఉన్నాయి" అని ఎంబప్పే అన్నారు. "గోల్తో తిరిగి రావడం, నిజాయితీగా చెప్పాలంటే, కొత్త సీజన్ను ప్రారంభించడానికి ఇంతకంటే మంచి మార్గం లేదు ."లిల్లే




చివరి ప్రదర్శనకు ముందు రెండవ వ్యవధి ప్రారంభంలో ఫ్రాంక్ మాగ్రి టౌలౌస్ తరపున స్కోరింగ్ను ప్రారంభించాడు.చివరిసారిగా విజయం సాధించడం వలన లిల్లే 10 పాయింట్లతో లీగ్ 1 పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది, %ల్లూ+% గెలిచి వారిని రెండవ స్థానానికి నెట్టింది.వారాంతంలో 100 శాతం రికార్డును కలిగి ఉన్న ఏకైక క్లబ్ అయిన లియాన్, రెన్నెస్ చేతిలో 3-1 తేడాతో ఓడిపోయింది.లిల్లేలో జరిగిన దానికి చాలా పోలికగా, ఆ జట్టు ఒక గోల్ ఆధిక్యంలో ఉండి, ఆ తర్వాత 10 గోల్స్కు తగ్గి చివరికి చివరి గోల్స్లో ఓడిపోయింది.కోరెంటిన్ టోలిస్సో లియోన్ తరపున తొలి గోల్ చేశాడు, 75 నిమిషాల్లో టైలర్ మోర్టన్ రెడ్ గోల్ చేశాడు.ఐదు నిమిషాల తర్వాత ఆంథోనీ రౌల్ట్ సమం చేశాడు, 93వ నిమిషంలో రెమీ డెస్చాంప్స్ చేసిన సొంత గోల్ మరియు గాయం సమయం యొక్క ఐదవ నిమిషంలో మొహమ్మద్ కాడర్ మీట్ స్ట్రైక్ రెన్నెస్ తరపున పాయింట్లు సాధించాడు."పదకొండు మందిపై పది, ఇది కఠినమైనది, క్రూరమైనది, నిరాశపరిచింది... వారు మా నుండి ఏదో దొంగిలించారని మేము భావిస్తున్నాము" అని లియోన్ అసిస్టెంట్ కోచ్ జార్జ్ మాసియల్ అన్నారు.మిగతా చోట్ల, జోక్విన్ పానిచెల్లి 92వ నిమిషంలో స్పాట్ కిక్తో లియామ్ రోసెనియర్ యువ స్ట్రాస్బోర్గ్ జట్టు లె హావ్రేతో జరిగిన మ్యాచ్లో 1-0 తేడాతో విజయం సాధించింది.పారిస్ %ఖీజ% జట్టు ఈ సీజన్లో తమ రెండవ విజయాన్ని నమోదు చేసుకుంది, దిగువన ఉన్న బ్రెస్ట్పై 2-1 తేడాతో ఆధిక్యంలో ఉంది, అయితే అత్యుత్తమ మెట్జ్ జట్టు యాంగర్స్తో 1-1తో డ్రా చేసుకుంది.

# ఆఫ్ఘాన్ స్టార్ నవీన్ ఔట్





ఆసియా కప్ 2025లో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఆఫ్ఘనిస్తాన్కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. బంగ్లాదేశ్తో రేపు (సెప్టెంబర్ 16) జరుగబోయే కీలక మ్యాచ్కు ముందు స్టార్ పేసర్ నవీన్ ఉల్ హక్ గాయపడ్డాడు. గత కొంతకాలంగా భుజం నొప్పితో బాధపడుతున్న నవీన్ ఆసియా కప్ మొత్తానికే దూరమయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు నవీన్కు ప్రత్యామ్నాయంగా అహ్మదుల్లా అహ్మద్జాయ్ను ప్రకటించింది. ఇదివరకే రిజర్వ్ ప్లేయర్ల జాబితాలో ఉండిన అహ్మద్జాయ్ మెయిన్ జట్టులోకి ప్రమోట్ అయ్యాడు.కాగా, ఆసియా కప్ను ఆఫ్ఘనిస్తాన్ గెలుపుతో బోణీ కొట్టింది. టోర్నీ ఓపెనర్లో హాంగ్కాంగ్పై 94 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. రేపు బంగ్లాదేశ్తో జరుగబోయే మ్యాచ్ గెలిస్తే ఆఫ్ఘనిస్తాన్ సూపర్-4 దశకు చేరుకుంటుంది.ఈ టోర్నీలో ఆఫ్ఘన్లు.. శ్రీలంక, బంగ్లాదేశ్, హాంగ్కాంగ్తో పాటు గ్రూప్-బిలో ఉన్నారు. ప్రస్తుతం ఆఫ్ఘనిస్తానే గ్రూప్-బి టాపర్గా ఉంది. ఆ జట్టు అద్భుతమైన రన్రేట్తో పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్లో ఉంది. శ్రీలంక, బంగ్లాదేశ్ ఆఫ్ఘనిస్తాన్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. హాంగ్కాంగ్ ఆడిన రెండు మ్యాచ్లో ఓడి చిట్టచివరి స్థానంలో ఉంది.గ్రూప్-ఏ విషయానికొస్తే.. ఈ గ్రూప్లో భారత్, పాక్, ఒమన్, యూఏఈ జట్లు ఉన్నాయి. ఆడిన రెండు మ్యాచ్లో గెలిచిన భారత్ ఈ గ్రూప్ టాపర్గా ఉంది. పాకిస్తాన్, ఒమన్, యూఏఈ ఆతర్వాతి స్థానాల్లో ఉన్నాయి. నిన్న జరిగిన మ్యాచ్లో భారత్ పాక్ను చిత్తుగా ఓడించింది. టోర్నీలో ఇవాళ రెండు మ్యాచ్లు జరగనున్నాయి. యూఏఈ, ఒమన్ మధ్య మ్యాచ్ 5:30 గంటలకు మొదలైంది. రాత్రి 8 గంటలకు శ్రీలంక, హాంగ్కాంగ్ మ్యాచ్ జరుగుతుంది.

# భారత మహిళలకు 4 పతకాలు





ప్రపంచ బాక్సింగ్ చాంపియన్షిప్లో భారత మహిళా బాక్సర్లు నాలుగు పతకాలతో మెరిశారు. జైస్మీన్ లంబోరియా (57 కేజీలు), మీనాక్షి హుడా (48 కేజీలు) పసిడి పతకాలతో అదరగొట్టగా... నుపుర్ షెరాన్ (ప్లస్ 80 కేజీలు) రజత పతకం, పూజా రాణి (80 కేజీలు) కాంస్య పతకం సొంతం చేసుకున్నారు. ఆదివారం ముగిసిన ఈ మెగా ఈవెంట్లో హరియాణాకు చెందిన మీనాక్షి ఫైనల్లో 4-1తో పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత కిజైబీ నజిమ్ (కజకిస్తాన్)ను బోల్తా కొట్టించి తన కెరీర్లో చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది.గత జూలైలో జరిగిన ప్రపంచకప్ ఫైనల్లో కిజైబీ చేతిలో ఎదురైన పరాజయానికి మీనాక్షి ఈ గెలుపుతో బదులు తీర్చుకుంది. శనివారం అర్ధరాత్రి దాటాక జరిగిన 57 కేజీల ఫైనల్లో హరియాణాకే చెందిన జైస్మీన్ 4-1తో పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత జూలియా జెరెమెటా (పోలాండ్)ను ఓడించి విశ్వవిజేతగా అవతరించింది. 'నా అనుభూతిని మాటల్లో వర్ణించలేను. గత రెండు ప్రపంచ చాంపియన్షిప్లలో క్వార్టర్ ఫైనల్స్లో వెనుదిరిగాను. ఈసారి ఎలాగైనా విజేతగా తిరిగి రావాలనే లక్ష్యంతో నా ఆటతీరులో మార్పులు చేసుకొని అనుకున్న ఫలితాన్ని సాధించాను' అని జైస్మీన్ వ్యాఖ్యానించింది. ప్లస్ 80 కేజీల ఫైనల్లో నుపుర్ 2%-%3తో అగాటా కమర్స్కా (పోలాండ్) చేతిలో పోరాడి ఓడిపోయింది. 80 కేజీల సెమీఫైనల్లో పూజా రాణి 1%-%4తో ఎమిలీ (ఇంగ్లండ్) చేతిలో పరాజయం పాలై కాంస్య పతకాన్ని దక్కించుకుంది. 10 ప్రపంచ చాంపియన్షిప్ చరిత్రలో స్వర్ణ పతకాలు నెగ్గిన భారత మహిళా బాక్సర్లు. ఈ జాబితాలో మేరీకోమ్, నిఖత్ జరీన్, సరితా దేవి, జెన్నీ, లేఖ, నీతూ, లవ్లీనా, స్వీటీ బూరా, జైస్మీన్, మీనాక్షి ఉన్నారు.

# ఫైనల్లో భారత్ ఓటమి, రన్నరప్




హాంగ్జౌ (చైనా): వచ్చే ఏడాది జరిగే ప్రపంచకప్ మహిళల హాకీ టోర్నీకి నేరుగా అర్హత సాధించాలని ఆశించిన భారత జట్టుకు నిరాశే ఎదురైంది. ఆసియా కప్ టోర్నీలో భారత జట్టు రన్నరప్ ట్రోఫీతో సంతృప్తి పడింది. ఆతిథ్య చైనా జట్టుతో ఆదివారం జరిగిన జియాకి జాంగ్ (53వ నిమిషంలో) ఒక్కో గోల్ చేసి చైనాకు విన్నర్స్ ట్రోఫీతోపాటు ప్రపంచ కప్ బెర్తు అందించారు. మ్యాచ్ మొత్తంలో భారత్కు ఐదు పెనాల్టీ కార్నర్లు... చైనాకు ఆరు పెనాల్టీ కార్నర్లు రాగా... రెండు జట్లు ఒక్కో దానిని మాత్రమే సద్వినియోగం చేసుకున్నాయి. భారత క్రీడాకారిణి ఉదిత 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ' అవార్డును గెల్చుకుంది. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్లో ఫైనల్లో సలీమా టెటె నాయకత్వంలోని టీమిండియా 1-4 గోల్స్ తేడాతో ఓడిపోయింది. మ్యాచ్ మొదలైన తొలి నిమిషంలోనే లభించిన పెనాల్టీ కార్నర్ను నవ్నీత్ కౌర్ గోల్గా మలచడంతో భారత్ 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత చైనా పుంజుకోవడంతో భారత్ ఈ ఆధిక్యాన్ని కాపాడుకోవడంలో విఫలమైంది. 21వ నిమిషంలో జిజియా ఒయు గోల్తో చైనా స్కోరును 1-1తో సమం చేసింది. ఆ తర్వాత హాంగ్ లీ (41వ నిమిషంలో), మెరోంగ్ జు (51వ నిమిషంలో), జియాకి జాంగ్ (53వ నిమిషంలో) ఒక్కో గోల్ చేసి చైనాకు ఆసియా కప్ టోర్నీలో భారత జట్టు రన్నరప్ ట్రోఫీతో సంతృప్తి పడింది. ఆతిథ్య చైనా జట్టుతో ఆదివారం జరిగిన జియాకి జాంగ్ (53వ నిమిషంలో) ఒక్కో గోల్ చేసి చైనాకు విన్నర్స్ ట్రోఫీతోపాటు ప్రపంచ కప్ బెర్తు అందించారు. విన్నర్స్ ట్రోఫీతోపాటు ప్రపంచ కప్ బెర్తు అందించారు. మ్యాచ్ మొత్తంలో భారత్కు ఐదు పెనాల్టీ కార్నర్లు... చైనాకు ఆరు పెనాల్టీ కార్నర్లు రాగా... రెండు జట్లు ఒక్కో దానిని మాత్రమే సద్వినియోగం చేసుకున్నాయి. భారత క్రీడాకారిణి ఉదిత 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ' అవార్డును గెల్చుకుంది. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్లో జపాన్ 2-1తో దక్షిణ కొరియాను ఓడించింది.


# 'భద్రకాళి' యూనిక్ పొలిటికల్ థ్రిల్లర్- విజయ్ ఆంటోనీ



హీరో విజయ్ ఆంటోనీ 'మార్గన్' విజయం తర్వాత మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్ 'భద్రకాళి'తో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కనెక్ట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్, రాణా దగ్గుబాటి స్పిరిట్ మీడియాతో కలిసి గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ... భద్రకాళి సినిమాతో మీ అందరి ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది. అరుణ్ ప్రభు గారు లాంటి డైరెక్టర్ తో వర్క్ చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. పదేళ్ల క్రితమే ఆయన తీసిన అరువి సినిమా చూశాను .అద్భుతమైన సినిమా. నా అభిప్రాయం ప్రకారం ఇండియాలో టాప్ టెన్ డైరెక్టర్స్ లో ఆయన ఒకరు. చాలా టాలెంటెడ్ పర్సన్. ఈ సినిమాతో పాన్ ఇండియా ఆయన విజన్ రీచ్ అవుతుంది. కచ్చితంగా ఈ సినిమా అందరికీ కనెక్ట్ అవుతుంది. నిర్మాత రామ్ గారు నాకు మంచి స్నేహితులు. చాలా సపోర్ట్ చేశారు. వారితో కలిసి మరిన్ని సినిమాలు చేయాలని భావిస్తున్నాం. రచయిత భాష శ్రీ గారు తెలుగు సంబంధించి అన్ని బాధ్యతలు తీసుకున్నారు. చాలా అద్భుతమైన మాటలు రాశారు. హీరోయిన్స్ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. మాకు ఎంతగానో సపోర్ట్ చేసిన సురేష్ ప్రొడక్షన్స్ సురేష్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆయన సపోర్ట్ వల్లే ఆంధ్ర తెలంగాణలో ఇంత గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. మా టీంలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. సెప్టెంబర్ 19న ఈ సినిమాని చాలా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. కచ్చితంగా ఈ సినిమా మిమ్మల్ని డిసప్పాయింట్ చేయదు.

నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ.. భద్రకాళి సినిమాని తెలుగు రాష్ట్రాల్లో డిస్ట్రిబ్యూట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. విజయ్ ఆంటోనీ గారు మల్టీ టాస్కింగ్ ని చాలా అద్భుతంగా చేస్తూ మంచి ప్రోడక్ట్స్ అందిస్తున్నారు. ఈ క్రమశిక్షణ ఆయన్ని గొప్పస్థాయికి తీసుకు వెళుతుంది. రామాంజనేయులుకి ఆల్ ది వెరీ బెస్ట్. అరుణ్ వెరీ గుడ్ ఫిలిం మేకర్. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. థాంక్యూ సో మచ్.

# నవంబర్ 7న 'జటాధర'



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హై-ఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటివల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్ గా వైరల్ అయ్యింది. మూవీ మేకర్స్ తాజాగా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. విజువల్ స్పెక్టకిల్ జటాధర నవంబర్ 7, 2025న గ్రాండ్ గా రిలీజ్ అవుతోంది. రిలీజ్ డేట్ పోస్టర్ డివైన్ ఎనర్జీతో అదిరిపోయింది. సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా తో పాటు దివ్యా ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, సుభలేఖ సుధాకర్ లాంటి అద్భుత తారాగణం స్క్రీన్‌పై కనువిందు చేయనున్నారు. జీ స్టూడియోస్ సీబీఓ ఉమేష్ కుమార్ బన్సాల్ మాట్లాడుతూ.. "జటాధర సాధారణ సినిమా కాదు, ఇది ఒక గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. స్కేల్, స్టోరీటెల్లింగ్, విజన్ పరంగా ఆడియన్స్‌ను ఒక కొత్త లోకంలోకి తీసుకెళ్తాం. ప్రేరణ అరోరా మాట్లడుతూ "రుస్తమ్ తర్వాత జీ స్టూడియోస్‌తో మరోసారి కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమా గ్లోబల్ లెవెల్‌లో ప్రజెంట్ చేస్తున్నాం. ఇది ఎమోషనల్‌గా , విజువల్‌గా రేర్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. డైరెక్టర్స్ అభిషేక్ జైస్వాల్, వెంకట్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "జటాధర ఒక ఫోక్ టేల్ నుంచి పుట్టిన అద్భుతమైన కథ. డివైన్ పవర్, కాస్మిక్ డెస్టినీ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించబోతోంది.

# మన కల్చర్‌ను కాపాడుకునేలా 'వీర చంద్రహాస'



మంచి టేస్ట్ ఉన్న ప్రొడ్యూసర్‌గా రాధాకృష్ణకు గుర్తింపు ఉంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన 'వేద', ప్రజ్వల్ దేవరాజ్ నటించిన 'రాక్షస' చిత్రాలను తెలుగులో రిలీజ్ చేసిన ఆయన.. తాజాగా 'వీర చంద్రహాస' తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. సెప్టెంబర్ 19న తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రం గ్రాండ్ గా థియేటర్స్ లో విడుదలవుతోంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రవి బస్రూర్ మాట్లాడుతూ.."ఇదొక రూటెడ్ స్టోరీ. యక్షగానం కల్చర్ ను రిప్రజెంట్ చేసేలా ఉంటుంది. ఈ సినిమా నా 12 సంవత్సరాల కల. విజయం సాధించిన ప్రతి ఒక్కరి స్టోరీ ఇది. జీరో నుంచి హీరోగా ఎలా అవుతారు అనే డెడికేషన్ ఈ కథలో ఉంటుంది. ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యేలా సినిమా ఉంటుంది. జేమ్స్ దబ్బ్యా కొమ్ము మాట్లాడుతూ.."లెజెండ్రీ మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ గారితో స్టేజ్ షేర్ చేసుకోవడం చాలా గర్వంగా ఉంది. మ్యూజిక్ కంటే నాకు చాలా ప్యాషన్. బెంగళూరు తో నాకు ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఇప్పుడు ఆ ప్లేస్ నుంచి వచ్చిన సంగీత దర్శకుడితో వర్క్ చేయడం నాకు మెమొరబుల్ ఎక్స్పీరియన్స్. రవి బస్రూర్ అంటే.. ఒక ఇన్స్టిట్యూషన్. ఆయన సొసైటీ మీద ప్రేమ ఉన్న వ్యక్తి. బస్రూర్ అనే విలేజ్ కి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. అలాంటి వ్యక్తితో ట్రావెల్ చేయడం చాలా సంతోషంగా ఉంది. సెప్టెంబర్ 19 విడుదలవుతున్న ఈ చిత్రం కచ్చితంగా అందర్నీ అలరిస్తుందని నమ్ముతున్నాం" అని చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సురేష్, పి ఆర్ ఓ హర్ష పాల్గొన్నారు.

# 'ఓజీ' 'గన్స్ ఎన్ రోజెస్' విడుదల



ఇటీవల 'ఓజీ' చిత్రం నుండి విడుదలైన 'ట్రాన్స్ ఆఫ్ ఓమి' సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆ తుఫాను నుండి అభిమానులు ఇంకా బయటకు రాకముందే, 'గన్స్ ఎన్ రోజెస్' అనే మరో సంచలన గీతంతో 'ఓజీ' చిత్ర బృందం తిరిగి వచ్చింది. ఈ గీతం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సంచలనాలు సృష్టిస్తోంది. సంగీత సంచలనం తమన్ ఎస్ స్వరపరిచిన ఈ పాట, శ్రోతలను 'ఓజీ' యొక్క ఉత్కంఠభరితమైన, యాక్షన్-ప్యాక్డ్ ప్రపంచంలోకి లోతుగా తీసుకెళుతుంది. తమన్ తనదైన స్వరకల్పనతో మరో అగ్ని తుఫానుని సృష్టించారు. ఉరుములను తలపించే బీట్స్, పదునైన అమరికలతో మలిచిన 'గన్స్ ఎన్ రోజెస్' గీతం.. చిత్ర కథ యొక్క తీవ్రత మరియు స్థాయిని సంపూర్ణంగా సంగ్రహిస్తుంది. థమన్ యొక్క అత్యున్నత సంగీత నైపుణ్యం ఈ గీతాన్ని.. 'ఓజీ' ప్రపంచం యొక్క నాడి, శక్తి మరియు చీకటిని ప్రతిబింబించే గొప్ప ధ్వని అనుభవంగా మార్చింది. ప్రతి గమనిక, ప్రతి లయ ఈ చిత్రంపై అభిమానుల ఆసక్తిని, అంచనాలను రెట్టింపు చేసేలా ఉంది. 'ట్రాన్స్ ఆఫ్ ఓమి' యొక్క అద్భుతమైన విజయం తర్వాత విడుదలైన ఈ 'గన్స్ ఎన్ రోజెస్' గీతం.. సినిమాపై అంచనాలను మరోస్థాయికి తీసుకొని వెళ్ళింది. ఈ గీతం 'ఓజీ' ప్రపంచంలోకి దూసుకెళ్లి.. దాని గందరగోళం, భావోద్వేగాలు మరియు భారీ యుద్ధాలను అన్వేషిస్తుంది. ఇది సినిమా గుర్తింపులో ఒక అంతర్భాగంగా మారింది. ఇది కేవలం పాట కాదు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పోషించిన శక్తివంతమైన పాత్ర గంభీర యొక్క క్రూరమైన ప్రపంచం మరియు అతని చుట్టూ ఉన్న ప్రమాదకరమైన శక్తులను పరిచయం చేసే ఒక గ్లింప్స్. సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాకి ఇంకా 10 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో.. ప్రేక్షకుల్లో ఉత్సాహం నెలకొంది. అభిమానులు ఇప్పటికే సంబరాలు జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారు.

# మధ్యతరగతి అమ్మాయి జీవితం 'బ్యూటీ'- వర్ధన్



అంకిత్ కొయ్య, నీలఖి హీరో హీరోయిన్లుగా విజయ్ పాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యూటీ'. జీ స్టూడియోస్, మారుతీ టీం ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా 'బ్యూటీ' మూవీని నిర్మించారు. ఈ సినిమాకు 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వహించారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, పాటలు అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో నేడు సినిమా దర్శకుడు జె.ఎస్.ఎస్. వర్ధన్ మీడియాతో ముచ్చటించి మీడియా ప్రతినిధులు అడిగిన వాటికి సమాధానాలు తెలిపారు.

**మీ గురించి, మీ నేపథ్యం చెప్పండి..**

నా పేరు శివ సాయి వర్ధన్. మాది నెల్లూరు. సినిమాల్లోకి రావాలని ఇంజనీరింగ్ అప్పుడు ఫిక్స్ అయ్యాను. ఫైనాన్షియల్ సమస్యల వల్ల ఐటి జాబ్ చేశాను మొదట. ఐటి జాబ్ చేస్తూ 2016లో గీతా సుబ్రహ్మణ్యం సిరీస్ చేశాను. అది మంచి పేరు తెచ్చింది. ఆ తర్వాత పెళ్లిగోల సిరీస్ రెండు సీజన్స్ చేశాను. ఆ తర్వాత ఆహాలో గీత సుబ్రహ్మణ్యం సిరీస్ రెండు సీజన్స్ చేశాను. ఆ తర్వాత నిహారిక గారు పిలిచి హలో వరల్డ్ ఇచ్చారు. ఇవన్నీ ఐటి జాబ్ చేస్తూనే చేశాను. 2020 లో జాబ్ మానేసి ఫుల్ గా ఫోకస్ పెడదాం అనుకున్నాను. తర్వాత కొంత గ్యాప్ వచ్చింది. అప్పుడు మా ఆవిడ జాబ్ చేస్తూ సపోర్ట్ చేసింది. ఆ తర్వాత రాజ్ తరుణ్ తో భలే ఉన్నాడే సినిమా చేసాను మారుతీ గారి సపోర్ట్ తోనే. కానీ పలు కారణాలతో ఆ సినిమా అంతగా ఆడలేదు. ఆ సినిమా అయిపోయిన తర్వాత మారుతి గారే పిలిచి ఈ సినిమా ఇచ్చారు.

**ఈ కథ ఎవరు రాశారు? మీ దగ్గరకు ఎలా వచ్చింది..?**

ఈ కథ మారుతీ గారు పిలిచి నాకు ఇచ్చారు. దీన్ని సుబ్రహ్మణ్యం గారు అనే జర్నలిస్ట్ రాసారు. ఆయనే డైరెక్ట్ చేయాలి కానీ వేరే వాళ్లకు ఇమ్మనడంతో జీ వాళ్ళు నన్ను ప్రపోజ్ చేశారు నా వర్క్ నచ్చి. మొదటిసారి నేను వేరే వాళ్ళ కథకు పనిచేసాను. దాంతో నేను వారం రోజులు కథని అర్థం చేసుకున్నాను.

**మీ పాత సిరీస్ లలో క్యూట్ రొమాన్స్ సీన్స్ ఉంటాయి, ఇందులో అలాంటివి ఉంటాయా?**

నేను చాలా ట్రై చేస్తాను అదొక్కటే అని కాకుండా. దీంట్లో కూడా రిలేటబులిటీ ఎక్కువ ఉంటుంది. హీరో - హీరోయిన్స్ మధ్య కెమిస్ట్రీ బాగా వర్కౌట్ అయింది గీతా సుబ్రహ్మణ్యం లాగే. సినిమాలో ఒక మంచి డ్రామా నడుస్తుంది. బోర్ కొట్టదు. నిన్న ఈవెంట్లో మాట్లాడిన వాళ్లంతా సినిమా చూసి అంతా బాగా మాట్లాడారు. ఇందులో అన్ని పాత్రలకు రిలేట్ అవుతాము. హీరోయిన్ ని చూస్తే పక్కింటి అమ్మాయి అనిపిస్తుంది. మొదట వేరే అమ్మాయి అనుకున్నాం కానీ ఆమె హీరోయిన్ లాగా కనిపిస్తుంది పక్కింటి అమ్మాయిలా లేదని మార్చేసాము.

**అంకిత్ ఛాయిస్ ఎవరిది? అతను సినిమా కోసం ఎంత కష్టపడ్డాడు?**

ఈ కథలోకి అంకిత్ ముందే వచ్చాడు. నాకు ముందే అంకిత్ పరిచయం ఉన్నాడు. నిహారిక గారికి హలో వరల్డ్ చేసేటప్పుడు అంకిత్ కి కూడా ఒక పాత్ర అనుకున్నాను కానీ అతనికి కుదరలేదు. ఒక అంకిత్ తప్ప ఈ సినిమాలో అందర్నీ నేనే సెలెక్ట్ చేసుకున్నాను. అంకిత్ నాతో బాగా ట్రావెల్ అయ్యాడు. రియాల్టీగా నటించాడు. ఒక షాట్ లో కింద పడితే నిజంగానే పడాలి, ఎలాంటి సేఫ్టీ లేకుండానే నిజంగానే పడ్డాడు. అంకిత్ సినిమాని తన భుజాల మీద మోస్తున్నాడు.

**ఒక లైన్ లో ఈ సినిమా కథ చెప్పాలంటే ఏం చెప్తారు?**

ఒక మధ్య తరగతి అమ్మాయి గురించి చెప్పాలి. ఇప్పుడు అందరూ మన జీవితం కాకుండా పక్కనోళ్ళ జీవితం చూసి కంపారిజన్ చేసుకుంటున్నారు. మా అమ్మాయి కూడా వాళ్ళు కొంటున్నారు నాకు కావాలి అని కంపేర్ చేస్తుంది. ఇందులో హీరోయిన్ కూడా టీనేజర్స్ లాగా పక్కనోళ్ళతో కంపేర్ చేసుకొని తన కుటుంబ స్థితి మర్చిపోయి అది కావాలి ఇది కావాలి అంటారు. మనం స్థితికి మించి వాళ్ళని చదివిస్తాం అయినా వాళ్ళు పక్కనోళ్ళతో కంపేర్ చేసుకుంటారు. మనం ఎంత చేసినా చిన్న లోటు కనిపిస్తే దాన్ని హైలెట్ చేస్తారు పిల్లలు. అదే కథాంశంతో ఉంటుంది. ఇప్పుడు అందరూ నేను ఎంజాయ్ చేయలేదు, నా పిల్లలు ఎంజాయ్ చేయాలి అని అనుకుంటున్నారు. ఇది ఇంకా తప్పు. ఈ సినిమాలో నాన్న క్యాబ్ డ్రైవర్ అయినా ఆయన స్థితి మించి చేస్తున్నా కూతురికి తెలీదు. ఇందులో క్లాస్ లు పీకడాలు ఏమి లేవు. ఒక జీవితం చూపిస్తాను. ఈ కథలో జీవితం చూపిస్తున్నాం అందుకే నేను కనెక్ట్ అయ్యాను.

**మీరు భలే ఉన్నాడే సినిమా అయ్యాక బాధపడ్డారు అని మారుతీ గారు అన్నారు. సినిమా రిజల్ట్ ని ఎలా తీసుకుంటారు?**

నేను కొంచెం ఎమోషనల్. నాకు ఆ సినిమా ప్రివ్యూ దగ్గరే అర్థమైంది సెకండ్ హాఫ్ వర్కౌట్ అవ్వలేదని. ముందే తెలిసింది భలే ఉన్నాడే సినిమా గురించి. అది ఫెయిల్ అయ్యాక ఒక గంట సేపు బాత్రూంలో కూర్చొని ఏడిచాను. తర్వాత అక్కడితో వదిలేసి మూవ్ అయ్యాను. ఆ సినిమాకు కొన్ని వర్కౌట్ అవ్వలేదు.

**ఈ సినిమాలో లవ్ కాకుండా థ్రిల్లింగ్ కూడా ఉందనిపిస్తుంది..?**

ఈ సినిమాలో లవ్ స్టోరీ మాత్రమే కాదు థ్రిల్లింగ్ కూడా ఉంటుంది. ఒక ఎమోషనల్ డ్రామా ఉంటుంది. ఒక కపుల్ ఏమి లేకుండా బయటకు వచ్చేస్తే వాళ్ళు ఎలాంటి కష్టాలు పడతారు అని చూపించాను.

# "యంగ్ అండ్ డైనమిక్" ట్రైలర్ లాంచ్



టాలెంటెడ్ హీరో శ్రీ రామ్ నటిస్తున్న సినిమా "యంగ్ అండ్ డైనమిక్". ఈ సినిమాలో మిథున ప్రియ హీరోయిన్ గా నటిస్తోంది. పి.రత్నమ్మ సమర్పణలో శ్రీరామ్ ప్రొడక్షన్ బ్యానర్ పై శ్రీరామరాజు, లక్ష్మణరావు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కిషోర్ శ్రీ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న "యంగ్ అండ్ డైనమిక్" సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ప్రముఖ దర్శకులు వీరశంకర్, వీఎన్ ఆదిత్య, సముద్ర ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ట్రైలర్ ను లాంఛ్ చేసి చిత్ర యూనిట్ కు తమ బెస్ట్ విశెస్ అందించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు కిషోర్ శ్రీ కృష్ణ మాట్లాడుతూ - నేను దాసరి గారి శిష్యుడిని. నా మొదటి సినిమా మైండ్ గేమ్. ఆ సినిమా హీరో శ్రీరామ్ తోనే చేశాను. ఇప్పుడు "యంగ్ అండ్ డైనమిక్" రూపొందిస్తున్నాను. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే చిత్రమిది. ఒక రౌడీ ఊరిని ఎలా నియంత్రిస్తాడు. ఆ రౌడీ మంచివాడుగా మారితే ఊరికి కలిగే లాభమేంటి అనేది ఈ సినిమాలో ఆసక్తికరంగా తెరకెక్కించాం. ఈ సినిమా ఇంత బాగా రూపొందడానికి బ్రదర్ హీరో శ్రీరామ్ కారణం. త్వరలోనే చిత్రాన్ని విడుదలకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం. మా మూవీని మీరంతా ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ - చిన్న సినిమాకు మంచి జరగాలి, వాళ్ల కోసం రెండు మంచి మాటలు చెప్పాలనే ఇక్కడికి వచ్చాను. "యంగ్ అండ్ డైనమిక్" ట్రైలర్ బాగుంది. ఇందులో మాస్ డైలాగ్స్ ఆకట్టుకున్నాయి.

## 'మారెమ్మ' నుంచి హీరో మాధవ్ స్పెషల్ పోస్టర్

మాస్ మహారాజా రవితేజ బ్రదర్ యాక్టర్ రఘు కుమారుడు యంగ్ చాప్ మాధవ్ రూరల్ రస్టిక్ మూవీ 'మారెమ్మ'తో హీరోగా సినిమాల్లోకి అడుగుపెడుతున్నారు. ఈ హై-ఆక్టేన్ ప్రాజెక్ట్‌ను మంచాల నాగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బండారు తమ ప్రొడక్షన్ నంబర్ 1గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మాధవ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్, గ్లింప్స్ ని రిలీజ్ చేశారు. పోస్టర్ లో మాధవ్ ఇంటెన్స్, రగ్గడ్ లుక్ లో ఆకట్టుకున్నారు. మాధవ్ కబడ్డీ కోర్ట్ లో అడుగుపెడుతున్నట్లుగా ప్రజెంట్ చేసిన గ్లింప్స్ పవర్ ఫుల్ గా వుంది. తనని ఫెరోషియస్ గా ప్రజెంట్ చేసిన తీరు అదిరిపోయింది. వినోద్ కుమార్, వికాస్ వశిష్ట, దయానంద్ రెడ్డి, వి.ఎస్.రూప లక్ష్మి ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రశాంత్ అంకిరెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ప్రశాంత్ ఆర్ విహారి సంగీతం అందిస్తున్నారు. దేవ్ రాథోడ్ ఎడిటర్, రాజ్‌కుమార్ మురుగేశన్ ఆర్ట్ డైరెక్టర్.



# పరిపూర్ణ రచయితగా ఎదగాలనేది నా బలమైన కోరిక : శ్రీమణి



'100 పర్సెంట్ లవ్' చిత్రంతో తో గీతరచయితగా పరిచయమైన శ్రీమణి. తెలుగు సినీ పరిశ్రమలో పాటల రచయితగా తనకంటూ ఓ గుర్తింపు సంపాందించుకున్నారు. ఎన్నో అగ్రశ్రేణి చిత్రాలకు, స్టార్‌హీరో చిత్రాలకు గేయ రచయితగా పనిచేశారు శ్రీమణి. అనతికాలంలోనే టాప్ లిరిక్ రైటర్స్‌ల్లో ఒకరిగా పేరుపొందిన ఈ యువ గీత రచయిత పుట్టినరోజు సెప్టెంబరు 15 ( సోమవారం). ఈసందర్భంగా తన కెరీర్ విషయాలను మీడియాతో పంచుకున్నారు శ్రీమణి. ఆ విశేషాలివి.

**ఈ పుట్టినరోజు ప్రత్యేకత ఏమైనా ఉందా?**

ప్రత్యేకత అంటూ ఏమీ లేదు. కాకపోతే నా సాహిత్యపు జర్నీలో మరో మెట్టు ఎక్కాలని.. కొత్త అఛీవ్‌మెంట్ సాధించాలి అదే నా లక్ష్యం. ఈ రోజే నా లైఫ్ మొదలైంది అనే భావనతో కొత్త కొత్త పనులు చేయాలని.. ఆ పనులను పుట్టినరోజు నాడే ఆరంభం కావాలని కోరుకుంటాను.

**ఈ సంవత్సరం మీరు సాహిత్యం అందించిన పాటలు మీకు ఎలాంటి సంతృప్తి నిచ్చాయి?**

సాహిత్య పరంగా లోతైన సన్నివేశాలకు సాంగ్‌లు అందించే అవకాశం నాకు లభించింది. ముఖ్యంగా తండేల్‌లో బుజ్జితల్లి, హైలెస్సా పాటలతో పాటు లక్కీ భాస్కర్‌లోని నిజమా కలా, ఆయ్ సినిమాలోని పాటలు నాకు మంచి నాకు పేరును తెచ్చిపెట్టాయి. ఈ పాటలన్నీ కథలో ఉన్న సన్నివేశం తాలూకా లోతైన భావం చెప్పడమే. ఇలాంటి పాటలు రాసే అవకాశం రావడం గర్వంగా ఉంది. ఈ సందర్భంగా నేను ఈ పాటలను రాయగలను అని నమ్మి నాకు అవకాశం ఇచ్చిన సంగీత దర్శకులకు, దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**మీ ప్రయాణంలో సాహిత్య పరంగా వచ్చిన మార్పులకు అనుగుణంగా మిమ్మలను మీరు ఎలా అప్‌డేట్ చేసుకుంటున్నారు పాటను ఎంత వరకు చాలెంజ్‌గా తీసుకుంటారు:**

నాకు ప్రతి పాటకు ఏదో ఒక ఛాలెంజ్ ఉంటుంది. గత ఐదు సంవత్సరాల కాలంలో సంగీతంతో పాటు సాహిత్యంలో సౌండ్ డిజైనింగ్ మారింది. శబ్ద సౌందర్యం ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా ఉండాలి. అందుకే నేను ట్రెండ్‌కు తగ్గట్టుగా, స్టాండర్స్ మిస్ అవ్వకుండా, పాటకు కాలపరిమితి లేకుండా అంటే పదేళ్ల తరువాత కూడా సాహిత్యం ఫ్రెష్‌గా అనిపించేలా ప్రయత్నిస్తుంటాను. ఆ ప్రయత్నంలో భాగంగానే నన్ను నేను మార్చుకుంటాను.

**ప్రేమ పాటలు చాలా ఎక్కువగా రాస్తుంటారు? వీటిలో కొత్తదనం ఎలా చూపిస్తారు?**

ప్రేమ అనేది యూనివర్శల్. ప్రతి పాటలో, భావంలో కొత్తదనం దొరుకుతుంది. కొత్త ఎక్స్‌ప్రేషన్ ఉంటుంది. పాట సున్నితపదాలతో అందరికి అర్థమయ్యేలా ఎమోషన్ మిస్ అవ్వకుండా రాయడం.. శబ్దంలో అర్థం ఉండేలా చూసుకోవడం చేస్తుంటాను.

**ఇప్పటి వరకు మీరు రాసిన పాటల్లో మీ ఫేవరేట్ సాంగ్ ఏమైనా ఉందా?**

అన్ని పాటలు ఇష్టపడే రాస్తాను. నేను రాసిన ప్రతి పాట నాకు ఫేవరేటే. రచయితకు ఎప్పుడూ సంతృప్తి ఉండాలి. ఎప్పుడూ ఇంకా రాయాలి.. ఇంకా కొత్త సాహిత్యం అందించాలనే కోరుకుంటాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044